www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 29 పుటలు : 52

జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి వైశాఖ బహుళ చవితి

27 మే-02 జూన్ 2024

వెల : ₹20/-

ఆక్రమిత కశ్మీర్ ఆఖరి పోరాటం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

జై జగన్నాథ్

ఎన్నికల ప్రచారంలో భాగంగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒడిషాలో పలు బహిరంగ సభలలో పాల్గొన్నారు. ఆయన పూరీలో ప్రచారం నిర్వహించి, జగన్నాథుడిని దర్శించనున్న నేపథ్యంలో 'శాండ్ ఆర్టిస్ట్' సుదర్శన్ పట్నాయక్ పూరీ సముద్ర తీరంలో ప్రధాని మోదీని స్వాగతిస్తూ, జగన్నాథునికి నమస్కరిస్తున్నట్టుగా మలచిన ఇసుక చిత్రం. పూరీలో ప్రధాని జగన్నాథ ఆలయాన్ని దర్శించిన అనంతరం రోడ్ షో నిర్వహించారు.

జాగృతి చేదువుదాం.. చేదివిద్దాం..

జాతీయ భావనను బలోపేతం చేద్దాం..
సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుందాం..

5 సం.రాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి
చెల్లించడానికి ఇక్కడ ఉన్న
క్యు.ఆర్. కోడ్‌లను గూగుల్ సెర్చ్‌బార్‌లో
ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

సం. చందా రూ.850/-
http://payit.cc/S18970

వెల: రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్ (మ్యాగజైన్ పోస్టు)
ద్వారా అందుకోవడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/- + మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)

Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch,Hyderabad,
IFSC : UTIB0002157,PAN : AAATJ3829L

విడి ప్రతి రూ.20/-

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : 040-27561453 / 9959997013

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం
(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం: సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం
(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి :	అసోసియేట్ ఎడిటర్	-
సబ్ ఎడిటర్ :	-	9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ



6లో

ముఖపత్ర కథనం

ఆక్రమిత కశ్మీర్
ఆఖరి పోరాటం

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust,
920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

దేశంలో చాలాచోట్ల నెలల పిల్లల దగ్గర నుంచి, వారూ వీరూ అని లేకుండా అందరి మీద పడి కరుస్తున్నాయి శునకాలు. ఈ ఉన్మాదమే కొన్ని రాజకీయ పార్టీల నేతలకూ సోకింది. సనాతన ధర్మాన్నీ, సాధుసంతులనీ చూస్తే ఆ శునకాలకి అదనంగా పిచ్చి కూడా ఎక్కుతోంది. తమిళనాడులో డీఎంకే, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లను నడిపిస్తున్నది ఇలాంటి నాయకులే. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత మమతా బెనర్జీ రామకృష్ణ పరమహంస పుట్టిన నేల మీద నిలబడి రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘం, ఇస్కాన్ సంస్థల మీద విషం కక్కారు. ఆ మూడూ ఢిల్లీ బీజేపీ నేతల కనుసన్నులలో పనిచేస్తున్నాయని నోరు పారేసుకున్నారు. వారిని సాధువులుగానే గుర్తించనని ప్రకటించారు.

మే 18వ తేదీన హుగ్లీలో జరిగిన బహిరంగ సభలో ఆ మూడు సంస్థల పేర్లు చెప్పి మరీ మమత బెదిరింపులకు దిగారు. 'మూర్షిదాబాద్‌లో ఒక సాధువు ఉన్నారు-కార్తిక్ మహరాజ్ (స్వామి ప్రదీప్తానంద). ఆయన గురించి చాలాకాలంగా వింటున్నాను. పోలింగ్ బూత్‌లోకి టీఎంసీ ఏజెంట్‌ను అనుమతించబోనని అన్నారు. ఆయనని నేను సాధువుగానే పరిగణించను. ఆయన ప్రత్యక్ష రాజకీయాలలో ఉన్నారు' అని విమర్శించారు మమత. కొందరు సాధువులు నియమాలు ఉల్లంఘిస్తున్నారు. ఇలాంటి సాధువే ఒకరు అసన్‌సోల్‌లోనూ ఉన్నారు అని కూడా అన్నారామె. అయితే తాను ఏ పార్టీ ఏజెంటునూ ఏమీ అనలేదని కార్తిక్ మహరాజ్ వివరణ ఇచ్చారు. ఆ ఆరోపణలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని మమతకు నోటీసులు పంపారు. కార్తిక్ మహరాజ్ మీద మమత నిందలు వేయడం మూడు రోజులలో రెండోసారి. మూర్షిదాబాద్ దగ్గర ఉన్న బెల్దంగ్‌లో ఈ ఏప్రిల్‌లో శ్రీరామనవమి వేడుకలలో రేగిన అల్లర్లకు కార్తిక్ మహరాజ్ బాధ్యుడని ఆమె ఆరోపిస్తున్నారు. ఆయన రాజకీయాలు చేయదలుచుకుంటే చేసుకోవచ్చు. కానీ సాధువు ముసుగులో కాదని అన్నారు. ఈ సాధువు గతంలో కాంగ్రెస్ నాయకుడు అధీర్ రంజన్ చౌధురి వెంట ఉండేవారని కూడా ఆమె ఆరోపించారు.

శాలివాహన 1946 శ్రీ క్రోధి వైశాఖ బహుళ చవితి

లోపలి పేజీలలో...

జాతీయం
దేశంలో చీపురు పార్టీ చీదర
12లో

8
ధారావాహిక నవల
జన్మ
- సంబరాజు లీల (లట్టుపల్లి)
20లో

ప్రత్యేక వ్యాసం
సర్వలక్షణ శోభితుడు
'సుందర' నాయకుడు
26లో

జాగృతి

సంపాదకీయం

బుర్రంతా బుజ్జగింపు ధోరణితో, నిలువెల్లా తెంపరితనంతో ఉన్న మమత వంటి హిందూ వ్యతిరేకి ఇలాంటి ప్రకటనలు చేస్తే, ముస్లిం మతోన్మాదులు, రొహింగ్యాల అండతో నడిచే ఆమె మంద ఎలాంటి చర్యలకు పాల్పడుతుందో, పర్యవసనాలు ఎలా ఉంటాయో ఊహించడం కష్టం కాదు. పశ్చిమ బెంగాల్‌లోని జల్పాయ్‌గురిలో ఉన్న రామకృష్ణ మిషన్ ప్రాంగణంపై మే 20వ తేదీన కొంతమంది యువకులు, విస్తృతార్థంలో టీఎంసీ గూండాలు, విధ్వంసం సృష్టించారు. మఠంలోని సాధువులూ, ఉద్యోగులూ అక్కడి నుంచి వెళ్లిపోవాలని హెచ్చ రించారు. ఆర్‌కే మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘం, ఇస్కాన్‌లో ఉండే

తృణమూల పశుగణం దుశ్చర్య

మత గురువులు 'బీజేపీకి మద్దతు ఇస్తూ మత కల్లోలాలు లేవనెత్తడానికి ప్రయత్నిస్తున్నారు' అని ఆమె అంటే ఇంతకంటే ఏం జరుగుతుంది? అయితే ఇప్పటికే టీఎంసీ గూండాలను రక్షించే పని మొదలయింది. జల్పాయ్‌గురి ఘటన వెనుక ఉన్నది భూ మాఫియాయేనని స్థానిక అధికారులు తేల్చిపారేశారు. ఆర్‌కే మిషన్ కార్యాలయానికి రక్షణ కల్పిస్తామని కూడా హామీ ఇచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల ప్రచారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ సాధువుల మీద, హిందూ ధార్మిక, సేవా సంస్థల మీద జరిగిన దాడిని ఖండించారు. ఈ దాడి ముస్లిం ఓట్ బ్యాంక్ నుంచి వస్తున్న వత్తిడి ఫలితమని ఆరోపించారు.మమత దాడికి దిగినది ప్రపంచ ప్రఖ్యాతి గాంచి, బెంగాల్‌కు గర్వకారణంగా నిలిచిన సంస్థల మీదేనని మోదీ స్పృహ కలిగించే ప్రయత్నం చేశారు.

దేశంలోని హిందూ వ్యతిరేకులకు రెండు నాల్కలు ఉన్నాయి. మమత ఇందుకు మినహాయింపు కాదు. వెంటనే నాలుక మడత వేసి, బంకురాలో ఒక ప్రకటన చేశారు. 'రామకృష్ణ మిషన్‌కు నేను వ్యతిరేకం కాదు. ఆ సంస్థకు నేను ఎందుకు వ్యతిరేకంగా ఉంటాను, ఎందుకు విమర్శిస్తాను? మహరాజ్ (ఆర్‌కే మిషన్ గురువు) అస్వస్థులైనప్పుడు వెళ్లి పరామర్శించాను కూడా. నేను ప్రస్తావించినది ఒకరిద్దరి గురించే' అన్నారామె. పనిలో పనిగా భారత్ సేవాశ్రమ్ సంఘం సేవలను మమత కొనియాడారు. 'భారత సేవాశ్రమ్ సంఘం ఎంతో ప్రజాసేవ చేసింది. నన్ను వారెంతో ప్రేమిస్తారు. వారిలో ఒకరు, కార్తిక్ మహరాజ్ పేరును మాత్రమే నేను ప్రస్తావించాను. ముర్షిదాబాద్‌లో పోలింగ్‌కు రెండురోజుల ముందు జిల్లాలో అల్లర్లు సృష్టించడానికి ఆయన ప్రేరేపించారు' అని అన్నారు. దీనికి ఆధారాలేమిటో మాత్రం చెప్పలేదు.

బుజ్జగింపు జబ్బుతో బాధపడుతున్న నేతలు ఏ బురదలోనైనా పొర్లుతారు. మైనారిటీలు పడేసే నాలుగు ఓట్ల కోసం ఏ గడ్డయినా తింటారు. స్వామి వివేకానంద వంటి మహనీయుడు స్థాపించిన ఆర్‌కే మిషన్ మీద దాడి చేయించిన నేత, ఆ దుశ్చర్యకు పాల్పడ్డ ఆమె మూకలకు కాస్తయినా ఇంగిత జ్ఞానం ఉందా? మే 1, 1897లో ఆరంభమైన ఆ మహా సంస్థ ఎన్ని రకాలుగా భారతీయులను అక్కున చేర్చుకున్నదో మమతకు తెలియాలి. ఎంతమంది క్షుధార్తులను ఆదుకున్నదో ఆమె వెనుక పశుగణం గ్రహించాలి. భారత్ సేవాశ్రమ్ సంఘం దేశమంతటా మధ్య, దిగువతరగతికి ఎలాంటి సేవలందిస్తున్నదో గమనించాలి. ఇస్కాన్ కూడా అంతే. ఎందరు వీటి కోసం జీవితాలు త్యాగం చేశారో తెలియాలి. వీరి సేవలు హిందువులకే పరిమితం కాదన్న వాస్తవం ఆ అసురగణాలు తెలుసుకోవాలి. ఇంకా.. ఏ వర్గం ఓట్ల కోసమైతే, మెప్పు కోసమైతే మమత వెంపర్లాడిపోతున్నారో, అన్ని విలువలు వదిలేశారో.. ఆ ముస్లిం వర్గం ఇలాంటి సంస్థలు నడుపుతున్నదా? ప్రశ్నించుకోవాలి. ఒకటి నిజం. ఇలాంటి విమర్శలు వినే స్థితిలో ఆమె లేరు. ఓటుతో టీఎంసీని బంగాళాఖాతంలో కలిపితేనే పశ్చిమ బెంగాల్‌కు ముక్తి. ★

27 మే 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్

36లో

కథ

తన దాక వస్తే!

- కె.వి. సుమలత



యంత్రాంగం ఉదాసీనతతో హింసాకాండ (ఆంధ్రప్రదేశ్) - 14
వానొస్తే వణుకే..హైదరాబాద్ ఆగమాగం (తెలంగాణ) - 16
ఆసియా దేశాలకు వరం... (అంతర్జాతీయం) - 23
ఆఖరి ఎన్నికలు.. దేశానికా? హస్తానికా? (జాతీయం-1) - 28
కమలం లేని కశ్మీర్ ఎన్నికల దృశ్యం (వేదిక) - 30
విశిష్ట రచయిత జాతీయవాద ప్రవక్త ('వాసా' పురస్కార ప్రదానం)- 34
తెలుగింటి చదరంగ 'రాణి'! (క్రీడ) - 43
'కల్కి' ఆగమనానికై ఎదురుచూపులు! (సినిమా) - 50

విదేశీ పాలనలో భారత్‌కు వందలాది గాయాలు తగిలాయి. వాటిలో ఏడున్నర దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ మానని గాయాలు ఉన్నాయి. అందులో ఒకటి కశ్మీర్ సమస్య. భారత పరిభాషలో పాకిస్తాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్. పాకిస్తాన్, ఐక్యరాజ్య సమితిల దృష్టిలో పాకిస్తాన్ పాలనలోని లేదా అధీనంలోని కశ్మీర్. నిజానికి పాత జమ్ముకశ్మీర్ సంస్థానం పాకిస్తాన్‌తో పాటు, చైనా ఆక్రమణలో కూడా ఉంది. తమకు పాకిస్తాన్ నుంచి విముక్తి కావాలని కోరుతున్నారు ఆక్రమిత కశ్మీర్ ప్రజలు. వనరులు మావి, ఫలితం పంజాబ్‌దా అని ప్రశ్నిస్తున్నారు ఇక్కడి ఉద్యమకారులు. పస్తులతో మాడి చావడం కంటే, ద్వితీయ శ్రేణి పౌరులుగా బతకడం కంటే పోరాటమే మేలని ఆయుధాలు ఎత్తారు. దశాబ్దాలుగా నడుస్తున్న ఈ సాయుధ సమరంలో భారతదేశంలో కలవాలన్న కోణం కూడా కనిపించడం ప్రత్యేక పరిణామం. జమ్ముకశ్మీర్‌లో ప్రజాపోరాటానికి మద్దతిస్తామంటూ ఉగ్రవాదాన్ని ఎగదోసిన పాకిస్తాన్, తన గడ్డ మీద జరుగుతున్న వేర్పాటువాద పోరాటంతో దాదాపు మరో దేశ విభజన అంచుకు వచ్చింది. అదే సమయంలో భారత్ సాధారణ ఎన్నికలలో ఆక్రమిత కశ్మీర్ అనూహ్యంగా ఒక అంశమైపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా కూడా పీఓకే మనదే, సాధించి తీరతాం అని పేర్కొనడం విశేషం. జేపీ నడ్డా, యోగి ఆదిత్యనాథ్, హిమంత బిశ్వశర్మ అంతా అదే చెప్పారు. ఏమైనా సమీప భవిష్యత్తులోనే పీఓకేలో జరిగే పరిణామం ప్రపంచ వార్త కానున్నదే అనిపిస్తుంది. మోదీ అయితే ఒక ఇంటర్వ్యూలో పాకిస్తాన్ అప్పగిస్తుందని కూడా అనేశారు. ఈ పరిణామాల ఫలితమే ఆజాదీ కశ్మీర్ సమస్య ముందెన్నడూ లేని విధంగా ప్రపంచం ముందు చర్చనీయాంశంగా నిలిచింది.

ఆక్రమిత కశ్మీర్

'ఛీన్ కె లేంగే ఆజాదీ' (స్వేచ్ఛను పోరాడి తీసుకుంటాం) వంటి నినాదాలతో పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ దద్దరిల్లి పోతోంది. 'ఆజాద్ కశ్మీర్' అంటూ పాకిస్తాన్ పేరు పెట్టిన ఈ ప్రాంతం నేడు తమ స్వాతంత్ర్యం కోసం రగిలిపోతోంది. తమను భారత్‌లో కలపాలని లేదా స్వతంత్రం అయినా ఇవ్వాలని పాక్ ఆక్రమిత ప్రాంతవాసులు నినదిస్తున్నారు. ఏడున్నర దశాబ్దాల క్రితం తమ ప్రాంతాన్ని కలుపుకుంటే కలుపుకున్నారు, తమకు కనీస వసతులు కానీ, వనరులలో వాటా కానీ ఇవ్వకుండా దోచుకుతింటున్న పాకిస్తాన్ ఆగడాలను ఇక సహించలేమని వారు ఆగ్రహిస్తున్నారు. పాకిస్తాన్‌కు జలాశయంగా పేరొందిన గిల్గిట్ బాల్టిస్తాన్ ప్రాంతం, పీఓకే ప్రాంతం నుంచి ఝీలం ఉపనదులు పారుతున్నా, జల విద్యుత్ ప్రాజెక్టులు తమ ప్రాంతాలలోనే ఉన్నా అటు గుక్కెడు నీరు కానీ ఇటు ఒక్క యూనిట్ విద్యుత్తు కానీ సరసమైన ధరకు లభించకపోవడం వారిని తీవ్ర అసంతృప్తికిలోను చేస్తోంది. దేశం మొత్తానికీ విద్యుత్తు సరఫరా చేస్తున్నా వారికి లభిస్తున్న విద్యుత్ సరఫరా రెండు గంటలు మాత్రమే. ఇందుకు తోడుగా, దశాబ్దాల తరబడి పాక్ సైన్యం వారిపై చేస్తున్న దౌర్జన్యాలు దోపిడీ. మరోవైపు, అడ్డగోలుగా తమ భూభాగాలను తమ అనుమతి లేకుండా చైనాకు అప్పగించడం వారిలో అభద్రతను కలిగిస్తోంది. పక్కనే ఉన్న భారత్‌లోని జమ్ముకశ్మీర్ ప్రాంతం ఆర్టికల్ 370 రద్దు తర్వాత విద్యుదీకరణతో ధగధగలాడటం, జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడులు పెరగడంతో అక్కడి ప్రజల జీవన విధానంలో మార్పులతో తమ జీవితాలను పోల్చుకుంటున్న వారికి తమ దుస్థితి తేటతెల్లమవుతోంది. అందుకే, తమ అస్తిత్వాన్ని, తమ ప్రాంతాన్ని కాపాడుకునేందుకు ఈ నిరసనలు, పోరాటాలు.

ఈసారి నిరసనలలో ప్రజలు తమ ఆంతర్యాన్ని తేటతెల్లం చేశారు. నియంత్రణ రేఖకు వెళ్లే మార్గంలో ఒక పోలీసు స్టేషన్‌పైన, మేజిస్ట్రేట్ కార్యాలయంపైనా భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వారి వద్ద ఆయుధాలు లేవు. అయితే ఈ నిరసనలు చూసిన అనేకమంది విశ్లేషకులు నియంత్రణ రేఖ వ్యాప్తంగా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు జరుగబోతోందంటూ చెబుతున్నారు. కానీ అది సాధ్యమైనా భారత్‌కు ఉపయోగం ఎంతన్నది ప్రశ్నార్థకమే. ఎందుకంటే, ఆజాద్ కశ్మీర్‌లో ప్రస్తుతం నివసిస్తున్న జనాభా నిష్పత్తిని, మత సమీకరణలను పాక్ మార్చివేసింది. ఐదేళ్ల కింద కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను రద్దు చేసినప్పుడు, స్వాతంత్ర్యానికి అనుకూలంగా ఉన్న అక్కడి ప్రజలు అనధికారిక సరిహద్దును దాటే యత్నం చేశారు. ఈసారి నేరుగా పంజాబీల ఆధిపత్యంలో గల ప్రభుత్వంతో తలపడుతున్నారు.

అనలే అంతంత మాత్రంగా ఉన్న వారి జీవితాలు పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభం కారణంగా

ఆఖరి పోరాటం

డి. అరుణ

మరింత అతలాకుతలం అవుతుండడంతో వారు పోలీసులు, సైనికులపై కూడా తిరగబడుతున్నారు. అటు గిల్గిట్ బాల్టిస్తాన్‌లోనూ, ఇటు ముజాఫరాబాద్, మీర్‌పూర్ ప్రాంతంలోనే ప్రజల అసహనం తారస్థాయికి చేరుకున్న తర్వాత పాక్ ప్రభుత్వం దిగి వచ్చి సబ్సిడీపై గోధుమలు ఇచ్చేందుకు, వారి ప్రాంతంలో ఉత్పత్తి చేస్తున్న విద్యుత్తును వారికి చవకగా ఇచ్చేందుకు అంగీకరించి, ఆ మేరకు ప్రకటన చేసింది. ప్రకటన వెలువడిన వెంటనే సైన్యం మీర్‌పూర్, ముజాఫరాబాద్ ప్రాంతాలకు తరలి రావడం, అక్కడే ఉన్న సాధారణ పౌరులపై విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో పలువురు మరణించడమే కాదు వందలాది మంది గాయ పడడంతో స్థానికులు తిరుగుబాటు చేస్తున్నారు. పాక్ సైన్యం వ్యూహాత్మకంగా ఈ ప్రాంతంలో దళాలను దింపి, బంగారు గుడ్లు పెట్టే ఆ ప్రాంతాన్ని ఒక్కసారిగా కోయలేదు కానీ, దోచుకు తింటోంది. భారత్ అనే బూచిని చూపించి, నిన్నటి వరకూ ఆ ప్రాంతాల్లో తీవ్రవాద శిబిరాలను నడిపిన సైన్యాన్ని నేడు ప్రజలు లెక్క చేయడం లేదు. సామాన్యులకు భారత్‌లో ఏం జరుగుతోందో స్పష్టంగా, కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నది. దానితోనే ఈ ప్రాంతమంతా అట్టుడుకుతున్నది.

నిజానికి, ముజాఫరాబాద్, మీర్‌పూర్‌లకన్నా నాలుగు నెలల ముందే గిల్గిట్ బాల్టిస్తాన్ ప్రజలు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. నిత్యావసర వస్తువుల

ధరలు చుక్కలనంటడమే కాదు, గోధుమలపై సబ్సిడీ తీసివేయడంతో వారు ఈ నిరసనలను ప్రారంభించారని పాకిస్తానీ పత్రికలు నాడు ప్రచురించాయి. కానీ, సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా, తమ వనరులను వాడుకుంటూ తమను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడడం, తమ భూభాగాన్ని విచక్షణారహితంగా చైనాకు అప్పగిస్తుండడం ఈ నిరసనలకు అసలు కారణంగా తెలుస్తోంది. తమకు అంతర్గత స్వాతంత్ర్యాన్ని ఇవ్వాలని, అక్కడి దైమర్ బాషా ఆనకట్టపై వచ్చే రాయల్టీలలో ఎనభై శాతం వాటా ఇవ్వాలన్న డిమాండ్లు గట్టిగా వినిపించాయి. పలు జిల్లాల ప్రజలు నిరసన ప్రదర్శనలతో ఆ ప్రాంతాన్ని స్తంభింపచేశారు. సాధారణ ప్రజలు తమంత తాముగా చేస్తున్న నిరసనలకు తోడు పీఓకేకు చెందిన రాజకీయ పార్టీ ఆవామీ యాక్షన్ కమిటీ (ఏసీసీ) నిరసనలకు పిలుపిచ్చింది. తమకు 2022వరకు ఇచ్చినట్టే సబ్సిడీతో గోధుమలు ఇవ్వాలని, ఆర్థిక చట్టం 2022ను, అన్యాయంగా తమపై రుద్దుతున్న పలు పన్నులను రద్దు చేయడం, గిల్గిట్ బాల్టిస్తాన్ ప్రజలకు భూయాజమాన్య హక్కులను తిరిగి ఇవ్వడం సహా 15 డిమాండ్లను పాక్ ప్రభుత్వం ముందు ఉంచారు.

మా వాటా మాకివ్వండి

పీఓకే ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడ్డదే. అయితే, అక్కడి యువత ఎంతో కొంత చదువుకుని, యునైటెడ్ కింగ్డమ్‌లోని బర్మింగ్‌హామ్, లూటన్‌లో స్థిరపడి అక్కడి నుంచి తమవారికి పౌండ్లు పంపిస్తూ ఉంటారు. వీరిలో అధికులు మీర్‌పురీలే. 2022లో తలసరి ఆదాయం 1512 డాలర్లతో దాని జీడీపీ 6.6 బిలియన్ల డాలర్లు. అయినప్పటికీ, ఈ ప్రాంతంలోని 29 శాతం జనాభాను పౌష్టికాహార లేమి వెంటాడుతోంది. ఇక ఆహార అభద్రత అయితే 57.1 శాతం జనాభాను వెంటాడుతూ అందులో 25.9 శాతం ప్రజలను ఒక మాదిరిగానూ, 5.7 శాతాన్ని తీవ్రంగానూ పీడిస్తోంది. ఈ ప్రాంతంలో 7 శాతం గ్రామాలకు మాత్రమే విద్యుద్దీకరణ జరిగినప్పటికీ, రెండు గంటలకు మించి విద్యుత్తు రాదు. మీర్‌పూర్‌లో ఆమెరికా సాయంతో 1950ల్లో బ్రిటిష్‌వారు నిర్మించిన మంగళా డ్యాం రిజర్వాయర్ గోడలను పెంచుతామంటూ 2004లో కొలతలు తీసుకున్నారే తప్ప పని చేయలేదు. ఇటీవలే దాని సామర్థ్యాన్ని 7.39 మిలియన్ల అడుగులకు, 1150 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు పెంచారు.

పేరుకు ఆజాద్ కశ్మీర్ - భూమిపై హక్కులు ఏవీ?

పీఓకే, గిల్గిట్ బాల్టిస్తాన్ ప్రాంతం సహజవనరుల గని. పాకిస్తాన్ తన అవసరాలను గడుపుకునేందుకు ఇక్కడి ఖనిజాలు తవ్వుకుపోవడానికి బయటవారికి ఇచ్చిన లీజుల పట్ల స్థానికులలో అసహనం పెరిగి పోతున్నది. అందుకు కారణం పాకిస్తాన్ ప్రభుత్వం వారి అభిప్రాయాలను కానీ, వారిని కానీ పరిగణనలోకి తీసుకోకుండా స్వేచ్ఛగా వాటిని బయటివారికి అప్పగించడమే. ముఖ్యంగా, తమదైన ప్రాంతంపై తమకు యాజమాన్య హక్కులు లేకపోవడం వారిని వేదనకు గురిచేస్తున్నది. లీజులకు ఇవ్వడం సరే, దాని ద్వారా వచ్చే సంపదను తమ విలాసాలకు ఉపయోగించుకోవడానికి తప్ప అందులో ఒక్క వంతు కూడా ఆ ప్రాంత అభివృద్ధికి ఉపయోగించకపోవడం సహజంగానే వారిలో ఆగ్రహాన్ని కలిగించింది. ఈ ప్రాంతాలలో కనీస విద్యా, వైద్య సౌకర్యాలను కూడా పాక్ ప్రభుత్వం కల్పించలేదు. అక్కడ ఆనకట్టలు ఉన్నప్పటికీ, 22 గంటల విద్యుత్తు కోత ఉండడంతో, ఉత్పత్తి అవుతున్న విద్యుత్తులో 80శాతం రాయల్టీ తమకు ఇవ్వాలని పట్టుబట్టారు. దాదాపు ఏడున్నర దశాబ్దాల నుంచి ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవిస్తున్నవారు నేడు అందుకే గళం విప్పారు.

పాక్, చైనా

- భారతదేశంలో అంతర్భాగమైన జమ్ముకశ్మీర్ లోని దాదాపు 78,000 చదరపు మైళ్ల భూభాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకుంది.
- ఇందులో 5,180 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనాకు అక్రమంగా లీజుకు ఇచ్చింది.
- ఆక్రమిత కశ్మీర్‌ను పాకిస్తాన్ ఆజాద్ కశ్మీర్, గిల్గిత్-బాల్టిస్తాన్ అనే రెండు విభాగాలు చేసింది.
- పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను మిగిలిన జమ్ముకశ్మీర్ భూభాగం నుంచి వేరే చేసేదే అధీనరేఖ.
- ప్రస్తుతం పీఓకేలో జరుగుతున్న అలజడికి మూలాలు చాలా పాతవి. ఇంత తీవ్రం కావడం

చైనాకు భూభాగాలు ధారాదత్తం

బ్రిటిష్ పాలనలో నార్తర్న్ ఏరియాస్‌గా పేరొంది, 2009లో గిల్గిట్ – బాల్టిస్తాన్‌గా పేరు మార్చిన ఈ ప్రాంతం దాదాపు 72,935చదరపు కిలో మీటర్లు ఉంటుంది. మహారాజా హరిసింగ్ భారత్‌కు అప్పగించిన అసలు జమ్ము కశ్మీర్ రాజ్య భూభాగం 2,22,236 చదరపు కిమీలు. అందులో నేడు భారత్ వద్ద భౌతికంగా గల భూభాగం 1,06,566 చ.కిమీలే. నిజానికి 1962 భారత్– చైనా యుద్ధానంతరం, బ్రిటిష్ వారు సరిహద్దులను సరిగ్గా గీయలేదన్న సాకుతోను, సైనిక, అణు సాంకేతికతలను పొందడం కోసం 1963లో చైనాకు గిల్గిట్ బల్టిస్తాన్‌లో షక్సగమ్ లోయ భాగాన్ని అప్పగించేందుకు పాకిస్తాన్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇది అంతర్జాతీయ చట్టాల విరుద్ధం. ఒకవేళ కశ్మీర్‌కు వివాదం పరిష్కారం అయితే, అప్పుడు దీనిలో సవరణలు చేసి అంతిమ ఒప్పందాన్ని చేసుకునేందుకు తిరిగి చర్చలు జరిపి చివరి నిర్ణయం తీసుకుందామంటూ చైనా హామీ ఇచ్చిందని పాక్ అంటుంది. ఈ రకంగా, ఈ ప్రాంతంలో చైనాను కూడా ప్రవేశపెట్టి పాకిస్తాన్ పరిస్థితిని జటిలం చేసింది.

అప్పుల బాధతో కుంగుతున్న పాకిస్తాన్ ప్రభుత్వం 2022లో కొంతమేరకైనా తన అప్పులను తీర్చుకునేందుకు గిల్గిట్ బాల్టిస్తాన్ ప్రాంతాన్ని యాభై ఏళ్ల పాటు చైనా చేతిలో పెట్టాలని నిర్ణయించడంతో స్థానికుల నుంచి వ్యతిరేకత ఉవ్వెత్తున ఎగిసింది. వాస్తవానికి పాకిస్తాన్ మొదటి రాజ్యాంగంలో ఈ ప్రాంతం పాక్ భాగం కాదు. ఒకవేళ దీనిని అక్రమంగా చైనాకు కట్టబెడితే, ఆ దేశ దక్షిణాసియా విస్తరణకు ఎంతో తోడ్పడుతుంది. గతంలో పాక్ అప్పగించిన ప్రాంతాన్ని చైనా ఇప్పటికే ఉపయోగించుకుంటోంది. ఇక అదనపు ప్రాంతం దాని చేతిలో చిక్కితే దానిని నిలవరించడం కష్టమయ్యే పరిస్థితి ఉంది.

స్థానికుల ప్రాతినిధ్యం లేని ఉత్తర గిల్గిట్ బాల్టిస్తాన్ ప్రభుత్వం, చైనాలోని గాన్సూ ప్రావిన్సుతో 2023 డిసెంబర్ 9న ఆ ప్రాంత రైతులు ఎత్తైన పర్వతాలపై వివిధ పంటలు వేసుకోవడానికి వ్యవసాయం చేసేందుకు సాంకేతికతను, యంత్రాలను బదిలీ చేయడం అన్న సాకుతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. చైనీయులు ఎక్కడ అడుగుపెడితే అక్కడ, 'ఒంటె గుడారం' చందంగానే కథ ముగుస్తుందన్న విషయం ప్రపంచం మొత్తానికీ తెలుసు. వాస్తవానికి గోన్సు ప్రావిన్సు చైనా చేపడుతున్న బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌కు కేంద్రం కాగా, గిల్గిట్-బాల్టిస్తాన్ సీపెక్‌కు ముఖద్వారం. ఈ రెండు ప్రాంతాల మధ్య కమ్యూనికేషన్ పెంచాలన్న సాకుతో చైనా ప్రభుత్వం వారికి వ్యవసాయపరంగా సాయం చేస్తున్నట్టుగా నాటకాలు ఆడుతున్నది.

చైనాకు ఈ ప్రాంతం ఎందుకు ముఖ్యం?

కేవలం కారాకోరం హైవే నిర్మాణం కారణంగానే

అక్టోబర్ 26, 1947న కశ్మీర్ సంస్థానాధీశుడు రాజా హరిసింగ్ భారత్‌తో చేసుకున్న విలీన ఒప్పందం నాటికి ఆ ప్రాంత వైశాల్యం 2,22,236 చదరపు కిలోమీటర్లు. విలీన ఒప్పందం ప్రకారం ఆ భూభాగం మొత్తం మనదే. ఆ ఒప్పందం గిరిజనుల పేరుతో పాకిస్తాన్ సైన్యం కశ్మీర్ మీద దాడికి దిగిన సమయంలో జరిగింది. కానీ ఇప్పుడు భారత్ అధీనంలో మిగిలి ఉన్న భూభాగం 1,06,566 చదరపు కిలోమీటర్లు. పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్నది 72,935 చదరపు కిలోమీటర్లు. ఇందులోనే 5,180 చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగిన షక్సగమ్ లోయను 1963లో చైనాకు లీజ్‌కు ఇచ్చారు. ఇది పరోక్షంగా పాకిస్తాన్ చైనాకు ఇచ్చిన కానుక. చైనా ఇచ్చిన సైనిక, అణు సాంకేతిక పరిజ్ఞానానికి కృతజ్ఞతగానే ఈ భూభాగాన్ని కట్టబెట్టింది. ఇది పూర్తిగా చట్ట వ్యతిరేకం. కాగా అక్సాయ్‌చిన్, షక్సగమ్‌లతో కలిపి చైనా చేతిలో ఉన్న కశ్మీర్ భూభాగం 37,555 చదరపు కిలోమీటర్లు. అప్పుడప్పుడు ఆక్రమించిన భూభాగాలతో కలిపితే మొత్తం చైనా ఆక్రమిత కశ్మీర్ వైశాల్యం 42,735 చదరపు కిలోమీటర్లు. ఇటీవల పెరిగిన ఉద్రిక్తతల మధ్య మరికొంత కశ్మీర్ భూభాగాన్ని కూడా చైనాకు 'లీజ్'కు ఇవ్వాలని పాకిస్తాన్ ఆలోచిస్తున్నట్టు అమెరికా, పాకిస్తాన్‌లోని ఒక వర్గం మీడియా ఫిబ్రవరి, 2012లో వెల్లడించాయి. గిల్గిత్-బాల్టిస్తాన్ (72,971 చదరపు కిలోమీటర్లు) ప్రాంతాన్ని చైనాకు 50 ఏళ్లకు ఇవ్వాలని పాకిస్తాన్ నిర్ణయించినట్టు ఆ మీడియా కథనాల సారాంశం. ఇవాళ మనకీ పాకిస్తాన్‌కీ మధ్య నియంత్రణ రేఖ, చైనాకీ మనకీ మధ్య

విహంగ వీక్షణం

మాత్రం 2023 నుంచే. గోధుమకు, ఇతర ఆహార పంటలకు ఇచ్చే రాయితీ కత్తిరించడం, విద్యుత్ చార్జీలు దారుణంగా పెంచడంతో అక్కడి ప్రజలు తిరుగుబాటు ఆరంభించారు. ఇదంతా అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ నుంచి రుణం తీసుకోవడానికి మార్గం సుగమం చేసుకోవడానికే.

⑦ గడచిన 12 మాసాల నుంచి ఆందోళన ఆపు లేకుండా సాగుతూనే ఉంది. కొన్ని వారాలుగా అది మరింత తీవ్రమైంది.

⑦ ఈ మే 10వ తేదీన తలపెట్టిన ఆందోళనను నిరోధించడానికి ప్రభుత్వం జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నాయకులను ముందు రోజు అరెస్టు చేసింది. దీనితో ఉద్యమం తీవ్రమైంది.

⑦ మే 11న రాజధాని ముజఫరాబాద్ నుంచి నిరసనలు నిర్వహించాలని కూడా ఆవామీ యాక్షన్ కమిటీ నిర్ణయించింది. పాకిస్తాన్ ప్రభుత్వం పంపిన పారా మిలటరీ దళాలకీ, ఉద్యమకారులకీ నడుమ మే 13, 14 తేదీలలో జరిగిన ఘర్షణలో ఒక పోలీస్ సహా నలుగురు

మరణించారు.

⑦ ఆఖరికి కంటితుడుపుగా పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ 83 మిలియన్ డాలర్ల విలువైన రాయితీలను పీఓకే కోసం ప్రకటించారు.

చైనాకు ఇది ప్రాధాన్యం కలిగిన ప్రదేశం కాదు. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. కష్గర్లుగా పిలిచే వీఘర్ శరణార్థులు చైనా అణచివేతకు భయపడి గ్జిన్‌జ్యాంగ్ ప్రావిన్సు నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడుతున్నారు. అంతేకాదు, ఈ ప్రాంతం సియాచిన్ గ్లేషియర్‌కు సమీపంగా ఉండటం, అఫ్ఘాన్ తాలిబన్లు దీనిని తమ నూతన కేంద్రంగా చేసుకోవడం వంటి కారణాల వల్ల ఇది చైనా విధానకర్తలకు వ్యూహాత్మకంగా కీలకం చేసింది. మూడు ప్రధాన పర్వత శ్రేణులైన హిమాలయాలు, కరాకోరం, హిందూఖుష్ ఈ ప్రాంతంలోనే కలుస్తాయి. ఇవి కలిసే ప్రాంతంలో చైనా మూడు భారీ ఆనకట్టలను నిర్మిస్తోంది. గిల్గిట్ బాల్టిస్తాన్ ప్రాంతంలో ప్రవహించే సింధు నది పాకిస్తాన్‌కు ప్రధాన నీటి మూలం. అయినప్పటికీ, పాకిస్తాన్ నిర్లక్ష్యంగా చైనాకు అప్పగిస్తోంది.

ఇప్పటికే స్థిరపడ్డ చైనీయులు?

పాకిస్తాన్ అనధికారికంగా గిల్గిట్ బాల్టిస్తాన్ ప్రాంతాన్ని చైనాకు అప్పగించిందని విశ్లేషకులు చెబుతున్నారు. రైల్‌రోడ్ ప్రాజెక్టు నిర్మాణం కోసం పలువురు పీఎల్ఏ (పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ) సైనికులు ఈ ప్రాంతంలోకి ప్రవేశించారు. చైనాలోని సిన్‌చియాంగ్ ప్రావిన్సు నుంచి పాకిస్తాన్‌ను అనుసంధానం చేసేందుకు నిర్మించిన కారాకోరం హైవేను పొడిగిస్తుండగా, మరికొందరు ఆనకట్టల నిర్మాణం, ఎక్స్‌ప్రెస్ హైవే తదితర ప్రాజెక్టుల నిర్మాణంలో పాల్గొంటున్నారు. అంటే, స్థానికులకు దాదాపు ఎటువంటి ఉపాధి కల్పన లేదన్నమాటే. ఇందుకుతోడు పాకిస్తానీలను నిషేధించిన 22 ప్రదేశాలలో సొరంగాలు కూడా ఏర్పరుస్తున్నారనే వాదన వినిపిస్తున్నది. ఇరాన్ నుంచి నేరుగా చైనాకు గ్యాస్‌ను తరలించేందుకు ఈ సొరంగాలు అవసరం అవుతాయి. కానీ, చైనాను నమ్మడానికి లేదు. వాటిని క్షిపణులను నిల్వ చేసే ప్రదేశంగా కూడా ఉపయోగించుకోవచ్చు. వచ్చిన కొత్తల్లో తాత్కాలిక టెంట్లు వేసుకొని ఉంటూ, పని పూర్తి కాగానే ఇంటికి తిరిగి వెళ్లిన పీఎల్ఏ ఇప్పుడు భారీ ఆవాసాలను నిర్మించుకోవడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో అనూహ్యమైనవి కావు. ఈ ప్రాంతం తమదే అన్న భావనకు చైనా వచ్చిందనే అభిప్రాయం ఈ పరిణామాలను గమనించినప్పుడు కలుగక మానదు.

అడ్డగోలు విభజనలను వాడుకుంటున్న చైనా

బ్రిటిష్ సామ్రాజ్యం రష్యా ఆ ప్రాంతం వరకూ విస్తరిస్తుందన్న భయంతో సన్నటి వఖాన్ కారిడార్ ద్వారా తజికిస్తాన్ నుంచి ఈ ప్రాంతాన్ని వేరు చేసింది. అంటే మధ్య ఆసియా నుంచి జమ్ముకశ్మీర్‌ను విడగొట్టిందన్న మాట. కార్గిల్, సియాచిన్ మీదుగా కశ్మీర్ నుంచి లద్దాక్ వరకు వ్యాపించి ఉన్న గిల్గిట్ బాల్టిస్తాన్‌ను చిన్న చిన్న ముక్కలుగా చేసుకు తింటూ అంతిమంగా లద్దాక్‌ను మింగివేయాలన్నది డ్రాగన్ ఆకాంక్ష. భారత్ పట్ల జాతివైరం, ద్వేషం కలిగిన పాకిస్తాన్ చైనా వేసే కుక్క బిస్కెట్లకు ఆశపడి ఆ ప్రాంతాన్ని వారి చేతిలో పెడుతోంది. ఈ రకంగా ఇద్దరూ కలిసి భారత్‌ను నిలువరించి, సింధు, షోక్ నదుల ప్రధాన గమనాన్ని నియంత్రించాలన్నది వారి ఆలోచన.

మరొకవైపు, లద్దాక్ ఉత్తర శ్రేణుల్లో భారతీయ ఉనికి చైనాకు గిట్టకపోవడానికి కారణం లేకపోలేదు.

పంచేసుకున్నాయి

వాస్తవ అధీన రేఖ ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో నీలమ్, మీర్‌పూర్, భీంబర్, కోట్లి, ముజఫరాబాద్, బాగ్, రావల్‌కోట, సుధానోటి అనే ఎనిమిది జిల్లాలు ఉన్నాయి. పీఓకేని ఆజాద్ కశ్మీర్, గిల్గిత్–బాల్టిస్తాన్ అనే భాగాలుగా పరిగణిస్తారు. ఇక్కడి జనాభా (2020 ప్రకారం) 55 లక్షలు. ఆక్రమిత కశ్మీర్‌కు ప్రత్యేక ప్రభుత్వం ఉంది. పాలన ఉంది. సుప్రీంకోర్టు ఉంది. ఇదంతా బూటకం. వాస్తవంగా పాలించేది పాకిస్తాన్ ప్రభుత్వం. లేదా సైన్యం. ఆగస్ట్ 15,1947 నాటికి వాస్తవంగా భారత్, పాకిస్తాన్‌ల మధ్య విభజన జరగలేదు. మరొక రెండురోజుల తరువాతే భౌగోళికంగా విభజన జరిగింది. ఈ విభజన వ్యవహారం నడిపిన వాడు సెరిల్ రాడ్‌క్లిఫ్. రెండు దేశాల మధ్య విభజన రేఖను గీసే పనికి ఆయనకు ఇచ్చిన సమయం కేవలం ఐదు వారాలు. అతడు భారతదేశానికి, అది కూడా తొలిసారి వచ్చినదే జూలై 8, 1947న. రెండు విభజన సంఘాలు ఆయన కింద పనిచేశాయి. ఒకటి పంజాబ్ విభజన సంఘం. రెండు బెంగాల్ విభజన సంఘం. రెండు సంఘాలలోను ఇద్దరేసి ముస్లింలు, ఇద్దరేసి ముస్లిమేతరులు మాత్రమే ఉన్నారు. సరిహద్దుల రక్షణతో సంబంధం ఉండే సైన్యంతో గాని, సైన్యంలో పనిచేసిన వారిని గాని వీటిలో చోటు ఇవ్వలేదు. ఆగస్ట్ 17, 1947న విభజన నివేదిక ముఖాన కొట్టి, మరునాడే రాడ్‌క్లిఫ్ ఇంగ్లండ్ వెళ్లిపోయాడు కూడా. ఫలితం దారుణమైనది. పదిలక్షల మంది చనిపోయారు. కోటీ 20 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. 75 ఏళ్ల గడిచిపోయినా సమస్యకు పరిష్కారం లేకపోవడం ఫలశ్రుతి.

ఈ ప్రాంతం టిబెట్ ప్రాంతాన్ని అశాంతితో ఉన్న గ్జిన్‌జియాంగ్ ప్రావిన్సుతో హైవే 219 కలుపుతుంది. ఇక్కడ భారతీయుల ఉనికి పట్ల చైనా ఎగిరెగిరి పడటానికి కారణం ఇదే. అందుకే, భారతదేశం గిల్గిట్ బాల్టిస్తాన్, అక్సాయ్‌చిన్‌లను లద్దాక్ కేంద్రపాలిత ప్రాంతంగా మ్యాప్‌లో చూపినప్పుడు అభ్యంతర పెట్టింది.

కార్గిల్ యుద్ధ సమయంలో పాకిస్తానీ సైన్యం గిల్గిట్ బాల్టిస్తాన్‌ను తమ కార్య నిర్వహక క్షేత్రంగా చేసుకొని ప్రత్యక్షంగా ఉపయోగించడం అంతర్జాతీయ సూత్రాల ఉల్లంఘనే. ఈ నేపథ్యంలో ఒక్క విషయం మాత్రం వాస్తవం, ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను నిర్వహించడంలో విఫలం కావడమే కాదు, ఫార్సుగా ఎన్నికలు నిర్వహించి, చైనా చేతిలో తోలుబొమ్మలా మారిన ప్రభుత్వానికి ఈ ప్రాంతాన్ని హస్తగతం చేయడం అన్నది ఇటువంటి పరిణామాలకు దారి తీస్తుందన్నది ముందుగా ఊహించిన విషయమే. తమకు కీలకమైన ప్రదేశాలలో తమ జెండాలను పాతుకునే చైనా, పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌కు కీలక ప్రదేశమనే విషయం గ్రహించాల్సిన అవసరం ఉంది.

భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే కశ్మీర్ సంస్థానంపైకి పాకిస్తాన్ పంపిన గిరిజన, ఇతర దాడి మూకల ఆక్రమణ కార్యకలాపాలతో భీతిల్లిన హరిసింగ్ భారత్‌లో విలీనమవుతున్నట్టు ఒప్పందంపై సంతకాలు చేసి, వారిని వెనక్కి పంపేందుకు సైనిక సహాయం కోరిన విషయం చరిత్ర. అనంతరం, ఐక్యరాజ్య సమితి 1949లో కాల్పుల విరమణకు ఆదేశం ఇవ్వడం, దానిని మన్నించేందుకు భారత్ వైపు నుంచి ప్రస్తుత నియంత్రణ రేఖ వద్ద మన సైనికులు నిలిచిపోవడం జరిగాయి. పాక్ ఆక్రమించుకున్న ప్రాంతం వివాదాస్పదమైంది. ఐరాస ఆదేశాల ప్రకారం జరిగితే, పాక్ ఆక్రమిత ప్రాంతాలైన ముజఫరాబాద్, గిల్గిట్‌బాల్టిస్తాన్‌లలో కూడా మన సైనికులే ఉండాలి. కానీ, పాకిస్తాన్ అది జరగనివ్వలేదు. ఈ లోపలే షేక్ అబ్దుల్లా వంటి వేర్పాటువాదులు భారత ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేయకపోవడం వల్లనే భారత్‌లో ఉన్న కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రావడం, అక్కడ కల్లోల పరిస్థితులు దశాబ్దాలపాటు కొనసాగడం జరిగాయి. అతడి వ్యాఖ్యలు, వ్యవహారాల శైలి తలనొప్పిగా మారడంతో భారత ప్రభుత్వం అతడిని ఖైదు చేసింది. అయితే, అతడు నాటిన విత్తనాలు మాత్రం రకరకాల రూపాలలో భారత్‌లో మొలకెత్తాయి. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో అక్కడి పరిస్థితులు బాగా మెరుగుపడడమే కాదు ప్రజాస్వామికంగా ఎన్నికలు కూడా జరిగాయి.

భారత అధీనంలో గల కశ్మీర్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్న పీఓకే వాసులు తాము కోల్పోయినదేమిటోనే కాదు తమ హక్కులేమిటో కూడా తెలుసుకున్నారు. ప్రజల ఆగ్రహంలో ఊగిపోతున్న మాటా వాస్తవం, ఆ ఆవేశంలో తమను భారత్‌లో కలపాలని డిమాండ్ చేయడమూ సత్యమే. భారత్ తమ డిమాండ్ల పట్ల స్పందించడం లేదని ఆగ్రహం కూడా వ్యక్తం చేస్తున్న మాటా నిజమే. వాస్తవానికి, ఇప్పటికే సగం పాకిస్తాన్ ప్రాంతాలు చైనా ధారాదత్తం కావడంతో పాక్ కన్నా చైనాతో చర్చలు జరుపడమే మేలని భారత్ భావిస్తున్నట్టు కనిపిస్తోంది. ఇక పీఓకే విషయానికి వస్తే, గతంలో తూర్పు జర్మనీ, పశ్చిమ జర్మనీలలో ఇరువైపుల ప్రజల పరస్పర అంగీకారంతో, ఇష్టంతో ఇరుప్రాంతాల మధ్య కట్టిన గోడను కూల్చివేసి కలిసినట్టుగా కలిస్తే తప్ప ఆ ప్రాంతంలో ప్రశాంతత ఏర్పడే అవకాశాలు ఉండవు. ★

1994: పార్లమెంటు తీర్మానం

ఆ ప్రాంతం మాదే, ఖాళీ చేసి వెళ్లండి..

కశ్మీర్ వివాదాన్ని పట్టి చూపే సాకుతో దశాబ్దాలుగా పాకిస్తాన్ తీవ్రవాద హింసను ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో భారత పార్లమెంటు ఉభయ సభలు ఫిబ్రవరి 22, 1994న జమ్ము, కశ్మీర్ అన్నది భారత దేశంలో అంతర్గత భాగమని, పాక్ తాను అక్రమించుకున్న ప్రాంతాలను ఖాళీ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించాయి.

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోనూ, పాక్‌లోనూ తీవ్రవాదులకు శిక్షణనిచ్చే శిబిరాల గురించి, నిధుల సరఫరా గురించి, అస్థిర పరిస్థితులను, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు విదేశీ కిరాయి హంతకులు, శిక్షణ పొందిన తీవ్రవాదులు భారత్‌లోని జమ్ముకశ్మీర్‌లో చొరబడేందుకు అందుతున్న తోడ్పాటు గురించి తెలుసని, పాక్‌లో శిక్షణ పొందిన తీవ్రవాదులు హత్యలు, దోపిడీలతో పాటు అక్కడి ప్రజలను బందీలుగా తీసుకువెళ్లి భయోత్పాత వాతావరణాన్ని సృష్టించడాన్ని , ఇక్కడ విధ్వంసక, తీవ్రవాద వాతావరణాన్ని సృష్టించడానికి పాక్ అందిస్తున్న నిరంతర మద్దతును తీవ్రంగా ఖండిస్తున్నామని తీర్మానం పేర్కొంది. సిమ్లా ఒప్పందాన్ని, అంతర్జాతీయంగా ఆమోదించిన అంతర్ రాష్ట్ర నియమాలను ఉల్లంఘిస్తూ ఈ ప్రాంతంలో తీవ్రవాదానికి మద్దతునివ్వడాన్ని పాకిస్తాన్ తక్షణమే ఆపివేయాలని పిలుపిచ్చింది. పాక్ వైఖరే ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమని కూడా స్పష్టం చేసింది. పాక్ అక్రమిత ప్రాంతాలలోని ప్రజల మానవ హక్కుల ఉల్లంఘన పట్ల, వారికి ప్రజాస్వామిక హక్కులు దక్కకపోవడం పట్ల ఆందోళనను, విచారాన్ని వ్యక్తం చేసింది. భారతదేశ రాజకీయ, ప్రజాస్వామిక వ్యవస్థలు, రాజ్యాంగం అందరు పౌరుల మానవ హక్కులను ప్రోత్సహించి, పరిరక్షించేందుకు హామీ ఇస్తున్నాయని స్పష్టం చేసింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ చేస్తున్న అబద్ధపు, వ్యతిరేక ప్రచారం ఆమోదయోగ్యం కానిదని, శోచనీయమని తీర్మానం వ్యాఖ్యానించింది. భారతదేశ ప్రజల తరుపున తాము–

ఎ) జమ్ముకశ్మీర్ రాష్ట్రం ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగంగానే ఉందని, ఉంటుందని, దానిని దేశం నుంచి వేరు చేసేందుకు జరిగే సకల ప్రయత్నాలను అన్ని మార్గాల ద్వారా ప్రతిఘటిస్తామని తీర్మానం ఉద్ఘాటించింది.

బి) తమ దేశ ఐక్యత, సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతకు వ్యతిరేకంగా పన్నే అన్ని ఎత్తుగడలను దృఢంగా, కఠినంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని భారత్ కలిగి ఉందని, ఎదుర్కొంటుందని పేర్కొంటూ–

సి) పాకిస్తాన్ దురాక్రమణ ద్వారా ఆక్రమించిన భారత రాష్ట్రమైన జమ్ము కశ్మీర్‌ను ఖాళీ చేయాలని డిమాండ్ చేసింది.

డి) భారత దేశ అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకునేందుకు చేసే అన్ని ప్రయత్నాలను కఠినంగా తిప్పికొడతామని హెచ్చరిస్తూ ఈ తీర్మానాన్ని ఉభయ సభలూ ఏకగ్రీవంగా ఆమోదించాయి.

ఈ తీర్మానాన్ని ప్రధానిగా పి.వి. నరసింహారావు ఉన్న సమయంలో కాంగ్రెస్, బీజేపీలు సహా నాడు పార్లమెంటులో ఉన్న అన్ని పార్టీలూ ఆమోదించడం గమనార్హం.



సుశీల్ కుమార్ మోదీ
జనవరి 5, 1952 -
మే 13, 2024

బిహార్ బీజేపీ పెద్ద దిక్కు

భారతీయ జనతా పార్టీ నిర్మాణానికి పునాది- 1975 నాటి అత్యవసర పరిస్థితి. ఆ పార్టీ తొలితరం నేతలంతా అత్యవసర పరిస్థితి కారణంగానే భారత రాజకీయ రంగం మీదకు శరవేగంగా దూసుకు వచ్చారు. అటల్ బిహారీ వాజపేయి, ఎల్‌కే అడ్వానీ, సికిందర్ భక్త్, సుందర్‌సింగ్ భండారీ, నానాజీ దేశ్‌ముఖ్ వంటి వారంతా కూడా అత్యవసర పరిస్థితిలో రాజకీయంగా రాటు దేలినవారే. ఆఖరికి ప్రధాని నరేంద్ర మోదీ కూడా అత్యవసర పరిస్థితిని రుచి చూసినవారే. అలాంటి వారిలో ఒకరు సుశీల్ కుమార్ మోదీ.

పట్నా సైన్స్ కళాశాలలో పట్టభద్రుడయ్యారు సుశీల్. తరువాత పీజీలో చేరినప్పటికీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం కారణంగా పూర్తి చేయలేదు. ఆయన 18 మాసాల కాలంలో ఐదుసార్లు మీసా కింద అరెస్టయ్యారు. 1977లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా పనిచేసిన సుశీల్ తరువాత ఏబీవీపీలో అత్యున్నత స్థానానికి చేరుకున్నారు. రెండుసార్లు జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. అత్యవసర పరిస్థితి కాలంలో వీర విహారం చేసిన మీసా చట్టాన్ని సుశీల్ మోదీ సుప్రీం కోర్టులో సవాలు చేశారు. రాజకీయాల లోకి వచ్చాక ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యునిగా సేవలు అందించారు. కొద్దికాలం కంప్యూటర్ల వ్యాపారం చేసినప్పటికీ అటల్ బిహారీ వాజపేయి ప్రేరణతో పూర్తి స్థాయి రాజకీయవేత్తగా మారిపోయారు.

బిహార్ బీజేపీ నిర్మాణంలో కీలక పాత్ర సుశీల్ మోదీదే. అయితే బీజేపీ అతి పెద్ద పార్టీ కావడం, ఆయన బిహార్ రాజకీయాలకు పరిమితం కావడంతో ఆయన సేవలు దేశానికి అందవలసిన స్థాయిలో అందలేదన్న అభిప్రాయం ఉంది. ఆయన ఆధునికతను ఆహ్వానించినవారు. రాజనీతిజ్ఞుడు. నరేంద్ర మోదీ నివాళిలో ఒక గొప్ప విషయం మాత్రం బయటపడింది. జీఎస్‌టీ చట్టం ఆమోదింప చేయడంలో సుశీల్ మోదీ పాత్ర ఎప్పటికీ మరువ లేనిది అని అన్నారు ప్రధాని మోదీ.

'బిహార్ బీజేపీ శాఖ విస్తరణలో ఆయన కృషి ఎంతో విలువైనది. ఆయన అత్యవసర పరిస్థితిని విద్యార్థిగా తీవ్రంగా వ్యతిరేకించారు. అదే ఆయనకు రాజకీయ చింతనను కలిగించింది. ఆయన కష్టించి పనిచేసే శాసనసభ్యునిగానే అందరికీ తెలుసు. రాజకీయాలలోని చాలా అంశాలలో ఆయనకు నిశితమైన పరిచయం ఉంది. పరిపాలకునిగా ఆయన సేవలు అసాధారణమైనవి' అని తన ఎక్స్‌లో ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ) అమలు కోసం ఏర్పాటు చేసిన రాష్ట్రాల ఆర్థికమంత్రుల సాధికార సంఘానికి సుశీల్ మోదీనే 2011న నియమించారు. బిహార్ డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఆయన 11 సంవత్సరాలు పనిచేశారు.

లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ సంపూర్ణ విప్లవం బిహార్ ముగ్గురు నాయకులను అందించింది. వారు లాలూ ప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్, సుశీల్ కుమార్ మోదీ. ముగ్గురు మూడు దారులలో విఖ్యాతులయ్యారు. అయోధ్య ఉద్యమం సమయంలో బిహార్ వంటి రాష్ట్రంలో బీజేపీని విస్మరించలేని రాజకీయ శక్తిగా నిర్మించినవారే సుశీల్ మోదీ. అదే 1995 నాటికి రాష్ట్రంలో ప్రతిపక్ష స్థానానికి చేర్చిందంటే అతిశయోక్తి కాదు. బీజేపీనీ, నితీశ్ కుమార్ జేడీయూని కలిపి ఉంచడంలో ఆయన కృషి ఎక్కువ ఉంది. నితీశ్ కూడా ఆర్థిక వ్యవహారా లలో సుశీల్ మోదీ ప్రతిభను కొనియాడుతూ ఉండే వారు. సుశీల్ మోదీ మరణం తనకు వ్యక్తిగతంగా ఎంతో లోటే అయినా దేశానికీ, బిహార్ బీజేపీకి మరింత లోటు అని నితీశ్ కుమార్ వ్యాఖ్యానించారు. అయితే నరేంద్ర మోదీని బిహార్‌లో అడుగు పెట్టకుండా చేయడానికి నితీశ్ కుమార్ ఒక సందర్భంలో సుశీల్ మోదీని పేరును ఉపయోగించు కున్నారు. మొదట నితీశ్‌కు మోదీ అంటే గిట్టేది కాదన్నది సత్యం. ఆ సమయంలోనే మా రాష్ట్రంలో ఒక మోదీ ఉండగానే వేరే మోదీతో అవసరం ఏముంది అన్నారాయన. దీనితో కొద్దికాలం నరేంద్ర మోదీ బిహార్ వ్యవహారాలలో కలగచేసుకోలేదు.

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నుంచి వచ్చిన సుశీల్ మోదీ 1990లోనే మొదటిసారి శాసన సభ్యుడయ్యారు. తనకు విశ్వవిద్యాలయ కాలం నుంచి దాదాపు 50 సంవత్సరాల నుంచి సుశీల్ మోదీతో అనుబంధం ఉందని లాలూ ప్రసాద్ నివాళి



మోదీకి
మోదీ నివాళి

ఘటించారు. అయితే సుశీల్ ఎమ్మెల్యేగా ఉండగానే తన చిరకాల మిత్రుడికి సంబంధించిన గడ్డి స్కామ్‌ను బయటకు లాగారు. అప్పుడు ఆయన ప్రతిపక్ష నాయకుడు. ఆ కేసులోనే లాలూ ప్రసాద్ జైలుకు వెళ్లారు. అదీ ప్రజాజీవనంలో సుశీల్ నిబద్ధత. లాలూ తరువాత రబ్రీదేవి మీద కూడా బీజేపీయే 17 అవకతవకలను వెలికి తీసింది.

తాను కేన్సర్ వ్యాధితో బాధ పడుతున్నానని పార్టీ బాధ్యతల నుంచి తప్పించవలసిందని ఈ సంవత్సరం ఏప్రిల్ 3న ఆయన కోరారు.

పదవిలో ఉన్నా పార్టీకీ, ప్రభుత్వానికీ మధ్య ఉండవలసిన సంబంధాలను ఆయన ఒక బాధ్యతగా కొనసాగించేవారు. ★



ఒక పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలిని, అదే పార్టీ ముఖ్యమంత్రి నివాసంలో చచ్చేటట్టు కొట్టిన సంగతి భారత రాజధాని ఢిల్లీలో సంభవించింది. అన్నట్టు దేశంలో సంచలనం సృష్టించిన నిర్భయ కేసులో ఉద్యమించానని చెప్పుకునే పార్టీ అదే. ఆ చీపురు గుర్తు పార్టీయే దాడికి గురైన ఆ రాజ్యసభ సభ్యురాలిని ముఖ్యమంత్రి నివాసం నుంచి నిర్దాక్షిణ్యంగా గెంటివేసి, సాక్ష్యాలు తుడిచివేయాలని చూసింది. నిర్భయ కేసులోనే కాదు, తరువాత మహిళల మీద జరిగిన పలు దురాగతాల మీద గొంతు చించుకున్న పార్టీలు, మహిళా హక్కుల నేతలు, ఉదారవాదుల నోళ్లు మాత్రం ఈ రాజ్యసభ సభ్యురాలి విషయంలో పడిపోయాయి. ఆ పార్టీ పేరు ఆమ్ ఆద్మీ పార్టీ. దెబ్బలు తిన్న అదే పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలీవాల్. ఆ ముఖ్యమంత్రి అవినీతి వ్యతిరేకోద్యమం ముసుగులో నాయకుడై, ఢిల్లీని ప్రస్తుతం జైలు నుంచి పాలిస్తున్న అరవింద్ కేజ్రీవాల్.

స్వాతి

దేశంలో చీపురు

ఒక విశ్లేషకుడు వ్యాఖ్యానించినట్టు స్వాతి మలీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసంలో దాడికి గురి కావడం ఒక విధంగా మంచిదైంది. దీనితో చాలా మంది అసలు రంగు బయటపడింది. దేశద్రోహ కుట్రలు బయటవడ్డాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమకారులు అసలు రూపాలు వెలుగు చూశాయి. అన్నా హజారే శిష్యులు ఘాతుకాలు బయటపడుతున్నాయి. ఆప్ అంటే విద్రోహుల ముఠా అన్న సంగతి బహిర్గతమైంది.

'భారతదేశానికి ప్రధాని కావాలి లేదా ఖలిస్తాన్‌కైనా సరే' (సన్నిహితుడు కుమార్ విశ్వాస్ దగ్గర ఆ 'దేశభక్తుడు' అన్నమాట) అన్న దురదతో వ్యవహరిస్తున్న కేజ్రీవాల్ నిజ రూపం ఏనాడో వెల్లడైంది. ఈ పార్టీ నాయకుల సంబంధాలు, విభేదాలు అన్నీ ఒకరి రహస్యాలు ఒకరికి తెలియడం మీద ఆధారపడినవే. ఒకరిని ఒకరు బ్లాక్‌మెయిల్ చేసుకుంటూ ఉండడం వల్లనే. కేజ్రీ, స్వాతి విభేదాలు అలాంటివే. ఢిల్లీ రైతు ఉద్యమం లోగుట్టు, పంజాబ్ ఎన్నికలలో ఆప్ గెలుపునకూ, అంతకుముందే జరిగిన కేజ్రీవాల్ ఇంగ్లండ్ పర్యటనకూ మధ్య ఉన్న బంధం కూడా ఆమెకు తెలుసు. మద్యం కేసులో అరెస్టయి 50 రోజుల అనంతరం బెయిల్‌పై బయటకొచ్చిన కేజ్రీవాల్‌కి స్వాతి పెద్ద గుదిబండలా తయారయ్యింది. తన నివాసంలోనే, తన పార్టీకి చెందిన ప్రజాప్రతినిధిపైనే దాడి జరగటంతో ఆత్మరక్షణలో పడ్డారు. కానీ చిత్రం, బీజేపీపైన ఎదురుదాడి వ్యూహంతో దీని నుంచి బయటపడాలని విన్యాసాలు చేస్తున్నారు. రెండురోజుల పాటు నిందితుడిని దాచి పెట్టిన ఆరోపణలు కూడా ఎదుర్కొంటున్నారు.

మే నెల 13న కేజ్రీవాల్ అధికార నివాసంలో తనపై దాడి జరిగిందని ఆప్ రాజ్యసభ సభ్యురాలు, ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ స్వాతి మలీవాల్ ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు నిందితుడు, కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. స్వాతి రాత్రికి రాత్రి 'బీజేపీ ఏజెంట్' అయిపోయారు. బాగా ప్రాచుర్యం పొందిన ఆప్ నేతల్లో స్వాతి ఒకరు. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాబాద్‌కు చెందిన స్వాతి పార్టీ పెట్టక ముందు నుంచే కేజ్రీవాల్ ఉద్యమ సహచరిణి. చదువు పూర్తయిన వెంటనే ఆమె కేజ్రీవాల్ ఎన్జీఓ 'పరివర్తన్' లో చేరారు. 2011నాటి అన్నా హజారే అవినీతి నిరోధక ఉద్యమం 'ఇండియా ఎగైనెస్ట్' కరప్షన్'లోని 23 మంది కోర్ కమిటీ సభ్యుల్లో ఆమె ఒకరు. అనంతరం ఢిల్లీ కమిషన్ ఫర్ ఉమెన్ (డీసీడబ్ల్యు) ఛైర్ పర్సన్ హోదాలో ఎనిమిదేళ్లు ఆమె వ్యవహరించిన తీరు దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. 2015లో తన 31 ఏళ్ల వయసులో ఆ పదవిని చేపట్టిన అతి పిన్న వయస్కురాలు. తన హయంలో 17 లక్షల కేసులను పరిష్కరించారు. ఈ ఏడాది జనవరిలో ఆప్ రాజ్యసభ సభ్యత్వం పొందే వరకూ ఆమె ఆ పదవిలో ఉన్నారు.

స్వాతి ఇప్పుడు బాధితురాలిగా నిలిచింది. కానీ

డాక్టర్ పార్థసారథి చిరువోలు
సీనియర్ జర్నలిస్ట్

ఆమె కేజ్రీవాల్‌కు సరైన అంతేవాసేనని చెప్పాలి. కమిషన్ పదవుల్లో ఆమె అవకవతకలకు పాల్పడ్డారని 2016లో ఏసీబీ ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఆమె హయాంలో అక్రమంగా నియమించిన 52 మంది కాంట్రాక్టు ఉద్యోగులను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనా మే నెలారంభంలో తొలగించి, కొత్తవారిని నియమించారు. ఇటీవలి రాజ్యసభ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రముఖుడు, తన బెయిల్ కేసు వాదించిన అభిషేక్ మనుసింఘ్వి ఘోరంగా ఓడిన తరువాత స్వాతికీ, ఆప్‌కీ మధ్య అగాధం అనివార్యమైంది. స్వాతితో రాజీనామా చేయించి ఆ స్థానంలో సింఘ్విని ఎంపిక చేయాలని కేజ్రీ కోరిక. కేజ్రీ అరెస్టు సమయంలో స్వాతి లేకపోవడం పట్ల పార్టీ అసంతృప్తితో ఉందని ఒక వాదన. తీహార్ జైలు నుంచి బెయిల్ మీద విడుదలై మొట్టమొదటిసారి కేజ్రీవాల్ ప్రజల ముందుకు వచ్చినప్పుడు ఏర్పాటయిన వేదికపైన కూడా ఆమె కనిపించలేదు. తన సోదరి వైద్యం నిమిత్తం అమెరికా వెళ్లానని ఆమె వివరణ ఇచ్చుకున్నారు. కానీ ఈ అమెరికా యాత్ర వెనుక భయానకమైన సంగతులు ఉన్నాయి. వాటిలో ఖలిస్తానీ సానుభూతిపరుల నుంచి వచ్చిన నిధుల సంగతి కూడా ఒకటి. అందులో ఆ ఇద్దరు సోదరీమణులకు సంబంధం ఉందన్నది ఆరోపణ.

పార్టీ చీదర

ఆ సోదరి కొలంబియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్.

సీఎం వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ తనను 7–8 పర్యాయాలు చెంపదెబ్బలు కొట్టారని, ఈడ్చిపారేశారని, బెదిరించారని స్వాతి ఆరోపించారు. 16వ తేదీన ఆమె పోలీసులకు లిఖిత పూర్వక ఫిర్యాదు ఇచ్చారు. దాడి అనంతరం ఢిల్లీ పోలీసులకు మలివాల్ పేరుతో ఫోన్ రావటం, ఆ తర్వాత ఆమె స్వయంగా సివిల్ లైన్స్ పోలీసు స్టేషన్‌కు వచ్చినా పోలీసులకు ఫిర్యాదు చేయకుండా, మళ్లీ వస్తానని చెప్పి వెనుతిరగటం చర్చనీయాంశమైంది. కానీ బిభవ్‌ను సభలలో తనతో పాటే తిప్పుకుంటూ కేజ్రీ స్వాతిని రెచ్చగొట్టాడు.

బిభవ్ కేజ్రీవాల్‌కు 'షాడో' లాంటివాడు. ఆప్ వ్యూహకర్తల్లో ప్రధానమైన వ్యక్తి. కేజ్రీవాల్ ఎన్జీఓ నిర్వహిస్తున్నప్పటి నుంచి తెలుసు. 2015 ఎన్నికల్లో ఢిల్లీలో ఆప్ విజయం సాధించిన దరిమిలా కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకునిగా నియమితుడయ్యాడు. 2020లో రెండోసారి అధికారం వచ్చినప్పుడు తిరిగి నియమితుడయ్యాడు. ఎవరైనా సరే ముఖ్యమంత్రిని కలవదలుచుకుంటే బిభవ్ అనుమతి తప్పనిసరి. గత ఏడాది అతనికి నిబంధలనకు విరుద్ధంగా టైప్ 6 బంగ్లా కేటాయించటంపైన ఢిల్లీ డైరక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ ఆయనను ప్రశ్నించింది. దాంతో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్ మెంటు దానిని రద్దు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ మద్యం స్కాములో అవక తవకలకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ మొన్న ఏప్రిల్లో విజిలెన్స్ డిపార్టుమెంట్ కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి పదవి నుంచి అతన్ని తొలగించింది. ఇందుకు 2007 నాటి కేసును ప్రస్తావించింది. ప్రభుత్వ విధుల్లో ఉన్న వ్యక్తి పనిని అటకాయించినందుకు బిభవ్ పై 2007లో నమోదయిన కేసును ప్రస్తావించింది. బిభవ్ కూడా స్వాతి మలివాల్ పైన పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ముఖ్యమంత్రి గృహంలోకి అనధికారికంగా ప్రవేశించి తనపైన మాటలతో దాడి చేశారని ఆరోపించారు. అంతేకాదు ముందస్తు బెయిల్‌కి దరఖాస్తు చేసుకున్నారు. న్యాయస్థానం దాన్ని తోసిపుచ్చి వారం రోజుల రిమాండ్ కు తరలించింది. బిభవ కుమార్ సీసీటీవీ ఫుటేజ్‌ని ట్యాంపర్ చేశారని.. అలాగే తన ఫోన్ ఫార్మాట్ చేయించారని ఢిల్లీ పోలీసులు ఆరోపణలు చేశారు. స్వాతి మలీవాల్ దాడి అంశాన్ని బీజేపీ సీరియస్ గా చేసుకుంది. ముఖ్యమంత్రి కార్యాలయానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ని కూడా బీజేపీ విడుదల చేసింది. ఇందులో వాదనకు దిగుతున్న స్వాతి మలివాల్‌ని సెక్యూరిటీ సిబ్బంది బలవంతంగా నెట్టివేయటం స్పష్టంగా కనిపించింది.

మొదట స్వాతిపైన దాడి వాస్తవమేనని ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత సంజయ్ సింగ్ విలేకరుల సమావేశంలో అంగీకరించారు. నిందితునిపై కఠిన చర్యలు తీసుకోమని కేజ్రీవాల్ కూడా సూచించారని చెప్పుకొచ్చారు. అనంతర పరిణామాల్లో స్వాతి మలీవాల్ బీజేపీ ఏజెంట్‌గా మారిందని, కేజ్రీవాల్‌ను అడ్డుతొలగించుకునేందుకు బీజేపీ పన్నిన రాజకీయ కుట్రలో ఆమె పావు అంటూ ఢిల్లీ మంత్రి అతిషి వ్యాఖ్యానించారు. అతిషి ఒక విషయం గుర్తించాలి. స్వాతి ఉదంతం వెలుగు చూసిన వెంటనే ఆప్ మాజీ నేత షాజీ ఇల్మీ (ప్రస్తుతం బీజేపీ అధికార ప్రతినిధి) ఆప్‌లో ఇలాంటి దాదులు సహజమేనని ప్రకటించడం విశేషం. యోగేంద్ర యాదవ్, ప్రశాంత్ భూషణ్, అశుతోష్, కపిల్ మిశ్రా (బీజేపీలో ఉన్నారు), అంజలి దామానియా, అల్కా లాంబా, సుశీల్ కుమార్ రింకు (ఆప్ ఏకైక లోక్‌సభ సభ్యుడు. ఇటీవలనే బీజేపీలో చేరి జలంధర్ నుంచి పోటీ చేస్తున్నారు) వంటి వారందరికీ కేజ్రీవాల్ పార్టీలో పొగపెట్టారు. ఆఖరికి కేజ్రీ గురువు అన్నా హజారే కూడా ఆప్‌కు ఓటు వేయవద్దని ప్రకటించారు.

మొగుణ్ణికొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ఉంది కేజ్రీవాల్ వ్యవహారం. పార్టీ రగడకు బీజేపీని బాధ్యురాలిని చేయాలని చూస్తున్నారు.బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదుట ధర్నాకు ఉపక్రమించారు. "ప్రధాని ఆమ్ ఆద్మీ పార్టీతో 'జైల్ కా ఖేల్' ఆడుతున్నారు. నన్ను, మనీష్ సిసోడియా, సత్యేంద్రజైన్, సంజయ్ సింగ్‌లను అరెస్టు చేశారు. ఇప్పుడు నా పీఏను జైలుకు పంపారు. రాఘవ్ చద్దా, అతిషి,సౌరభ్ భరద్వాజ్‌లను కూడా జైలుకు పంపుతామంటున్నారు" అని ఆరోపించారు. 'బీజేపీ ఆపరేషన్ ఝాడూ'కు నిరసనగా పార్టీ ప్రధాన నేతలు, కార్యకర్తలతో కలిసి తాము బీజేపీ ప్రధాన కార్యాలయ

ముట్టడిస్తున్నామని ప్రకటించారు. ''నా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలందరితో కలిసి ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయానికి వస్తా. మీ ఇష్టంమొచ్చిన వారిని జైలులో పెట్టుకోండి'' అని ప్రధానికి సవాలు విసిరారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఢిల్లీలో 144 సెక్షన్ అమలవుతోంది. పార్టీ కార్యాలయానికి కొద్ది దూరంలో ఆప్ నేతలు ప్రశాంతంగా అర్ధగంట పాటు ధర్నా నిర్వహించి వెనుతిరిగారు. గత కొద్దినెలలుగా విదేశాల్లో ఉంటున్న రాఘవ చద్దా కూడా ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈయన మీద కూడా 'నిధుల విషయంలో' కేజ్రీకి అనుమానాలు ఉన్నాయి. పైగా స్వాతి విషయంలో బెడిసికొట్టింది కాబట్టి, రాఘవ చద్దాను రాజ్యసభకు రాజీనామా చేయించి, ఆ ఉప ఎన్నికలో అభిషేక్ సింఘ్విని గెలిపించాలన్న వ్యూహం కూడా కేజ్రీకి ఉన్నట్టు చెబుతున్నారు.

తమ పార్టీ రాజ్యసభ సభ్యురాలిని రక్షణ కల్పించకుండా నిందితునికి వత్తాసు పలికిన కేజ్రీవాల్ వైఖరిపైన బీజేపీ ధ్వజమెత్తింది. స్వాతి బీజేపీ ఏజెంటు అంటూ వ్యాఖ్యానించడాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా తప్పుపట్టారు. ఇంత వరకూ తమ పార్టీ నేతలు ఎవరూ ఆమెను కలవలేదని స్పష్టం చేశారు. "కేజ్రీవాల్ రాజీనామా చేయలేదు. పార్టీ సిబ్బంది మహిళా ఎంపీపైన దాడి చేసినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇదెక్కడి దాదాగిరి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని వ్యాఖ్యానించారు బీజేపీ నేత రవిశంకర ప్రసాద్. ఢిల్లీ గ్యాంగ్ రేప్ హత్య కేసులో బాధితులకు న్యాయం చేయాలని ఒకప్పుడు రోడ్డెక్కి ఆందోళన చేసిన నేతలే ఇప్పుడు నిందితునికి రక్షణ కల్పించటానికి ఆందోళన చేస్తున్నారని స్వాతి విమర్శించారు. మనీష్ సిసోడియా జైలులో లేకపోతే నాకు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని ఆమె పేర్కొనటం గమనార్హం.

బీజేపీకి వ్యతిరేకంగా ఉంటే చాలు, ఏ పార్టీని అయినా చంకన వేసుకోవడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉంటుంది. ఇదే జరిగింది. ఇంతటి అనైతిక రాజకీయాలు నడుపుతున్నప్పటికీ ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఆప్‌కు కొండంత నైతిక బలాన్ని ఇచ్చాయి. "కేజ్రీవాల్ కాంగ్రెస్‌కు ఓటేస్తారు. నేను ఆప్‌కు ఓటేస్తాను. రెండు మిత్రపక్షాల మధ్య దృఢమైన బంధానికి ఇదే సూచిక. రెండు పార్టీల కార్యకర్తలు కూడా ఒకరికొకరు మద్దతుగా పనిచేయాలి. ఢిల్లీలోని ఏడు లోక్‌సభ స్థానాల్లో 'ఇండియా బ్లాక్'ను గెలిపించాలి" అని పిలుపు నిచ్చారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ నాలుగు స్థానాల్లో, కాంగ్రెస్ మూడు స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇండీ కూటమికి ఓటేసి నెగ్గిస్తే తాను జూన్ 2న మళ్లీ తిహార్ జైలుకు వెళ్లవలసిన అవసరం రాదని కేజ్రీ చెప్పడం వికృత పోకడే. మరోవైపు సిక్కుల నిషేధ సంస్థ 'సిక్ ఫర్ జస్టిస్' నుంచి ఆమ్ ఆద్మీ పార్టీకి నిధులు అందాయని, ఈ అంశంపై దర్యాప్తు చేపట్టాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్ఐఏకు లేఖ రాశారు. ఈ పరిణామాల నేపథ్యంలో, కేజ్రీవాల్ రాజకీయ భవిష్యత్తు ఏ మలుపు తిరుగుతుందో ఊహించడం కష్టం కాదు. ★

భూములు, ఇసుక, ప్రకృతి వనరులు అధికంగా ఉండి దోపిడీకి అనుకూలంగా ఉన్న నియోజకవర్గాల్లోనే హింసాత్మక సంఘటనలు జరిగాయి. ఎన్నికల్లో ఓడిపోతే ఇప్పటివరకు చేసిన దోపిడికి వీలుండదని భావించి వాటిని తిరిగి చేజిక్కించుకొనేందుకే దొంగ ఓట్లు లేదా రిగ్గింగ్‌కు ప్రయత్నించినట్లు అర్థమవుతోంది. అధికారం అండవుంటేనే వనరులను దోపిడీ చేయడం సులభం. అందుకే ప్రలోభాలకు గురైన యంత్రాంగం కూడా అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ వచ్చారని ఆరోపణలు వచ్చాయి. సమస్యాత్మక నియోజకవర్గాలపై ప్రత్యేక నిఘా పెట్టినా, వెబ్‌కాస్టింగ్ ఎన్నికలు నిర్వహించినా హింసను నిరోధించలేక పోయారు. మాచర్లలో టీడీపీ అభ్యర్థి కారు ధ్వంసం చేశారు.

గురజాలలో గుడిసెల దహనం చేశారు. తాడిపత్రిలో ప్రతిపక్షాలకు చెందిన వాహనాలను తగుల పెట్టారు. పుంగనూరులో పోలింగ్ ఏజెంట్లను అపహరించారు. ధర్మవరంలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. కుప్పంలో పంటలకు నిప్పు పెట్టారు. కాకినాడలో ఎంఎల్ఎ దురుసుగా ప్రవర్తించారు. చంద్రగిరిలో రాళ్లదాడులు జరిగాయి. తెనాలిలో స్థానిక ఎంఎల్ఎ ఓటరు సుధాకర్‌పై చేయిచేసుకున్నారు. దర్శిలో మీడియాపై తెగబడ్డారు. గుంటూరులో బెదిరింపులు, విజయనగరం, శ్రీకాకుళంలలో గుండాగిరి చేయడం వంటి సంఘటనలు భయాందోళన కల్గించాయి. దీంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏజెంట్లపై దౌర్జన్యం, వీటికి పోలీసులు వత్తాసు పలకడంతో అధికారపార్టీ ఆగడాలు శ్రుతిమించి పోయాయి.

ఎన్నికలు పూర్తయిన అనంతరం చంద్రగిరి టీడీపీ అభ్యర్థిపై హత్యాయత్నం, టీడీపీ నేత ఇంటిపై తాడిపత్రి ఎమ్మెల్యే మారణాయుధాలతో దాడి, పల్నాడు ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం వంటి ఘటనలు చూస్తే వారిలో ఓటమి భయం ఆవహించి దాడులకు తెగబడుతున్నట్లు అనిపిస్తోంది. ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని, ప్రత్యర్థులపై నిందారోపణలను, పోలీసుల పక్షపాత వైఖరిని కట్టడి చేయలేకపోయారనే విమర్శలు తలెత్తాయి.

టీఎన్. భూషణ్

రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా, ఆనంతరం, పల్నాడు, తిరుపతి, కడప, అనంతపురం జిల్లాల్లో జరిగిన హింసాత్మక సంఘటనలు సంచలనంగా మారాయి. గత ప్రభుత్వాల కాలంలో కొన్ని చదురు ముదురు సంఘటనలు జరిగినా ఈసారి మాత్రం హింస తీవ్రంగా జరిగింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికల నుంచి నిన్నటి సార్వత్రిక ఎన్నికల వరకు హింసాత్మక సంఘటనలు జరగడం మనం చూశాం. అధికారం చేజారిపోకుండా చూసుకోవడం, ప్రతిపక్షాల అభ్యర్థులు పోటీ చేయకుండా బెదిరించడం, నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, గూండాయిజం, రౌడీయిజం లాంటి చర్యలకు పోలీసుల సంపూర్ణ సహకారం లభించడం గమనార్హం. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల్లో కూడా అధికారపార్టీ అరాచకం కొనసాగింది. ఎన్నికల కమిషన్ ఉన్నా ఆ సంస్థను నిందితులు ఖాతరు చేయడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలు, తిరుపతి, బద్వేలు ఉప ఎన్నికల సందర్భంగా జరిగిన అల్లర్లను రాష్ట్ర ఎన్నికలసంఘం అదుపు చేయకపోవడంతో ఇప్పుడు కూడా అల్లరిమూకలు రెచ్చిపోయాయి. ఎన్నికల కమిషన్‌కు గల విశేష అధికారాలు కేవలం రెండు నెలలు మాత్రమేనని, ఫలితాల అనంతరం అందరూ తమచుట్టూ పరి భ్రమించాలని అధికార పార్టీ నుంచి పరోక్ష హెచ్చరికల నేపథ్యంలో, పోలీసు వైఖరిలో మార్పు రాలేదని భావించవచ్చు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన హింసాకాండను అదుపు చేయలేక పోయారనే అపవాదు ఎన్నికల కమిషన్‌కు మిగిలింది.

ఉదాసీనతతో హింసాకాండ

అయిదేళ్ల నుంచి ఇదే తంతు

ఎన్నికల సందర్భంగా హింసాత్మక సంఘటనలు జరగడం అయిదేళ్ల నుంచి జరుగుతూనే ఉంది. తిరుపతి పార్లమెంటు ఉపఎన్నికలు, బద్వేలు, కొవ్వూరు అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికల వరకు ఘర్షణలు జరిగాయి. తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల్లోనే దొంగ ఓట్లకోసం ఫేక్ ఐడీలు సృష్టిస్తే తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం ఏకగ్రీవం పేరుచెప్పి ప్రత్యర్థి పార్టీలు పోటీ చేయకుండా నిలువరించే ప్రయత్నం చేసింది. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులతో నామినేషన్లు కూడా వేయనీయ లేదు. బెదిరించి, ప్రలోభపెట్టి, రౌడీయిజం, గుండాయిజం చేసి అణచివేసే ప్రయత్నం చేశారు. కొందరిని కిడ్నాప్ కూడాచేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోలీసులు, అధికార యంత్రాంగం వైసీపీ ప్రభుత్వానికి సహకారం అందించారు. ఎన్నికల రాష్ట్ర ఉన్నతాధి కారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కేంద్ర ఎన్నికల సంఘానికి చేసిన ఫిర్యాదు మేరకు కొందుకు అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఈసారి కూడా సార్వత్రిక ఎన్నికల్లో ఇలాంటి ఘర్షణలు జరగవచ్చని ఎన్‌డిఏ కూటమి భావించి కేంద్ర ఎన్నికల సంఘానికి ముందే పరిస్థితిని విన్నవించింది. దీంతో అధికారపార్టీకి దాసోహంగా పనిచేస్తున్న కొందరు పోలీసు అధికారులను, రిటర్నింగ్ అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేసింది. డీజీపీని కూడా మార్చివేశారు. అయినా కింది స్థాయి పోలీసు అధికారులు, సిబ్బంది మాత్రం వైసీపీ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించారు. పోలింగ్ రోజున రిగ్గింగ్‌కు పాల్పడుతున్న వారిని అడ్డుకున్న కూటమి ఏజెంట్లు, కార్యకర్తలపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడులు చేశారు. పోలింగ్ జరిగిన నాటి నుంచి రెండు రోజుల పాటు పలు హింసాకాండ కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగా 120 చోట్ల హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి.

అప్రతిష్ట

గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ పోలీసు వ్యవస్థ అప్రతిష్ట పాలవుతోంది. నిజాయతీ, నైపుణ్యం గల సిబ్బందితో పిటిష్టమైన రక్షణ వ్యవస్థగా పేరుండేది. అలాంటిది పోలీసుల చర్యలు వివాదాస్పదమౌతున్నాయి. ప్రజల రక్షణ కోసం పనిచేయాల్సిన పోలీసులు అరాచకాలు చేస్తున్న రూలింగ్ పార్టీ నేతలకు ఐదేళ్లుగా వంత పాడుతున్నారు. తమకు పోస్టింగ్ ఇచ్చిన అధికార పార్టీ రుణం తీర్చుకునేందుకు ఎన్నికల సమయంలో మరింత దారుణంగా, ఏకపక్షంగా ప్రవర్తించారు. ఫలితమే.. ఎస్ఐ నుంచి డీజీపీ వరకు బదిలీలు, ఐపీఎస్‌ల సస్పెన్షన్లు, శాఖాపరమైన విచారణ, ఓ పోలీసు అధికారిపైనే మరో పోలీసు అధికారి విచారణ! ఇతర రాష్ట్రాల్లో లేనివిధంగా, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పోలీసు శాఖకే మాయనిమచ్చగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఫలితాల నాడు రోజున గొడవలు లేకుండా చూడాలి

రాష్ట్రంలో పోలింగ్ అనంతరం జరుగుతున్న గొడవలపై దృష్టిసారించి శాంతి, భద్రతలను పరిరక్షించాల్సిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విదేశీ వర్యటనలకు వెళ్లడమేమిటని ప్రతివక్షాలు ప్రశ్నిస్తున్నాయి. పోలింగ్ అనంతరం రాష్ట్రంలో పెద్ద ఎత్తున హింస చెలరేగితే వీటిని అదుపు చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగా జగన్‌పై ఉందని గుర్తుచేస్తున్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు వెళ్లడం సమంజసం కాదు. సీఎం, మంత్రులే శాంతి, భద్రతలను కాపాడే బాధ్యతను తీసుకోవాలి. రోడ్లపై రాడ్లు పట్టుకుని దండయాత్రలు చేయడం లైవ్‌లో చూశాం. ఈ తరహా దాడులను ఆయా పార్టీల నేతలు నియంత్రించక పోవడం, దాడులకు తెగబడిన వారిని పార్టీల నుంచి సస్పెండ్ చేయకపోవడం దారుణం. రాష్ట్రంలో పోలింగ్ రోజున 144 సెక్షన్ విధించినా ఎక్కడా అమలు కాలేదు. రాష్ట్రంలో డబ్బే ప్రధానంగా ఎన్నికలు జరిగాయి. జూన్ నాలుగో తేదీ ఓట్ల లెక్కింపు రోజున ఎలాంటి గొడవలకూ ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

వానొస్తే వణుకే.. హైద

హైదారబాద్... ఇప్పుడు ప్రపంచస్థాయి నగరం. జీవన ప్రమాణాల్లో, కాస్ట్‌లీ అండ్ మోడ్రన్ లివింగ్ లైఫ్‌లో, సాధారణ జీవితం గడపడంలో.. అన్నిరకాలుగా పేరొందిన అత్యున్నత నగరం. దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన వాళ్లకు నీడనిస్తున్న మెట్రో సిటీ. ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన భాగ్యనగరం. అయితే, పైపై మెరుపులేనా? లోలోపల అంతా డొల్లేనా? అన్న సంశయం ప్రతియేడాదీ కలుగుతోంది. రాకూడని అనుమానం అది. కానీ, సాక్ష్యాలు కనిపిస్తున్నాయి. డొల్లతనం జాడ వెంటాడుతోంది. హైదరాబాద్ పటం, పైకి చూడటంలో ఘనమే అయినా.. నగరం లోపలికి తొంగిచూస్తే మాత్రం మతిపోయే దృశ్యాలు కలచివేస్తున్నాయి. అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.

గతా కాలాల సంగతి పక్కనబెడితే.. వర్షాకాలంలో మాత్రం హైదరాబాద్ ఆగమాగం అవుతోంది. అందుకే వానాకాలం తలచుకుంటేనే నగరవాసులు వణికిపోతున్నారు. వర్షాకాలం సమీపిస్తుందంటేనే గుండెల్లో దడ మొదలవుతోంది. ఎక్కడ ఏ నాలా కాలనీని ముంచేస్తుందో, ఎక్కడ ఏ మ్యాన్‌హోల్ మృత్యుకుహరమై మనుషులను మింగుతుందో, ఎక్కడ ఏ చెట్టు ఉన్నట్టుండి కూలిపోయి ఎవరి ప్రాణాలు తీస్తుందో.. ఏ రోడ్డు ఏ నదిలా మారిపోతుందో, ఏ కాలనీలోని వీధిలో పడవల మాదిరిగా వాహనాలు కొట్టుకుపోతాయో, ఏ అపార్ట్‌మెంట్ సెల్లార్ నీళ్లతో నిండిపోతుందో, అందులో ఉన్న వాహనాలన్నీ వరద నీటిలో తేలిపోతాయో... ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత జాబితా అవుతుంది. దేనితో దేనిని పోల్చాలో కూడా కష్టమవుతుంది.

ఇక, ఇప్పుడు వర్షాకాలం సమీపిస్తోంది. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే అండమాన్‌ను పలకరించేశాయి. అయితే, హైదరాబాద్‌ను తొలివర్షం ముద్దాడేసింది. నగరాన్ని ముద్ద ముద్ద చేసింది. ట్రాఫిక్ అష్టకష్టాలు పడేలా చేసింది. రోడ్లన్నింటినీ వాగులు, నదుల మాదిరిగా చేసి పడేసింది. అపార్ట్‌మెంట్ సెల్లార్లను నీటితో నింపేసింది. మరి.. తొలి వర్షానికే.. ఇంకా వర్షాకాలం రాకుండా అకాలంగా ఎండాకాలంలో పడ్డ వర్షానికే ఇలా అయితే.. వర్షాకాలం మొదలై.. వర్షాల మీద వర్షాలు కురుస్తుంటే పరిస్థితి ఎలా ఉంటుందో.. అన్న సంకటం అందరినీ పట్టి పీడిస్తోంది.

సరిగ్గా పదేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యింది. స్వపరిపాలన మొదలయ్యింది. ఉద్యమపార్టీ, తెలంగాణ ఆవిర్భావానికి తామే మూలమని చెప్పుకున్న పార్టీ రెండు పర్యాయాలు.. పదేళ్ల పాటు ప్రభుత్వాన్ని నడిపించింది. కానీ, ప్రపంచస్థాయి నగరంగా చెప్పుకునే హైదరాబాద్‌లో శాశ్వత వర్షపు కష్టాలను పారదోలేందుకు చేసిన ప్రయత్నం మాత్రం లేదు. నగరమంతా మునిగిపోయే పరిస్థితి ఎదురైన సమయంలోనూ నీరో చక్రవర్తి మాదిరి పాలన కొనసాగింది. కానీ, కార్యాచరణను వేక్కన పెడితే.. కనీసం ప్రతిపాదనలు కూడా రూపొందించలేదు. మాస్టర్ ప్లాన్‌పైనా దృష్టిపెట్టలేదు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ పాలనా పగ్గాలను అందుకుంది.

కానీ, వీళ్లు కూడా వర్షాకాలం పొంచి ఉన్న పరిస్థితి మీద పెద్దగా దృష్టిపెడుతున్న పాపాన పోవడం లేదు. కాలం రాకముందే వేసవికాలంలోనే కురిసిన ఓ మాదిరి వర్షానికి నగరమంతా చిత్తడి చిత్తడి అయిపోయింది. కానీ, అలాంటి పరిస్థితుల నివారణకు చేసిన, చేస్తున్న, చేయబోతున్న కార్యాచరణ మాత్రం కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఫలితంగా వర్షాలు వస్తూవస్తూనే నగర ప్రజలకు కష్టాలను తెస్తున్నాయి. వర్షం కురిసినప్పుడల్లా రహదారులపై నీరు నిలుస్తుండటంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లమీద ట్రాఫిక్ అవస్థలు తప్పడం లేదు. వాహనాలు ముందుకు కదలడం లేదు. ఒక కిలోమీటర్ దూరానికే గంటలకు గంటలు సమయం పడుతోంది. వాహనాలు రిపేర్లకు వస్తున్నాయి. యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఫలితంగా హైదరాబాద్ ప్రజలకు ప్రతియేటా వరద కష్టాలు తప్పడం లేదు. హైదరాబాద్‌లోని ముంపు ప్రాంతాల్లో పరిస్థితి ఇప్పటికీ అస్సలు మారలేదు. గతేడాది వరుణుడి దెబ్బకు ముంపు ప్రాంతాల ప్రజలు ఎలా వణికిపోయారో... ఇప్పుడు కూడా అదే భయంతో బతుకుతున్నారు.

సాధారణ వర్షాలు పడితేనే హైదరాబాద్ నరకాన్ని తలపిస్తుంది. ఇక. కుండపోత వాన ఎడతెరపిలేకుండా కురిస్తే ఊహించడమే కష్టమవుతుంది. ఓ మాదిరి వర్షం కురిస్తేనే జనజీవనం స్తంభించిపోతోంది. అలాంటిది భారీ వర్షం కురిస్తే మాత్రం పరిస్థితి అస్తవ్యస్థమయిపోతోంది. రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నాలాలు ఉప్పొంగుతున్నాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇంటినుంచి కాలు బయట పెట్టాలంటే భయపడిపోతున్నారు.

సుజాత గోపగోని, 6302164068

రాబాద్ ఆగమాగం

గతేడాది రికార్డు స్థాయిలో కురిసిన వర్షానికి నగరం సాగరమైంది. వీధులు నదులయ్యాయి. దారులు గోదారులయ్యాయి. కుండపోత.. గుండెకోతను మిగిల్చింది. నీట మునిగిన ఇళ్లు.. బతుకమ్మలను తలపించాయి. మహానగరంలో ఎటు చూసినా ఇప్పటికీ ఇదే సీన్ కనిపిస్తోంది. ఆనాటి భయం హైదరాబాద్ వానులను ఇంకా వెంటాడుతోంది. ప్రస్తుతం వానలు దంచికొడితే పరిస్థితి ఏంటన్న భయం వెంటాడుతోంది. వాతావరణ శాఖ హెచ్చరికలు మరింత భయపెడుతున్నాయి. దీంతో చినుకు పడితే చాలు నగర ప్రజలు చిగురుటాకుల్లా వణికిపోతున్నారు. మరోసారి అదే పరిస్థితి వస్తుందేమోనని భయపడుతున్నారు.

వరదలు వస్తే హైదరాబాద్ శివారులోని అనేక కాలనీలు నీటి మధ్య చిక్కుకుపోతున్నాయి. నగరం నడిమధ్యలో ఉన్న కాలనీలు కూడా నాలాల మధ్య బందీలవుతున్నాయి. ఇక, పక్కనే చెరువులు ఉన్న ప్రాంతాల్లోని ఇళ్లు నీళ్లల్లో పడవలవుతున్నాయి. తాగునీటిలో సీవరేజీ వ్యర్థజలాలు కలుస్తున్నాయి. గతేడాది వరుణుడి దెబ్బకు ముంపు ప్రాంతాల ప్రజలు ఎలా వణికిపోయారో.. ఇప్పుడు కూడా అదే భయంతో బతుకుతున్నారు. ఇక, నాలా రెయిలింగ్ వాల్స్, మ్యాన్‌హోల్స్‌పైనే ఫోకస్ పెడుతున్న జీహెచ్ఎంసీ.. ముంపు ప్రాంతాలను పట్టించుకోవడం లేదు. వరద సమస్య నివారణపై దృష్టిపెట్టడంలేదు. కొన్నిచోట్ల పనులు ప్రారంభించినా అవి అంతంత మాత్రంగానే ఉన్నాయి. మరికొన్ని చోట్ల ఆ పనులను మధ్యలోనే ఆపేసింది. దీంతో భారీ వర్షం కురిసిన ప్రతీసారీ సిటీ నిండా మునుగుతోంది. ముంపు సమస్య అలాగే ఉండిపోయింది. అక్కడి ప్రజల కష్టాలు కూడా అలాగే ఉండిపోయాయి. నిజానికి హైదరాబాద్‌లో వర్షం దంచికొడితే చాలు.. వందలాది కాలనీలు జలదిగ్బంధంలో చిక్కు కుంటాయి. వేలాది ఇళ్లు నీట మునుగుతాయి. ఒక గంటలో 2 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షం కురిస్తే ముంపు ప్రాంతాలకు ముప్పు పొంచివున్నట్లే.

హైదరాబాద్ నగరంలో చిన్న వర్షానికి భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోవడం షరా మామూలై పోయింది. వర్షాల సమయంలో మాత్రం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. అసలే ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయం.. ఈ సమయంలో వర్షం కురిస్తే.. ఇక అంతే సంగతులు. త్వరగా ఇల్లు చేరుకోవాలన్న మాట మరిచిపోవాల్సిందే. మే 16వ తేదీ గురువారం నగరంలో సరాసరి 7 సెంటీమీటర్లకు పైగా అత్యధికంగా 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. నడి వేసవి కాలంలో హఠాత్తుగా కురిసిన భారీ వర్షంతో హైదరాబాద్ అతలాకుతలమైంది. అవిరామంగా పడిన వాన నరకం చూపింది. సిటీ జనాన్ని భయపెట్టింది. గాలివానతో నగరం చిగురుటాకులా వణికింది. కుండపోత వానతో కుదేలైంది. భారీ వర్షంతో జనం బెంబేలెత్తారు. ఆఫీసుల నుంచి ఇంటికెళ్లే సమయం కావడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపై ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది. హైదరాబాద్ నగరంలోని అన్ని రోడ్లమీద కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఉరుము లేని పిడుగులా పడ్డ వాన నగర జనానికి చుక్కలు చూపింది. దానికి తోడు భీకరగాలుల ధాటికి పలుచోట్ల భారీ వృక్షాలు నేలకూలాయి. ప్రధాన రహదారులు వాగులను తలపిస్తున్నాయి. కాలనీలు చెరువులుగా మారిపోయాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జోరు వాన, హోరు గాలితో నగరం తడిసి ముద్దయింది. వర్షంతో వాహనదారులు నానా అవస్థలు పడ్డారు.

హైదరాబాద్ మహా నగరంలో గతేడాది గుర్తించిన 339 వాటర్ లాగిన్ పాయింట్స్ అన్నీ కూడా నీటితో నిండిపోయాయి. ముఖ్యంగా ఈ బ్లాక్ పాయింట్స్ మెయిన్ రోడ్లపై ఉన్న ప్రాంతాలు ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ కింద, లింగంపల్లి రైల్వే అండర్ పాస్, యూసుఫ్ గూడా మెయిన్ రోడ్, రాజ్ భవన్ రోడ్, ఫిల్మ్ నగర్, మూసాపేట్ మెట్రో స్టేషన్, బాలానగర్ బస్ స్టాప్, చింతల్ రోడ్, జీడిమెట్ల హై టెన్సన్ రోడ్, మలక్‌పేట సహా పాతబస్తీలో పలు ఏరియాల్లో నీరు నిలిచి డేంజర్ స్పాట్స్‌గా ఉన్నాయి. భారీ వర్షాలతో జీహెచ్ఎంసీ అప్రమత్తమై డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్స్, మాన్‌సూన్ టీమ్స్ రంగలోకి దిగుతాయి. గ్రేటర్ పరిధిలో 30 డీఆర్ఎఫ్ టీమ్స్, 60 సీఆర్ఎంపీ టీమ్స్ క్షేత్ర స్థాయిలో సహాయక చర్యలు చేపడుతున్నాయి. అకాల వర్షాలు సాయంత్రంవేళ విరుచుకుపడుతూ ఉండడంతో ఇళ్లకు వెళ్లే వారు ట్రాఫిక్ నరకయాతన చూపిస్తోంది. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఆఫీసులో నుంచి ఇళ్లకు బయటకు వచ్చిన వారు ట్రాఫిక్‌లోనే చిక్కుకుపోయిన పరిస్థితి కనిపిస్తుంది.

16 తేదీన సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో చినుకు పడితే ట్రాఫిక్ చిక్కులు ఎంతలా ఉంటాయో అర్థం చేసు కోవచ్చు. చినుకు పడిన ప్రతిసారి నగరం అష్టదిగ్బం ధనంలో కురుకు పోకుండా గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద నాలాల విస్తరణ, నీరు నిలవకుండా వెంటనే తొలగించేలా బల్దియా చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. దానికితోడు ఎక్కడికక్కడ ట్రాఫిక్ సిబ్బంది సైతం ట్రాఫిక్ రెగ్యులేటింగ్ చేసే విధంగా అవసరమైతే వన్ వే దారులు డైవర్ట్ చేసే చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నగరంలో వర్షం పడిందంటే ట్రాఫిక్ షరా మామూలుగా మారిన వేల తక్షణ నివారణ చర్యలు అవసరమని అభిప్రాయపడుతున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



24

నేటి కాలానికి రామాయణ సందేశం

వాల్మీకిగిరి సంభూతా
రామసాగర గామినీ
శ్రీమద్రామాయణీ గంగా
పునాతి భువనత్రయమ్॥

ఉత్తుంగ హిమగిరి శిఖరాలలో జన్మించి సాగరగామినియైన గంగ ముల్లోకాలను పావనం చేస్తుంది. ఆ తల్లి దగ్గర వారు, వీరు అనే భేదం లేదు. అందరు సేవించి తరిస్తూ ఉంటారు. ఆ గంగా ప్రవాహం నుండి వెలువడే కలకల ధ్వనులు ఉత్తుంగ హిమగిరిశిఖరాలను అధిష్ఠించిన కేదార బదరీనాథుల, జగద్గురువుల దివ్య సందేశాలుగా భక్త కోటికి గోచరిస్తూ ఉంటాయి. ఆ తీరంలో కదలియాడే ధీర సమీరాలు చిత్తశాంతిని ప్రసాదిస్తూ ఉంటాయి. జలరూపంతో ప్రవహించే ఆ గంగయే వాగ్రూపంతో వాల్మీకిగిరి నుండి అవతరించింది. అదియే రామాయణిగంగ, ఇది జలరూపిణియైన గంగ కంటే విశిష్టమైనది. ఆ గంగను చేరి దర్శన స్పర్శనాదుల ద్వారా ఆరాధించి తరించుతారు. ఈ రామాయణీ గంగ వ్యాపించని తావులేదు. ఎక్కడి నుంచి అయినా, ఎట్టి స్థితిలోనైనా ఈ రామాయణ కావ్య గంగను శ్రవణం, మననం, ఆరాధనలతోతరించవచ్చు.

సాధారణ దృష్టిలో జలరూపిణియైన గంగ శ్రీజగన్నాథ పండితరాయలకుఈ విధంగా దర్శనమిచ్చింది.

సమృద్ధం సౌభాగ్యం సకల
వసుధాయాః కిమపి తత్
మహైశ్వర్యం లీలాజనిత
జగతః ఖండపరశోః
శ్రుతీనాంసర్వస్వం సుకృత
మథమూర్తం సుమనసామ్
సుధా సౌదర్యం తే సలిల
మశివం నః శమయతు॥

ఈ గంగాస్తుతి రామాయణీ గంగా విషయంలో తత్త్వతః సార్థకమవుతుంది. అంటే స్థూలదృష్టికి రామాయణం సామాన్య కావ్యంగా కనబడినా తాత్త్విక దృష్టిలో ఇది సర్వజ్ఞ కల్పం, సర్వశాస్త్ర సమాహార రూపం, కవులకు ఆశ్రయము. అందరి అభిమతాలను ఈడేర్చే కామధేనువు. జగద్గురు రూపమైన శ్రుతి సందేశాలను అంచుడానికి అవతరించిన అక్షర రాశి. కనుకనే భారతీయుల జీవిత విధానాల పై రామాణీ గంగా ప్రభావమెంతైనా కనబడుతూ ఉంటుంది.

ఈ కలికరాళ కాలంలో ఈ మహాకావ్యం అందించే శుభసందేశం ఏమిటో పరిశీలించటం ఎంతైనా అవసరం. కావ్యం సాధారణంగా కొన్ని విషయాలను సూటిగా చెప్పుతూ పోతూ వుంటుంది. కొన్నిటిని కాంతా సమ్మితంగా వ్యంగ్య మర్యాదతో సూచిస్తూ ఉంటుంది. వీటన్నిటి ద్వారా కావ్య తాత్పర్య ప్రధానం గా దేశాన్ని దర్శించవలసి ఉంటుంది. ఆయా ప్రకరణాలలో చెప్పిన సందేశాలు ప్రధాన సందేశానికి దోహదం చేస్తూ ఉంటాయి. క్రమశిక్షణలేక దుర్బల చంచల చిత్తులై పరస్పర విద్వేషాలతో స్వార్థచింతనలతో అశాంతితో మగ్గుతూ ఉండే ప్రజలకు రామాయణమిచ్చే దివ్యసందేశం సంజీవని వంటిది.

చిత్తశుద్ధి - విజ్ఞాన సంపద

రామాయణ మహాకావ్యం 'తపఃస్వాధ్యాయ' శబ్దాలతో ప్రారంభమయింది. ప్రజల సుఖజీవనానికి 'తపఃస్వాధ్యాయములు' మూలబీజములనే విషయాన్ని ఈ కావ్యారంభం సూచింపచేస్తోంది. తపస్సంటే పురుషార్థ సాధనకై చిత్తైకాగ్రతను సాధించుట, తవస్సంవద పెంపొందిన కొద్దీ ధీరత్వం, జితేంద్రియత్వం మొదలైన మహోదాత్త గుణాలు వర్ధిల్లుతూ ఉంటాయి. ఈ తపశ్శక్తికి స్వాధ్యాయం కూడా తోడైతే విజ్ఞాన సౌరభాలతో చిత్తం తేజరిల్లుతుంది. స్వాధ్యాయమంటే ఉత్తమ విద్యాసంపత్తి. శకటానికి రెండు చక్రాలవలె, ఆకాశంలో ఎగిరే పక్షికి రెండు రెక్కలలాగా సుఖశాంతిమయ జీవితయాత్రకు చిత్తశుద్ధి-విజ్ఞాన సంపద (తపఃస్వాధ్యాయములు) రెండూ అవసరమే.

- శ్రీ హరి లక్ష్మీ నరసింహశర్మ
'జాగృతి' 04-07-1981 సంచిక నుంచి

వైమానిక శాస్త్ర పితామహుడు భరద్వాజ

బృహస్పతి తనయుడు భరద్వాజుడు వైమానిక శాస్త్ర పితామహుడు. విమానాల గురించి తొలుత వర్ణించిన శాస్త్రవేత్త. 'యంత్రసర్వస్వం' అనే గ్రంథంలో శకున, సుందర, రుక్మ, త్రిపుర అనే వివిధ రకాల విమానాల గురించి వర్ణించాడు. వాటి తయారీ, ఉపయోగాలవంటి అనేక విశేషాలు అందులో ఉన్నాయి. దీని అసలు ప్రతి బరోడాలోని రాజకీయ సాంస్కృతిక గ్రంథాలయంలో నేటికి ఉందంటారు. గ్రహాల వేగం, కాంతి, ధ్వని, తంతివార్త (టెలిఫోన్), విద్యుచ్ఛక్తి తదితర ప్రయోగాలను 'అంశుబోధిని' గ్రంథంలో పొందుపరిచారు. దీనిని జర్మనులు తమ భాషలోకి అనువదించారు. రుగ్మతలు ఎక్కువై వైదిక కర్మలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న వేళ కశ్యప, వశిష్ఠ, అంగీరసుడు, జమదగ్ని తదితర మహా మునుల కోరిక మేరకు ఇంద్రుడి వద్ద ఆయుర్వేదాన్ని అభ్యసించాడు. అలా ఆయుర్వేద విద్యను లోకానికి అందించిన మహనీయుడు. ఆయన స్వయంగా ఔషధం తయారు చేస్తూ ఆయుర్వేదానికి ప్రాచుర్యం కల్పించినట్లు చెబుతారు. ఆయన వద్ద శిష్యరికం చేసిన ఆత్రేయ పునర్వసు ఆయుర్వేద శాస్త్రంలో కాయకల్ప చికిత్స ప్రవేశ పెట్టాడు. ఆయన తన శిష్యులు అగ్నివేశ, పరాశరాది మునులకు ఈ విద్యను నేర్పించాడు. ఇలా భరద్వాజుడు శిష్య ప్రశిష్యులతో భావితరాల మనుగడకు అన్ని రకాల శాస్త్రాలు అందించడంలో తమ జీవితాన్ని అంకితం చేశారు. మహాభారతం

మహాభారత యుద్ధకాలం

24

మహాభాతర యద్ధకాలం గురించి చర్చించే టప్పుడు దేశాన్ని పాలించిన రాజవంశాల గురించి ముచ్చటించుకోవలసిన అవసరం ఉంది. బృహద్రధ వంశీయులైన 32మంది రాజులు 1001 సంవత్సరాలు రాజ్యం చేశారు. ప్రద్యోత వంశీయులైన ఐదుగురు రాజులు 138 సంవత్సరాలు పాలించారు. శిశునాగ వంశజులైన 12 మంది రాజులు 362 సంవత్సరాలు రాజ్యాధికారం నెరపారు. ఈ విధంగా మూడు రాజవంశాలకు చెందిన 49 మంది రాజులు 1301 సంవత్సరాలు పాలన చేశారు.

"మహాపద్మాభిషేకాత్తు జన్మయాం సత్ పరిక్షిత
ఏకం వర్ష సహస్రంతు జ్ఞేయమ్ పంచశతీత్తరమ్

(పరీక్షిత్తు జననానికి, మహాపద్మనందుని రాజ్యాభిషేకానికి మధ్య 1501 సంవత్సరాలు గతించాయని అర్థం) శ్లోకంలోని సంఖ్యావివరాన్ని వేరే విధంగా ధ్రువపరిచారు. ఇందుకై వీరు జ్యోతిషశాస్త్ర ప్రమాణాలు పరిశీలించారు. అయితే ప్రతివాదం కూడా లేకపోలేదు.

"యధామామాలోనయాన్యంతి
పూర్వషాధం మహర్షయః।
తదా సందాత్ ప్రభృతి తేదా
కవి ర్వృద్ధిమీ గామిష్యతిః"।।

మహాఋక్ష (ది గ్రేట్ వీల్) రాశి పూర్ణగమనానికి 106 సంవత్సరాలు పడుతుంది. ఈ రాశి గడియారపు ముల్లు చలనక్రమంలో నడుస్తున్నదని భావించినట్లుపోతే (ఎడమ నుండి కుడికి) మఘ, పూర్వఫల్గుణి, ఉత్తర ఫల్గుణి, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ నక్షత్రాలకు 1100 సంవత్సరాలు పడుతుంది. అయితే దీని గమనం 'విరుద్ధ రీతిలో' జరుగుతున్నందున ఈ నమయం 1600 సంవత్సరాలయింది. (ఈ లెక్కలను ఆధునిక ఖగోళ శాస్త్రం అంగీకరిస్తున్నది.) ఆశ్లేష, పునర్వసు, పుష్యమి, ఆర్ద్ర మృగశీర్ష, రోహిణి, కృత్తిక, భరణి, అశ్విని, రేవతి, ఉత్తరాభాద్ర, శతభిషం, ధనిష్ఠ, శ్రవణం, ఉత్తరాషాఢ – ఈ విధంగా విరుద్ధ క్రమంలో లెక్కించినట్లయితే మహా పద్మనందుని రాజ్యాభిషేక కాలం క్రీస్తు పూర్వం (3117–1501) 1636 అని భావించవలసి వస్తుంది.

కల్హణ, వరాహమిహిర, గర్గ, వంటి ప్రాచీనులు మరొక సూత్రాన్ని ఆధారం చేసుకొని ఈ విధంగా లెక్కకట్టారు.

'అసన్ మాఘసుమునయః
పృథివీం యుధిష్ఠిర నృపతే।
శతద్విక్ పంచ ద్వియుతః
శక కాలస్త స్వరాజస్య।।"

(మహాఋక్షం మఘ నక్షత్రంలో ఉంది. యుధిష్ఠిర మహారాజు రాజ్యం చేస్తున్నాడు. అప్పటి నుండి శకకాలం వరకు 2526 సంవత్సరాలు గతించాయి.)

ఈ వివరణనే ఖాయవరుచుకొన్నట్లయితే, యుధిష్ఠిరుడు రాజ్యం చేస్తున్నాడు. అయితే 650 (26 × 25) 1640 (66 × 25) 2515; 2556 ; 5555550 (222222 × 25) లేక 4938217284 (222222 × 22222) శక కాలాన్ని కూడా ఈ విధంగానే నిర్వచించాలని వేరే లెక్కలు చూపారు. కాని వి. తిరువేంకటాచార్య (మద్రాసు) దీనికి ఆంధ్రప్రాంతంలో అమలులో ఉన్న 'శక' వ్యవహారంతో సంబంధం ఉన్నదని స్పష్టంచేశారు. భారతయుద్ధం సాధారణ శకానికి పూర్వం 550కి ముందే జరిగింది. 36 సంవత్సరాలు రాజ్యం చేశాక 3101లో రాజ్యాన్ని విడిచి వెళ్ళిపోయాడని భావించాలి. ఇదే యుధిష్ఠిరకాలం.

ఈ వాదనకు తగిన ప్రమాణాలున్నాయి. సాధారణ శకానికి పూర్వం 3వ శతాబ్దిలో ఈ యుద్ధం జరిగింది. హర్షుని సమకాలికుడు భాస్కరవర్మ వేయించిన విధానపూర్ తామ్ర శాసనంలో 12మంది రాజుల, రాజ పరంపరల వివరాలు న్నాయి. ఆయనకు ముందు 3వేల సంవత్సరాలపాటు ఈ వంశాలు పాలించినట్లు ఆ పత్రం పేర్కొన్నది. ఇదే విధంగా ఏ హూల్ శాసనం కూడా 3735 సంవత్సరాలు లేదా సాధారణ శకం 634 నంవత్సరాలు (556+78) గతించినట్లు పేర్కొన్నారు. దీనినిబట్టి కలియుగ ప్రారంభం, మహాభారత యుద్ధం, యుధిష్ఠిర రాజ్యకాలం ఇంచుమించు ఒక్కటిగానే తోస్తాయి.

– తెలుగు సేత:రంగనాథ్

'జాగృతి' 27-04-1979 సంచిక నుంచి

గాథ ప్రకారం, భరద్వాజ తనయుడు ద్రోణాచార్యుడు. ఘృతిచి అనే అప్సరను మోహించిన భరద్వాజుడికి రేత పతనం కాగా, ఎంతో శక్తిమంతమైన అది వృథా కారాదన్న భావనతో దానిని ఒక కుండ(కుంభం)లో భద్రపరిచాడు. అందులోనే పుట్టినవాడే ద్రోణుడు (కుంభసంభవుడు). ఆయన కాలం నాటికే వీర్య నిక్షిప్త ప్రక్రియ ఉన్నట్లు దీనిని బట్టి తెలుస్తోంది. నిరంతర వేదాధ్యయన తత్పరుడైన ఆయన విజ్ఞానార్జన అభిలాషి. దేవేంద్రుడు సాక్షాత్కరించి 'నిన్ను స్వర్గానికి తీసుకు వెళతాను' అన్నప్పుడు 'అక్కడ గ్రంథాలయాలు ఉన్నాయా?' అని ప్రశ్నించాడట భరద్వాజ. 'అది భోగభూమే కాని కర్మభూమి కాదు'అన్న ఇంద్రుని సమాధానంతో, 'అయితే ఇక్కడే ఉంటాను' అని బదులిచ్చాడనే కథనం ప్రచారంలో ఉంది. ఆయన అధ్యయన ప్రియత్వానికి ఇదో ఉదాహరణ. అలా అధ్యయనం,పరిశోధనల్లో నేటి శాస్త్రవేత్తలకు ఆదర్శ ప్రాయుడయ్యాడు. రామాయణ మహాకావ్యానికి నాందిగా చెప్పే 'మానిషాద ప్రతిష్టాంత్వమాగమ శ్శాశ్వతీస్సమాః...' అని వాల్మీకి నోట వెలువడిన శ్లోకాన్ని ఆయన గ్రంథస్థ చేశాడని అంటారు. సీతా రామలక్ష్మణులు వనవాససమయంలో, రావణ వధానంతరం శ్రీరాముడు అయెధ్యకు వెళుతూ భరద్వాజ ఆశ్రమాన్ని సందర్శిం చాడు. తిరుగు ప్రయాణంలో విశ్వకర్మ సహాయంతో భరద్వాజ ఘనంగా విందు ఏర్పాటు చేశాడు. అప్పటి వరకు అలాంటి విందు కనీవినీ ఎరుగనందున దానికి 'భరద్వాజ విందు'అనే పేరు వచ్చిందని రామాయణం చెబుతోంది. మృష్టాన్నాలను ఆరగించి నప్పుడు నేటికీ ఈ నానుడిని ఉపయోగిస్తుంటారు.

– రామచంద్ర రామానుజ

వివేకానంద సూక్తిశతి

We speak of many things parrot-like, but never do them; speaking and not doing has become a habit with us. what is the cause of that? physical weakness. this sort of weak brain is not abel to do anything; we must strengthen it.

చిలుకపలుకులెన్ని చెప్పి లాభమేమి
ఆచరించిచూపు అవనిలోన
ఆచరించువాడె ఆదర్శపురుషుడు
వినుడి స్వామి సద్వివేక వాణి!!

బండిరాజుల శంకర్

అమెరికా, ప్రపంచ ప్రభుత్వాలే కాక, భారత ప్రభుత్వం కూడా అనుమతించటంతో వ్యాస్ ఆలోచనలు ముందుకు సాగాయి.

మహాభారత కాలం నాడే వంశాభివృద్ధి, రాజ్యక్షేమం కోరి ఉత్తరాధికారి కోసం 'కురువంశం' ఈ విధానాన్ని అనుసరించింది. మరిప్పుడు విజ్ఞానం పెరిగింది. అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ అవకాశం ద్వారా మాతృదేశానికి మరో విజ్ఞాన వేత్తనందించవచ్చు కదా అనిపించింది.

అయితే, వ్యాస్ ఆలోచనంతా వాటినెలా అమలుపరచాలి అన్నదే! ఒక తెలివైన, అందమైన అమ్మాయిని వివాహం చేసుకుని సంతానం కనాలా?

ఆ విధానమైతే తనలాంటి వారికి ఎంత సమయం వృధా అవుతుంది? అంతటితో ఆగదు. సంసారం, బంధాలు, ఇవన్నీ తనను చుట్టు కుంటాయి.

ఓ బాధ్యతాయుతమైన పౌరుడిగా వీటిని విస్మరించలేడు! తనకు ఖాళీ సమయం తక్కువ. ప్రతి నిమిషం తనకెంతో విలువైంది.

ఇవన్నీ కాదని ఒక్కో ప్రయోజనం కోసం, ఆ సంసార చక్రంలో ఇరుక్కోవటం అవివేకం అనిపించింది. అందుకే అమెరికా ప్రభుత్వం ప్రతిపాదించిన స్పెర్మ్‌స్టోర్ క్రింద, దాన్ని తన స్వంత ప్రయోజనం కోసం కాకుండా, దేశాలకు ఉపయోగపడేలా రిజర్వు చేయవచ్చు.

దానివల్ల తనకు సమయం వృధా కాదు.

రెండోది– స్త్రీ స్పర్శాసుఖాల్ని అనుభవిస్తే, మళ్లీ తన మనసు పరిశోధనల పట్ల ఇంత తీవ్రంగా స్పందించకపోవచ్చు అనుకున్నాడు.

వెంటనే తల్లి, ఆమె కోరిక గుర్తొచ్చింది.

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

సంబరాజు లీల (లట్టుపల్లి)

ఆమె తనకు అన్నీ చేసింది. చాలీచాలని సంసారంలో కూడా తనకు మంచి చదువు కోసం ఫీజుల కోసం డబ్బు కేటాయించింది. తన నుంచి ఈనాటి వరకూ తిరిగి ఏమీ ఆశించలేదు.

తనతో ఆడుకుని, మమతలు పంచుకునే తన వారసత్వాన్ని తప్ప.

పోనీ తమ్ముడు రాష్ట్రయ్‌కన్నా పిల్లలు పుట్టినా సమస్య తీరిపోయేది. దీనికి, పరిష్కారం దొరికేది.

జబ్బువల్ల వాడూ దానికనర్హుడయ్యాడు. అందుకే, అమ్మ తీవ్రంగా స్పందించి తనకు ఆర్డర్ వేసింది. ఈ జీవన ప్రవాహం ఎప్పుడెన్ని మలుపులు తిరుగుతుందో ఊహించలేము. దానితోపాటు కొట్టుకుపోవటమే! ఇలాంటి సమస్య ఒకటి జీవితంలో ఉంటుందనీ, తను కూడా దాన్ని ఎదుర్కోవలసి వస్తుందని అసలు తను ఊహించలేదు.

దీనికి పరిష్కారం ఒక్కటే!

అదే, తను పెళ్లి చేసుకోవటం, స్పెర్మ్ రిజర్వు చెయ్యటం. తన ప్రొఫెషన్ దెబ్బ తినకుండా ఉండాలంటే ఆ వివాహం తనకు ప్రతిబంధకంగా ఉండకూడదు. కానీ, ఆ అమ్మాయివైపు నుంచి చూస్తే అమెకది సమస్యే అవుతుంది. అందుకు, ముందే ఆర్థికపరంగా, సామాజిక పరంగా పరిష్కారాల్ని సూచించాలి. అందులో ఒకటి, తన 'రాయల్టి' నుంచి ఆమెకు కొంత కేటాయించటం. తన వివాహాన్ని వీలయినంత రహస్యంగా ఉంచటం అనుకున్నాడు.

చివరికి ఇదే నిశ్చయించుకున్నాడు. అలాంటి అమ్మాయిని ఎంపిక చేయమని తల్లికి, స్పెర్మ్‌రిజర్వు కోసం మెడికల్ కౌన్సిల్‌కీ, అమెరికా, భారత ప్రభుత్వాలకీ తెలియపరచమని తన నిర్ణయం తెలియజేసి ఊపిరి పీల్చుకున్నాడు.

అప్పుడు మనసు ప్రశాంతత పొంది, దృష్టి కంప్యూటర్ వైపు తిరిగింది.

* * *

ఒక్కతె వచ్చిన గీరాను చూసి పలకరించింది డాక్టర్ వరద. సాధారణంగా నలుగురూ వచ్చేవారు. కాని, ప్రస్తుతం గీరా ఒక్కతె వచ్చింది.

ఆమెను చూస్తే వరదకు ఆశ్చర్యంగానే అనిపించింది. కాఫీ, స్నాక్స్ ఆఫర్ చేసి కూర్చుంది. దేనికీ చలించనట్లుగా, ఎలాంటి భయాలు లేనట్లు డాక్టర్ వరద చెప్పే విషయం వినటానికి సిద్ధంగా ఉంది గీరా.

"గీరా! ఒక మల్టీ నేషనల్ కంపెనీలో పనిచేసే దంపతులు. వారికి సంతానం కావాలి. ఎవరయినా సరోగేట్ మదర్, అద్దె తల్లి కావాలి. ఆమె వారికి మాతృదానం చేయాలి. నీ ఎస్.ఎమ్.ఎస్ చూసుకుని ఫోన్ చేశాను" చెప్పింది డాక్టర్ వరద.

"నేనివ్వగలను డాక్టర్!" తక్కున జవాబిచ్చింది.

"ఓకే. కాని, నువ్వు పెళ్లికాని అమ్మాయివి. జాగ్రత్తగా ఆలోచించుకో. ప్రయోగాలు చెయ్యటానికిది ఆట కాదు, జీవితం. ఈ విషయంలో నీ టార్గెట్ కూడా చాలా ఎక్కువే ఉంది" చెప్పింది డాక్టర్ వరద హెచ్చరిస్తూ.

డాక్టర్ వరదకి ఇవన్నీ సామాన్యమయిన విషయాలు. నిజానికి మెటర్నిటి ఆసుపత్రి నుంచి కన్నా పృథ్వీ ప్రతిసృష్టి సంతాన సాఫల్యకేంద్రం నుంచే ఎక్కువ ఆదాయం వస్తుందామెకు.

కానీ, డాక్టర్‌గా చెప్పదలుచుకున్నది చెప్పింది.

"నేను పెళ్లయిన అమ్మాయినే! కానీ, అది బాల్య వివాహం. పెళ్లయిన సంవత్సరంలోనే భర్త వదిలేసిన దాన్ని. ఇప్పుడు నా జీవితం నా ఇష్టం. నేను దీన్నో ఛాలెంజ్‌గా తీసుకుంటున్నాను. రెండోది, నాకు డబ్బు చాల అవసరం. నేనొక వెనకబడిన తెగల జాతి అమ్మాయిని. నాకు ఆదాయం వచ్చే అవకాశాలు తక్కువ. పైగా మా తెగల్లో అక్రమ సంతానాలు, సంబంధాలూ సాధారణం. కాని నేను సక్రమంగా, లీగల్‌గానే సంతానాన్ని కని, ఆ మాతృత్వ అనుభవాన్ని, దాచుకోవాలనుకుంటున్నాను. ఇవి మీరు అతి గోప్యంగా ఉంచుతామంటున్నారుగా! నేనెవరినో వారికి తెలవదు. వాళ్లెవరో నాకూ తెలవదు. కానీ, నేను వారి గురించి అంటే, నేనెవరి సంతానాన్ని మోస్తున్నానో తెలుసుకోవాలనుకుంటున్నాను" చెప్పింది గీరా.

"అలా కుదరదు గీరా! ఆ విషయాలన్నీ నీకు ముందే తెలియజేసాను. నిజానికా దంపతులు మంచి స్థితిలో ఉన్నారు. ఆరోగ్యం, ధనం ఉన్నవాళ్లు, చదువుకున్న వాళ్లు.బ్యాడ్‌లక్, తెలిసీతెలియని స్థితిలో, యౌవనంలో, కన్నుమిన్నుగానక కోరికలతో, పొగరుగా అన్ని ఆకర్షణలకు లొంగిపోయిన

కారణంగా ఆమెకీ దుస్థితి ఏర్పడింది. గీరా! నిన్ను చిన్న వయసులోనే భర్త వదిలేశాడు. మీకెలాంటి పురుషస్పర్శ ఉండదు. ఇక్కడ మీరు పరికరాలతోనే తల్లులవుతారు. ఆ అనుభవం మీకు ఎలాంటి అనుభూతిని మిగల్చదు" వివరించింది డాక్టర్.

"అందుకే, ఇలా కని, అలా వదిలేయగలను" నవ్వింది గీరా.

"అది నిజమే, కొంతవరకు. కానీ, మీ గర్భంలో సహజంగా జరిగే మార్పులన్నీ జరుగుతాయి. వాంతులు, తినలేకపోవటం, నీరసం లాంటివి అయితే మీరు డాక్టర్ పర్యవేక్షణలో ఉంటారు కాబట్టి, అవంతగా బాధించవు. నీవు అంగీకరిస్తే వారికి ఇన్‌ఫాం చేస్తాను" చెప్పింది డాక్టర్ వరద.

"ఫోన్ నంబరుంటే, నేనే వారితో మాట్లాడతాను" చెప్పింది గీరా.

"నో... మీ ఇద్దరి మధ్య ఒప్పందం తప్ప, కమ్యూనికేషనుండదు. వాళ్లు, అడ్వాన్స్‌గా ముందే డబ్బిస్తారు. మీరు సరోగేట్ మదర్‌గా మాతృదానం చేస్తున్నట్లు, పేపర్లపై సంతకం చెయ్యాలి.

"మధ్యలో ఒప్పందాలు మార్చుకోవటాలు వంటివేమీ ఉండవు. కనడం, ఇవ్వటం, వెళ్లటమంతే! అలా అని కనగానే తల్లి వెళ్లిపోదు. పిల్ల మాత్రం అసలు వాళ్లకు చేరుతుంది. తల్లి పదిహేనురోజులు మా పర్యవేక్షణలో ఉంటుంది" చెప్పింది.

డాక్టర్ వరద, గీరాకు, ఉష, అనిరుద్‌ల విషయం చెప్తూ, "ఇక్కడ భార్య మాత్రమే సంతానానికి అనర్హురాలు. భర్త అర్హుడు. వారికి, వారి సంతానమే కావాలి. నీవు అండాన్ని డొనేట్ చేసి, నీవే కనాలి" చెప్పింది గీరాతో.

గీరా నవ్వి "బిడ్డను కనివ్వటానికి ఒప్పుకుంటున్నాను" చెప్పింది.

"లక్కీ! నేను, మీ హాస్టల్‌కు ఫోన్ చేద్దామనుకుంటున్నాను నన్ను కలవమని" నవ్వింది వరద.

తను నేర్చుకున్న విజ్ఞానాన్ని ఉపయోగించి జీవన విలువలకు విరుద్ధంగా డబ్బు సంపాదిస్తుంది. కానీ, ఈ అమ్మాయి... నవమాసాలు మోసి, తన రక్తకణాల్ని వృద్ధి చేసుకుంటూ, తనువును రెండుగా చేస్తూ, పంచాల్సిన గర్భాన్ని ఎంత నిర్భయంగా పెంచి, దానం చేయటానికి సిద్ధపడింది" అనుకుంది.

"మా హాస్టల్‌కా? ఎందుకూ? అమ్మాయిలంటే, అందులోను చదువుకునే అమ్మాయిలంటే అంత లోకువా? అంత తొందరగా ఎలా ఒప్పుకుంటారనుకున్నారు, ఇలాంటి వాటికి అమ్మాయిలకు ఫోన్ చేస్తామని చెప్పటానికి!" ఒకింత న్యూనతతో అడిగింది గీరా.

తన మాటలకి గీరాకే ఆశ్చర్యంగా అనిపించింది. ఇలాంటి విషయాలు అమ్మాయిలు ధైర్యంగా చెబుతారని ఇదివరకు కూడా విన్నది.

దానికి సమాధానంగా డాక్టర్ వరద, ఓ లిస్టు ఆమె ఆమె ముందుంచింది. అందులో డెబ్భయి శాతం గ్రామాల నుంచయితే, ముప్పయి శాతం సిటీల్లో ఉండే యువతులు, గరల్స్ హాస్టల్ విద్యార్థులు. అందులో చాలామంది చదువుకున్నవాళ్లే. వారి పేర్ల ప్రక్కన డిగ్రీలు కూడా ఉన్నాయి.

గీరా మాట్లాడలేకపోయింది.

ఇది వీలుకాని వారికి, సంతానానికి నోచుకోని వారికిచ్చె సహాయమా? లేక, పెరుగుతున్న వికృత నాగరికతలకు నిదర్శనమా? అనుకుంటూ, "హాస్టల్‌కు ఎందుకు ఫోన్ చేయాలనుకున్నారు?" నెమ్మదిగానే అడిగింది.

"గాంధారి అనే యువతికి 'అండం' కావాలి. మీ నుంచి మీరు దానంగా ఇస్తే, తీసుకోవటానికి" చెప్పింది.

"దానికీ నేను సిద్ధమే!" చెప్పింది గీరా.

"ఇద్దరికి ఒకేసారి నీ గర్భాన్ని ఇవ్వగలవా?" అడిగింది డాక్టర్ వరద.

"ఇవ్వగలను. కవల పిల్లల్ని నా గర్భంలో మోయగలను" అంది.

"గీరా! ఇది నీవనుకున్నంత సులభం కాదు. తొమ్మిది నెలలు మోయటం, అదీ ఇద్దరిని. ఆ ఇద్దరూ ఒకే తల్లిదండ్రులకు కాదు. ఆరోగ్యపరంగా నీవు చాలా జాగ్రత్త వహించాల్సి వస్తుంది" చెప్పింది వివరిస్తూ.

"డాక్టర్! గూడు ఒక్కటే కావచ్చు. అందులో ఎన్నో గుడ్లని పొదగవచ్చు. ఇతరుల సహాయం లేకుండా చిన్న పిట్టలు తమ సంతానాన్ని పెంచుతున్నాయి. ఇదీ అలాగే! నేనూ ఒకరిని మోసినా, నలుగురిని మోసినా, అవే తొమ్మిది నెలలు, అవే జాగ్రత్తలు కదా!" నవ్వింది గీరా.

డాక్టర్ చూస్తూ ఉండిపోయింది. చిరునవ్వుతో. కానీ లోలోపలే ఈసారి తెల్లబోయింది డాక్టర్ వరద. గీరా పలికిన ఆ మాటలకు.

తను నేర్చుకున్న విజ్ఞానాన్ని ఉపయోగించి జీవన విలువలకు విరుద్ధంగా డబ్బు సంపాదిస్తుంది. కానీ, ఈ అమ్మాయి... నవమాసాలు మోసి, తన రక్తకణాల్ని వృద్ధి చేసుకుంటూ, తనువును రెండుగా చేస్తూ, పంచాల్సిన గర్భాన్ని ఎంత నిర్భయంగా పెంచి, దానం చేయటానికి సిద్ధపడింది" అనుకుంది.

అది గమనించి "ఒకేసారి అందరి కోరికలు తీర్చి, పెద్ద మొత్తాన్ని ఒకేసారి తీసుకుని జీవితంలో స్థిరపడాలనుకుంటున్నాను డాక్టర్!" చెప్పింది.

డాక్టర్ వరదకు అదీ నిజమేననిపించింది. 'అండాలు ఆమెవే కాబట్టి జన్యుపరమైన మార్పులు, సమస్యలూ ఉండకపోవచ్చు' అనుకుంది.

ఆ క్షణంలో ఆమె మనసులోకి వచ్చిన ఆలోచనల్ని, అమల్లో పెట్టటానికి నిర్ణయించుకుంది. నైతిక విలువల్ని, అదఃపాతాళానికి తొక్కుతున్న విజ్ఞానంలో జీవన విలువలు పక్కకు తప్పుకున్నాయి.

(సశేషం)



ఆసియా దేశాలకు వరం...

ప్రపంచ సమీకరణాలు మారుతూ, భారత్ 'విశ్వమిత్ర' స్థాయికి ఎదగడం ప్రపంచ పెద్దన్న అమెరికాకు ఆందోళన కలిగిస్తోంది. తాను ధ్వంసం చేసి, గందరగోళంలో వదిలిన ఆఫ్గనిస్తాన్‌కు సహాయక సరుకును రవాణా చేసేందుకు భారత్ చాబహార్ రేవును ఉపయోగించుకునేందుకు ఏనాడూ అభ్యంతర పెట్టని అమెరికా, హఠాత్తుగా ఆగ్రహం వ్యక్తం చేయడం వెనుక ఉన్న కారణం భారత్ తమను మించి ఎదిగిపోతుందన్న అభద్రతే. మధ్య ఆసియా, రష్యా సహా ఐరోపా దేశాలతో వాణిజ్య లావాదేవీలు సులభతరం చేసే ఇరాన్‌లోని చాబహార్ రేవు అభివృద్ధికి ఇరాన్, భారత్ మధ్య ఈ నెలలో జరిగిన ఒప్పందంపై అమెరికా మండిపాటు అందుకే. ఈ మార్గాన్ని సరుకు రవాణాకు ఎంచుకుంటే, అసలు పాకిస్తాన్ భూభాగాన్ని స్పృశించాల్సిన అవసరం ఉండదు. అంతేకాదు, పాకిస్తాన్‌లోని గ్వాదర్ రేవులో చైనా భారీ పెట్టుబడులు పెట్టి దానిని అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో దానికి ప్రతిగా ప్రత్యామ్నాయ మార్గాన్ని భారత్ అభివృద్ధి చేస్తున్నది. అంతటి వ్యూహాత్మకమైన ప్రదేశంలో ఉన్న రేవు ఇది. ఇప్పటికే ఇరాన్‌పై ఆంక్షలు విధించి ఉన్న నేపథ్యంలో భారత్‌పై కూడా విధిస్తామంటూ అమెరికా హెచ్చరించడం, అంత సంకుచిత దృష్టితో దీనిని చూడవద్దంటూ విదేశాంగమంత్రి జయశంకర్ హితవు పలకడం నూతన భారత ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా భావించాలి.

ఆర్థిక వృద్ధితో పాటు సరకు రవాణా, ఇతర సేవలు సాఫీగా అందుబాటులోకి తెచ్చేందుకు అనుసంధానత పెంచుతుంది కనుకనే చాబహార్ రేవు ప్రాధాన్యతను సంతరించుకుంది. గుజరాత్‌లోని కాండ్లా రేవు నుంచి అతి సమీపంగా అంటే ఐదువందలపై చిలుకు నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న చాబహార్‌కు సరుకు తరలించడం సులువే కాదు ఖర్చు తగ్గుతుంది. ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ అన్న భారతీయ కంపెనీ చాబహార్ రేవును 2018నుంచే నిర్వహిస్తోంది. ప్రస్తుతం పదేళ్లపాటు పూర్తి స్థాయిలో చాబహార్ నగరంలోని షహీద్ బెహెష్తీ రేవు టెర్మి నల్‌ను అభివృద్ధి చేసి, నిర్వహించేందుకు భారత్ – ఇరాన్‌లు ఒప్పందం చేసుకున్నాయి. ఇరాన్ ఆగ్నేయంగా గల పాకిస్తాన్‌కు సరిహద్దులలో ఈ రేవు ఉండడం గమనార్హం.

ఈ రేవును అభివృద్ధి చేయాలన్న ఆలోచన, ప్రణాళిక ఇప్పటివి కావు. ఈ ప్రాజెక్టుకు రూపకల్పన 2003లోనే జరిగింది, అయితే వేగం పుంజుకున్నది మాత్రం పి5+1 (యుకె, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, రష్యా, యుఎస్) ఆంక్షల సడలింపుకు బదులుగా ఇరాన్ అణు కార్యక్రమాన్ని పరిమితం చేసేందుకు 2015లో ఒక అంగీకారానికి వచ్చిన తర్వాతే. ఒక ఏడాది కూడా తిరుగకుండానే ఇరాన్‌తో అణు ఒప్పందం నుంచి అమెరికా బయటకు వచ్చింది. మే 2016లో ఇరాన్, భారత్, ఆఫ్గనిస్తాన్‌లు చాబహార్ ద్వారా రవాణా– వాణిజ్య కారిడార్‌ను నిర్మించేందుకు త్రైపాక్షిక ఒప్పందం చేసుకున్న తర్వాత ఈ ప్రాజెక్టుకు అవసరమైన ప్రోత్సాహం లభించింది. అయితే, డోనాల్డ్ ట్రంపు ప్రభుత్వంతో జరిపిన దౌత్యపరమైన చర్చల అనంతరం 2018 నవంబర్‌లో చాబహార్ రేవును అభివృద్ధి చేయడాన్ని, అక్కడ నుంచి ఆఫ్గనిస్తాన్‌కు అనుసంధాన రైల్వే లైను నిర్మిస్తున్నందుకు భారత్‌కు కొన్ని ఆంక్షల నుంచి అమెరికా మినహాయింపును ఇచ్చింది. వాస్తవానికి, యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంటు 2018లో ప్రత్యేకంగా చాబహార్ రేవుకు మినహాయింపులను ఇచ్చింది.

ఈ మినహాయింపులు ఏమిటి?

అమెరికా 2019లో జారీ చేసిన ఒక ప్రకటన ప్రకారం, ఇరాన్ ఫ్రీడం అండ్ కౌంటర్ ప్రొలిఫరేషన్ యాక్ట్ 2012 (ఐఎఫ్‌సిఎ – ఇరాన్ స్వేచ్ఛ, విస్తరణ వ్యతిరేక చట్టం)లోని 1244 కింద ఆఫ్గనిస్తాన్ పునర్నిర్మాణం, అభివృద్ధికి పరిమిత సంఖ్యలో కార్యకలాపాలను అనుమతించేందుకు ఈ మినహాయింపులను ప్రకటించింది. వాస్తవానికి ఆఫ్గన్ పునర్నిర్మాణాన్ని తమ జాతీయ భద్రతకు కీలకంగా అమెరికా భావిస్తుంది. ఆఫ్గన్ పునర్నిర్మాణం, చాబహార్ రేవు అభివృద్ధికి మాత్రమే ఈ మినహాయింపులు అనువర్తితమవుతాయని కూడా ఆ ప్రకటనలో అమెరికా పేర్కొంది.

దేనికి అనుమతులున్నాయి?

ఈ మినహాయింపులు మూడు ప్రధాన

కార్యకలాపాలకు అనువర్తితమవుతాయి. అవి– చాబహార్ రేవు అభివృద్ధి నిర్వహణ, దీనికి సంబంధించి ఆఫ్గనిస్తాన్‌కు రైల్వే అనుసంధానం; గ్యాస్, డీజెల్, ఎల్‌పిజి గ్యాస్ సహా శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తులను ఆఫ్గన్ దిగుమతి చేసుకోవడాన్ని, ఆంక్షలు లేని సరుకులను చాబహార్ రేవు ద్వారా ఆఫ్గన్‌కు రవాణా చేసేందుకు అమెరికా అనుమతించింది.

దేనికి అనుమతులు లేవు?

ఇరాన్ నుంచి ముడి సరుకు దిగుమతి లేదా ఎగుమతులకు ఈ మినహాయింపులు అనుమతించ లేదు. అమెరికా తీవ్రవాద వ్యతిరేక లేక, విస్తరణ వ్యతిరేక అథారిటీ గుర్తించిన వ్యక్తులు, సంస్థలతో లావాదేవీలను నిరోధించింది. అందులో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి), దాని అధికారులు, ఏజెంట్లు, దానికి అనుబంధంగా ఉన్నవారితో సహా పలు తీవ్రవాద సంస్థలతో లావాదేవీలను అనుమతించలేదు.

భారతీయ కంపెనీలు లావాదేవీలు నిర్వహించే ఏ సంస్థకు కూడా ఐఆర్‌జిసితో ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు ఉండరాదు. అలాగే, ఏ ఆర్థిక లావా దేవీలో కూడా ఇరాన్ కేంద్ర బ్యాంకు జోక్యం ఉండకూడదు. ఇరాన్ సెంట్రల్ బ్యాంకుతో ప్రస్తుత లేదా భవిష్యత్ ఆర్థిక లావాదేవీలు నిర్వహించే భారతీయ కంపెనీలు, వ్యక్తులకు ఆంక్షల ముప్పు ఉంటుందంటూ అమెరికా నాడు స్పష్టం చేసింది. అలాగే, చాబహార్ ద్వారా ఇరాన్ నిర్మాణ రంగానికి ఉపయోగపడే సామాగ్రిని ఆ దేశం నుంచి లేదా బయట నుంచి తెచ్చి అమ్మినా, సరఫరా చేసినా లేదా బదలాయించినా ఈ ఆంక్షలు అనువర్తితమవుతాయి.

ఇంతకీ భారత్‌పై యుఎస్ ఆంక్షలు విధించగలదా?

అంతర్జాతీయంగా భారత్ సంతరించుకున్న ప్రాధాన్యత వల్ల ఇరాన్‌తో సహకరిస్తున్నందుకు మాత్రమే ఆంక్షలు విధించలేదని ఇరాన్ దౌత్యవేత్త ఇరాజ్ ఎలాహీ అన్న మాటలు చాలా కీలకమైనవి. ఒక ప్రముఖ దినపత్రికతో మాట్లాడుతూ, చాబహార్‌ను ప్రస్తుత, భవిష్యత్ రవాణా కేంద్రంగా పరిగణిస్తున్న అనేక దేశాల వాణిజ్య ప్రయోజనాలను అమెరికా ఆంక్షలు దెబ్బతీస్తాయంటూ ఆయన వివరించారు. ఈ నూతన ఒప్పందానికి మాత్రం ఆంక్షల నుంచి మినహాయింపులేదని కూడా ఆయన చెప్పడం గమనార్హం. గతంలో ఆఫ్గన్‌కు ప్రత్యామ్నాయ మార్గంగా పరిగణించి, మినహాయింపులను అమెరికా ఇచ్చిన విషయాన్ని భారత మాజీ విదేశాంగ కార్యదర్శి కన్వల్ సిబాల్ గుర్తు చేస్తూ, ఆఫ్గనిస్తాన్‌ను తాలిబన్లకు అప్పగించింది అమెరికానే, ఇప్పుడు బహిరంగంగా ఆంక్షలు విధిస్తామని బెదిరించడం ఎందుకు? ఇది ముతక దౌత్యం అని విమర్శించారు. అంతకన్నా, భారత్‌తో ఈ విషయంపై అమెరికా టచ్‌లో ఉండుంటే సరిపోయేదంటూ సిబాల్ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'పై పేర్కొన్నారు.

2016లో ప్రధాని మోదీ, ఇరాన్ నాటి అధ్యక్షుడు రౌహానీ, నాటి ఆఫ్గన్ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ

ఇప్పుడు యు-టర్న్ ఎందుకు?

అమెరికా 2021లో అధికారికంగా ఆఫ్గనిస్తాన్‌లో తన సైనిక ఉనికికి ముగింపు పలికిన తర్వాత మనసు మార్చుకుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అందుకే చాబహార్ రేవు విషయంలో సుముఖంగా లేదని కూడా తెలుస్తోంది. ఈ పరిస్థితికి కాలక్రమంలో ఇరాన్‌తో సంబంధాలు దెబ్బతినడం ప్రధాన కారణం. ఈ ఏడాది ఏప్రిల్‌లో జోర్డాన్ సరిహద్దులకు సమీపంలోని దక్షిణ సిరియా ప్రాంతాలపై వచ్చి పడుతున్న అనేక ఇరాన్ డ్రోన్లను రహస్య శిబిరాల నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న అమెరికా సైన్యం కూల్చివేసింది.

ఇంతకీ ఈ చాబహార్ ఒప్పందం ఏమిటి?

చాబహార్ పోర్టు ప్రాజెక్టు అభివృద్ధి అన్నది భారత్ – ఇరాన్‌ల ప్రతిష్ఠాత్మక ంగా పరిగణిస్తున్న ప్రాజెక్టు. ఆఫ్గన్‌తో పాటుగా, మధ్య ఆసియా దేశాలు, ఐరోపా దేశాలతో వాణిజ్యానికి ముఖద్వారంగా చాబహార్‌కు ప్రాముఖ్యత ఉంది. భారత ప్రభుత్వం 2020లో వెల్లడించిన సమాచారం ప్రకారం భారత్ చాబహార్‌లోని షహీద్ బెహెస్తీ రేవు తొలి దశ అభివృద్ధి చేస్తోంది. అందుకోసమే, 2016లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు రౌహానీ, నాటి ఆఫ్గన్ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ సమక్షంలో భారత్, ఇరాన్, ఆఫ్గనిస్తాన్‌ల రవాణాశాఖ మంత్రులు త్రైపాక్షిక రవాణా ఒప్పందం (చాబహార్ ఒప్పందం)పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, *"ఒక్కసారి మనం మనసు నిర్ణయం తీసుకుంటే, కాశీకి, కషాన్ (ఇరాన్‌లో ఒక నగరం) మధ్య దూరం అరడుగు మాత్రమే"* అంటూ కవి గాలిబ్ కవితను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తావించి ఒక సానుకూల భావనకు శ్రీకారం చుట్టారు. నిజానికి ఇరాన్‌ను 15 ఏళ్ల తర్వాత పర్యటించిన తొలి భారత ప్రధాని నరేంద్ర మోదీ. అంతేకాదు, ఈ ప్రాజెక్టు కోసం 500 మిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను ఆయన ప్రకటించారు. డిసెంబర్ 24, 2018లో చాబహార్‌లో నిర్వహించిన త్రైపాక్షిక ఒప్పందం సమావేశానంతరం షహీద్ బెహెస్తీ రేవు నిర్వహణలో కొంత భాగాన్ని భారత్ చేపట్టింది.

కాగా, చాబహార్‌కు చెందిన షహీద్ బెహెస్తీ రేవుకు సంబంధించిన పరికరాలను సేకరించేందుకు మొదటగా మొత్తం 85 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టారు. ఈ ఒప్పందంలోని ఒక ప్రొవిజన్ ప్రకారం, ఈ రేవు అభివృద్ధికి సుమారు 150 మిలియన్ల వరకు రుణాలు పొందే అవకాశం కూడా ఉంది. చాబహార్ రేవులో డిసెంబర్ 2018లో కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత 8200 టిఇయులు (20 అడుగులు ఉండే కంటైనర్లు) సహా 1.28 మిలియన్ టన్ను సరుకు రవాణాను ఈ రేవు నిర్వహించిందని ప్రభుత్వం వెల్లడించింది.

చాబహార్‌కి అంత వ్యూహాత్మక ప్రాధాన్యత ఎందుకు?

పర్షియన్ పదమైన 'చాబహార్' అంటే 'నాలుగు వసంతాలు' అని అర్థం. ఇరాన్ పండితుడైన అల్బ రూనీ 10వ శతాబ్దంలో ఈ ప్రాంతాన్ని భారతీయ ఉపమహాద్వీపానికి ప్రవేశ కేంద్రమైన దీనిని ఇలా అభివర్ణించారు. వర్తమానంలో ఇరానియన్ దౌత్యవేత్తగా ఉన్న ఇరాజ్ ఎలాహీ దానిని హిందూ మహా సముద్రంలో ఉన్న దేశాలు మధ్య ఆసియాకు వెళ్లేందుకు 'స్వర్ణ ద్వారంగా' అభివర్ణించారు.

భారీ సరుకుతో వచ్చే అతిపెద్ద, బరువైన నౌకలను నిర్వహించగలిగిన ఈ డీప్ వాటర్ పోర్ట్ (లోతైన జలాలు కలిగిన రేవు) ఇరాన్‌కు చెందిన సిస్తాన్ – బెలూచిస్తాన్ ప్రావిన్సుకు చెందిన మక్రాన్ తీరంలో ఉంది. ఇది గల్ఫ్ ఆఫ్ ఒమన్‌కు పక్కన (దీనిని కూడా మనమే నిర్వహిస్తున్నాం), స్ట్రెయిట్ ఆఫ్ హొర్ముజ్ (హొర్ముజ్ జలసంధి) ముఖద్వారంలో ఉన్న చాబహార్ రేవు మధ్య ప్రాచర్యంలోని దేశాలను ఆసియా, యూరోప్, ఉత్తర అమెరికాలోని మార్కెట్లతో అనుసంధానం చేస్తుంది. అంతేకాదు, ఇరాన్

రేవులలో హిందు మహాసముద్రానికి నేరుగా యాక్సిస్ కలిగినది చాబహార్‌కే.

భారత్ నుంచి భౌగోళికంగా చూసినప్పుడు అది గుజరాత్‌లోని కాండ్లా రేవు సమీపంలో ఉంటుంది. ముంబై నుంచి కూడా కేవలం 768 నాటికల్ మైళ్ల దూరంలో ఉంటుంది. నిజానికి ఇది న్యూఢిల్లీ నుంచి ముంబైకి ఉన్నంత దూరం కూడా ఈ రేవు ఉండదని కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ 2016లో ఒప్పందాలపై సంతకాలు చేసేటప్పుడు పేర్కొనడం దానివల్ల గల ప్రయో జనాలను చెప్పకనే చెప్పడం అని భావించాలి.

చైనా భారీగా పెట్టుబడులు పెట్టిన పాకిస్తాన్‌లోని గ్వాదర్ రేవు చాబహార్‌కు తూర్పు తీరంలో కేవలం 170 కిమీల దూరంలోనే ఉంది. ఇక్కడ గుర్తు పెట్టుకో వలసిన ఇంకొక ముఖ్యమైన విషయం, పాక్ గర్వంగా చెప్పుకునే 'సీపెక్'- చైనా- పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ గ్వాదర్ రేవు నుంచే ప్రారంభం అవుతుంది. అయితే, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉగ్రవాదం కారణంగా చైనా పెట్టుబడులు బూడిదలో పోసిన పన్నీరవుతున్నట్టు కనిపిస్తోంది.

ఈ రేవు భారత్‌కు ఎందుకు ముఖ్యం?

చాబహార్ రేవు కేవలం రవాణాలో ఉన్న ఓడలను సరఫరాలు, మరమ్మత్తుల కోసం కొంతసేపు నిలిపేందుకు (పోర్ట్ ఆఫ్ కాల్) ఉద్దేశించింది కాదు, భారత్‌కు ఇది వాణిజ్యపరమైన, వ్యూహాత్మక సంభావ్యతలను కలిగిన ప్రాంతం.

పొరుగునే ఉండి, దారిలో ముళ్లు వేసే పాకిస్తాన్ భూభాగాన్ని తాకకుండా ఆఫ్గనిస్తాన్‌కు భారతీయ సరుకును, ఉత్పత్తులను ఎటువంటి ఆటంకాలు లేకుండా చేరవేసే అవకాశం దీనివల్ల ఏర్పడింది. కరాచీ ద్వారా ఆఫ్గన్‌కు పంపే సరుకు రవాణాను కావాలని పాకిస్తాన్ ఆలస్యం చేస్తోందంటూ గతంలో భారత్ ఆరోపించిన విషయం తెలిసిందే.

చాబహార్ రేవు నుంచి ఆఫ్గన్‌లోని జరాంజ్ ప్రాంతానికి వెళ్లేందుకు రహదా రుల నెట్‌వర్క్ ఉంది. అక్కడి నుంచి సుమారు 218 కిమీ పొడవైన జరాంజ్- దేలారాం రోడ్డు వరకూ భారత సహాయంతో రహదారి నిర్మాణం జరిగింది. ఈ రహదారి ఆఫ్గన్‌లోని ప్రధాన నగరాలైన - హెరాత్, కాందహార్, కాబూల్, మజార్-ఎ- షరీఫ్‌లోకి ప్రవేశించే సౌలభ్యతను కల్పిస్తుంది. అంతేకాకుండా, ఇరాన్‌లోని జహెదాన్ వరకూ రైల్వే లైన్‌ను నిర్మించేందుకు 1.6 బిలియన్ డాలర్ల సహాయాన్ని భారత్ అందించనుంది. ఇది కాలక్రమంలో ఉత్తరంలో ఉన్న మషాద్‌తో అనుసంధానమై బఫ్క్ - మషాద్ మార్గం ద్వారా తుర్కెమెనిస్తాన్, ఉత్తర ఆఫ్గనిస్తాన్‌లోకి ప్రవేశించడాన్ని సులభతరం చేయనుంది. పూర్తి స్థాయిలో ఈ రేవు కార్యకలాపా లను నిర్వహించడం ప్రారంభిస్తే, తుర్కమెనిస్తాన్, కజఖస్తాన్ వంటి సహజవనరులతో సుసంపన్నమైన మధ్య ప్రాచ్య దేశాలను నేరుగా చేరుకోవడం భారత్‌కు సులభతరం అవుతుంది. అంతేకాదు, కొన్ని వెబ్‌సైట్లలో వచ్చిన నివేదికల ప్రకారం, చాబహార్ రేవు నుంచి మధ్య అసియా దేశాలకు సరుకునే పంపేందుకు భారత్‌కు పట్టే సమయం మామూలుగా పట్టే సమయంలో మూడొంతులు ఉంటుంది.

అంతేనా, ఇది ఇరాన్ ద్వారా భారత్‌ను- రష్యాను జోడించే ఇంటర్నేషనల్ నార్త్ సౌత్ ట్రాన్స్ పోర్ట్ కారిడార్ (ఐఎన్ఎస్ టిసి)తో అనుసంధానమవు తుంది. ఆంక్షలతో ఇబ్బందులు పడుతున్న రష్యాతో మనం ఇంధన వాణిజ్యాన్ని చెప్పుకోదగ్గ స్థాయిలో పెంచుకున్న నేపథ్యంలో ఇది చాలా కీలకమైన మార్గం అవుతుంది. నేటివరకూ, పాక్‌లోని గ్వాదర్ రేవు చైనా అరేబియా సముద్రాన్ని చేరుకోవడాన్ని సులభతరం చేస్తున్నది. ఇప్పుడు, చాబహార్ ద్వారా పెర్షియన్ గల్ఫ్‌లో జరుగుతున్న కార్యకలాపాలను భారత్ పర్యవేక్షించే అవకాశం లభించింది. ఇప్పటికే, చైనా గ్వాదర్ రేవుపై 40 ఏళ్ల కార్యనిర్వాహక నియంత్రణ కోసం ఒప్పందం చేసుకున్నది. ఈ క్రమంలో, తన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బిఆర్ఐ) ద్వారా దక్షిణ ఆసియాలో తన జాడలను విస్తరించాలను కుంటున్న చైనాను సమతులం చేసేందుకు ఈ ప్రాజెక్టు భారత్‌కు ఉపయోగపడనుంది.

ఇరాన్‌కేంటి లాభం?

చాబహార్ ప్రాజెక్టు అన్నది ఇరాన్‌కు రెండింతలు ప్రాధాన్యతను కలిగింది. ఇప్పటి వరకూ ఇరాన్‌కు బందర్ అబ్బాస్‌లో రేవు మాత్రమే ఉండేది. కానీ దానికి భారీ నౌకలను నిర్వహించే సౌకర్యం ఉండేది కాదు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు కారణంగా చాబహార్ రవాణా కేంద్రం కావడమే కాదు, ఇరాన్‌లో అత్యంత తక్కువ అభివృద్ధి చెందిన సీస్తాన్ - బెలూచిస్తాన్ ప్రాంత అభివృద్ధికి తోడ్పడనుంది. ఒకరకంగా, ఇరాన్‌కు ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూరనుంది.

అంతకన్నా ముఖ్యంగా ఇజ్రాయెల్‌లోని హైఫాలో రేవును అదానీ గ్రూపు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఈ వ్యూహాత్మక మార్గంలో భారతీయ ఉనికిని చాబహార్ ప్రాజెక్టు మరింత పెంచడం ద్వారా చైనా సముద్రమార్గాలపై గుత్తాధిపత్యం పొందకుండా నివారించనుంది. ★

హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు రైసీ మరణం

మధ్య ప్రాచ్యంలో కీలక దేశమైన ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణం ప్రపంచవ్యాప్తంగా కలకలం సృష్టిస్తోంది. తూర్పు అజర్బైజాన్‌లో ఒక ఆనకట్టను ప్రారంభించేందుకు విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీర్ అబ్దొల్లాహియాన్ సహా తన కీలక సలహాదారులతో ప్రయాణిస్తున్న బెల్ 212 హెలికాప్టర్ వాతావరణం సరిగ్గా లేకపోవడంతో అక్కడ పర్వతశ్రేణుల్లో కుప్పకూలింది. ఇందులో ప్రయాణిస్తున్న వారెవరూ జీవించి లేరని ఇరాన్ అధికారిక మీడియా ప్రకటించింది. ఇజ్రాయెల్-గాజాల మధ్య యుద్ధం, పాలస్తీనాకు, హమాస్‌కు ఇరాన్ మద్దతు ఇవ్వడం మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరగడానికి దారి తీశాయి. షియాలు మెజారిటీగా ఉన్న దేశమైన ఇరాన్‌లో అతివాద ఇస్లామిక్ విధానాలు అమలు అవుతుంటాయి. రైసీకి ఇస్లామిక్ అతివాది అనే పేరు ఉంది. ఆయన నేతృత్వంలో పలువురు అసమ్మతివాదులను, నిరసనకారులను హననం చేశారనే అపవాదు ఉంది.

రైసీ మృతి పట్ల భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అధ్యక్షుడు డా॥ సయ్యద్ ఇబ్రహీం రైసీ విషాద మరణం పట్ల దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేస్తున్నానని, భారత్-ఇరాన్ ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమంటూ, ఈ విషాద సమయంలో ఇరాన్‌కు భారత్ అండగా నిలబడుతుందని ఆయన ఎక్స్‌పై పోస్ట్ చేసిన సందేశంలో పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడికి గౌరవ సూచకంగా భారత ప్రభుత్వం మే 21న తేదీని జాతీయ సంతాపదినోత్సవంగా ప్రకటించింది.

ఇటీవలే భారత్‌తో చాబహార్ రేవు అభివృద్ధి విషయంలో ఒప్పందం చేసుకో వడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులు అధ్యక్షుడు రైసీ, విదేశాంగ మంత్రి హొస్సేన్. దీనితో వారి మరణం సహా చాబహార్ భవిష్యత్తుపై, ఇరాన్‌లో పరిస్థితిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వారి మరణం వెనుక ఏదో కుట్ర ఉందని కూడా అనేకమంది సిద్ధాంతీకరిస్తున్నారు. కాగా, రైసీ మరణంతో ఆ ప్రాంతంలో కొంతకాలం రాజకీయ అస్థిరత కొనసాగవచ్చు కానీ, ఇరాన్ విదేశాంగ విధానంలో కానీ, మధ్య ప్రాచ్యంలో దాని పాత్రలో కానీ ఎటువంటి మార్పు ఉండదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. దీనికి కారణం ఇస్లామిక్ రిపబ్లిక్ అయిన ఇరాన్ విదేశాంగ విధానంపై అంతిమ నిర్ణయం అయతొల్లా అలీ ఖమేనీ, రహస్య జాతీయ అత్యున్నత భద్రతా మండలిదే కావడమేనని వారంటున్నారు. ★

సర్వలక్షణ శోభితుడు



శ్రీమద్రామాయణం విచిత్ర మణిహారం. అందులోని పాత్రలన్నీ అనర్ఘరత్నాలే. ఈ మహా కావ్య నాయకుడు శ్రీరామచంద్రమూర్తి తరువాత అంతటి ఉన్నత స్థానం అందుకున్నవాడు హనుమే. ఈ కావ్యానికి తలమానికంగా భావించే 'సుందరకాండ'లో ఆయన పరాక్రమం, కార్యదీక్ష, స్వామి భక్తి, బుద్ధికుశలత, రాజనీతిజ్ఞత, యుక్తాయుక్త విచక్షణ తదితర సుగుణాలు వెల్లడవుతాయి. ఆంజనేయుడు దాస్యభక్తికి ప్రథమోదాహరణ. ప్రభుభక్తి పరాయణుడైనా, అభయం కోరిన వారిని ఆదుకోవడంలో అవసరమైతే ప్రభువుకే వినయపూర్వకంగా ఎదురు నిలిచిన ధీరుడు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు. మాటకారి. నిర్భయత్వం, అమోఘమైన వాక్చాతుర్యం, అపారమైన బుద్ధిబలం, అద్భుత పాండిత్యాలకు గని. కార్యాకారణ విచక్షణ, యుక్తాయుక్త వివేకం కలవాడు. ఒక్కమాటలో బహునేర్పరి. వాల్మీకి మహర్ని అడుగడుగున 'శ్రీమాన్' అని వర్ణించగా, 'అన్నిటా నేరుపరి హనుమంతుడు / పిన్ననాడే రవినంటె పెద్ద హనుమంతుడు' అని పదకవితా పితామహుడు అన్నమాచార్య కీర్తించారు.

శ్రీరామావతార కర్తవ్య నిర్వహణలో పాలుపంచుకునేందుకు వైశాఖ మాస కృష్ణ పక్ష దశమి నాడు రుద్రాంశతో హనుమ అవతరించాడని శివ, నారద పురాణాలు, పరాశర సంహిత తెలిపాయి. హనుమ తాను భక్తాగ్రేసరుడై చరిస్తూ లోకంలో రామభక్తిని నెలకొల్పినట్లు ***('స్థాపయామాన భూలోకే/ రామభక్తిం కపీశ్వరః/స్వయం భక్త వరోభూత్వా/ సీతారామ సుఖప్రదః')*** శివపురాణం పేర్కొంది. వాయునందనుడిగా ప్రసిద్ధుడైన ఆయన రుద్రావతార మూర్తి అని చెబుతోంది.'యత్రయత్ర రఘునాథ కీర్తనమ్/తత్రతత్ర కృతమస్తకాంజలిమ్'–రామ నామం వినిపించిన చోటల్లా వినయాంజలితో నిలుచుండి పోతాడట. 'జై శ్రీరామ్' పిలుపుతో రాముడి కంటే ముందే చేరి తన తేజశ్శక్తిని ప్రసరించి కార్యోన్ముఖులవుతాడట. అందుకే శ్రీరాముడు వంటి ప్రభువు/యజమాని ఆంజనేయుడు వంటి సేవకుడు లేరన్నది పెద్దల మాట. అంజనీసుత, పవనసుత, వాయుసుత, కేసరి నందన, పావని, కపిశ్రేష్ఠ లాంటి ఎన్ని నామాలు ఉన్నా 'శ్రీరామదూత'గా ఉండడమే ఆయనకు ఇష్టమట. శ్రీరామచంద్రమూర్తి గాఢ పరిష్వంగను గ్రహపాత్రుడు హనుమ.

సంకల్పసిద్ధుడు

సంకల్పం ఉంటే సాధించలేనిది లేదనేందుకు ఆంజనేయుడి సాహస కృత్యాలే నిదర్శనం. దైవబలంతో పాటు స్వశక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నాడు. కార్యసాధనకు కేవలం దైవభక్తి చాలదని, ఆత్మవిశ్వాసమూ ప్రధానమని ఆయన సాధించిన విజయాలను బట్టి తెలుస్తుంది. అప్పగించిన కార్యాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తూ 'రేపటి పనిని ఈ రోజు... నేటి పని ఇప్పుడే చేయాలి' అనే వ్యక్తిత్వ వికాస నినాదానికి స్ఫూర్తి ప్రదాత. ఆయన ఎంతటి శాంతమూర్తో అంతటి తేజోమూర్తి. దుష్టశక్తుల పాలిట అరివీర భయంకరుడు. 'కిమేషు భగవాన్నందీ భవేత్ సాక్షా దిహాగతః' (సాక్షాత్తు శంకరకింకరుడు నందీశ్వర భగవానుడిలాదిగి వచ్చాడు. అలనాడు కైలాసంలో పరిహసించినందుకు నన్ను శపించిన వాడు ఈయన కాదు కదా?) అని హనుమ చూసిన రావణుడు చకితుడై మనసులో అనుకున్నాడట.

వినయశీలి

ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలనే తత్వానికి ప్రతీక.కపిశ్రేష్ఠుడిగా మన్ననలు అందుకున్నప్పటికీ అధికారం కోరుకోలేదు. సుగ్రీవునికి సచివుడిగా ఉండేందుకే ఇష్టపడ్డాడు. ఆయనకు మంత్రిగా తన విధులను అత్యుత్తమంగా నిర్వహించాడు. తన ఏలికలతో పాటు తన తరువాత వారిని గౌరవించాడు. దిగువ శ్రేణి వారిని తక్కువగా మదింపు చేయరాదని ఆయన వ్యవహార శైలిని బట్టి తెలుస్తుంది. ఎదుటి వారి ఉన్నతినీ మన్నించే అంజనీ సుతుడు పొగడ్తలు రుచించనివాడు. **'సముద్రాన్ని లంఘించి, ఒంటరిగా ఈ రాక్షసపురంలోకి ప్రవేశించిన నీవు సమర్థుడవు, ప్రాజ్ఞుడవు, విక్రముడవు...'** అని సీతామాత లంకలో చేసిన ప్రశంసలను హనుమ ఆశీస్సులుగానే భావించాడు తప్ప 'నేను..నేనే' అనుకోలేదు. 'నేను వానరులలో అగ్రేసరుడిని కాను.

డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి

సీనియర్ జర్నలిస్ట్

'సుందర' నాయకుడు

చిన్నవాడిని (అవరుడను). నాకంటే బలవంతులు, నాతో సమానులు ఎందరో వానర సమూహంలో ఉన్నారు. ఆకాశంలో, భూమిపై మనసు కంటే వేగంగా అవలీలగా ప్రయాణించగల వానరవీరులు లంక చేరడానికి శ్రీరామ, సుగ్రీవాజ్ఞల కోసం నిరీక్షిస్తున్నారు. అందరికంటే చిన్నవాడినైనా నన్ను నీ జాడ కోసం పంపారు' అని సవినయంగా విన్నవించాడు. తాను సాధించిన కార్యాలు తన ఘనతగా కాకుండా వానర సమూహ విజయంగా అభివర్ణించిన మహోన్నతుడు. ఆయన సంభాషణా చాతుర్యాన్ని సాక్షాత్తు శ్రీరామచంద్రుడే అబ్బురపడ్డాడట. సీతాన్వేషణకు బయలుదేరిన రామలక్ష్మణులకు తారసిల్లిన హనుమ తీరును గమనించిన రాముడు ***'తమ్ముడూ! చతుర్వేదాలు అధ్యయనం చేసిన వారికి తప్ప ఇతరులకు ఇంతటి శ్రేష్ఠమైన చతురత అలవడదని (నాన్ ఋగ్వేద వినీతస్య నా యజుర్వేద ధారిణ్ణి/నా సామవే విదుషః శక్యమేవం ప్రభాషితుమ్)'*** అని ఆయన పాండిత్య గరిమను నిర్ధరించాడు.

'నవవ్యాకరణాలనూ చదివిన జ్ఞానసంపన్నుడు. సాక్షాత్తూ సరస్వతీ స్వరూపుడు. సీతాన్వేషణ కార్యాన్ని నెరవేర్చగల సమర్థుడు' అని హనుమలోని విశిష్ట లక్షణాలను వివరించారు. అందుకే, సీతమ్మ జాడ కోసం వానరవీరులు నలుదిక్కులకు బయలుదేరిన వేళ తన అంగుళీయ కాన్ని హనుమకే అందచేశాడు. సమయపాలనలో మేటి. సీతాన్వేషణ కోసం జలధి లఘించేటప్పుడు మైనక పర్వతం తనపై కొంతసేపు విశ్రమించాలన్న కోరికను మృదువుగా తిరస్కరించాడు. లంకలో 'అమ్మ' జాడ కోసం ఆరాట పడుతూ కలయ తిరిగాడు తప్ప, లంకాపురి సౌందర్యాన్ని చూడడానికి క్షణం కూడా వృథా చేయలేదు. అవతారమూర్తిని గుండెలలో ప్రతిష్ఠించుకున్న పరమభాగవతోత్తముడు, జ్ఞానులలో అగ్రగణ్యుడు, సకల గుణనిధానుడు అయినా పెద్దల ముందు అతి వినయశీలి. అందుకే ***'ఒక్కడే ఏకాంగ వీరు దుర్విడి దైవమౌనా/యెక్కడా హనుమంతుని కెదురా లోకము'*** అనీ, ***'అన్నిటా నేరుపరి హనుమంతుడు/పిన్ననాడె రవినంటె పెద్ద హనుమంతుడు...'*** అని పదకవితా పితామహుడు అన్నమాచార్యులు శ్లాఘించారు. త్యాగయ్య (సంగీత సేవ), కబీరు (కవనసేవ), రామదాసు (కరసేవ) లాంటి మహా వాగ్గేయకారులు, కవులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడు.

యువతకు హనుమే ఆదర్శం

స్వామి (యజమాని) కార్యం కోసం శక్తియుక్తులు ధారపోయాలని, అహం దారిచేరనీయక సంకల్ప బలం, మనోనిశ్చయం కలిగి నిరంతరం శ్రమించాలన్నది హనుమ సందేశం. లక్ష్యసాధనకు పట్టుదల, శారీరక బలమే చాలదని. సమయానుకూలంగా తగ్గడం, నెగ్గడం, శక్తియుక్తులను ప్రదర్శించాలనేందుకు నిదర్శనగా నిలిచాడు. ఎదగాలనుకునేవారు, రామాయణంలో వివిధ సన్నివేశాలలో ఆయన



నడతను ఆదర్శంగా తీసుకోవాలని రామకృష్ణ పరమహంస, వివేకానంద లాంటి జిజ్ఞాసువులు హితవు పలికారు.'కార్య సఫలతకు అవసరమైన దీక్ష, ధైర్యం,వినయం, త్యాగం, ఆత్మవిశ్వాసం, అంకిత భావం, బుద్ధికుశలత ప్రధాన లక్షణాలు సంపూర్ణంగా గల హనుమ యువతకు ఆదర్శం. ఆయన స్ఫూర్తితో యువత జీవితాలను తీర్చిదిద్దుకోవాలి' అన్నారు స్వామి వివేకానంద. హనుమలో అవధూతకు తగిన లక్షణాలు పరిపూర్ణంగా ఉన్నాయన్నారు రామకృష్ణ పరమహంస. తులసీదాస్ వందల ఏండ్ల క్రితమే అందించిన 'హనుమాన్ చాలీసా' అశేష భక్తకోటికి పారాయణ గ్రంథమైంది. త్రికాలాలు ఆయన అధీనంలోనే ఉంటాయని విశ్వసించిన తులసీదాస్ అణువణున ఆయనను ఆవహింప చేసుకున్నారు.

ప్రభువుతో పాటు ప్రత్యేకంగా పూజలందుకునే అరుదైన 'బంటు'. అంజన్నంటే భక్తులకు కొండంత నమ్మిక. ఆయన పేరు విన్నంతనే భయం మటుమాయమై ధైర్యం ఆవహిస్తుందని, భూత ప్రేత పిశాచాదులు పలాయనం చిత్తగిస్తాయని, మనోభీష్టం నెరవేరుతుందని భక్తుల విశ్వాసం. ***'హనుమత్స దృశం దైవం నాస్తి నాస్త్యేవ భూతలే అనేనైన ప్రమాణేన జయసిద్ధికరం పరమ్'*** (హనుమంతునితో సమాన మైన దైవం భూతలంలో లేదు ఈ ప్రమాణం వల్లనే హనుమంత వ్రతం ఆచరించిన వారికి నిశ్చయంగా జయం కలుగుతుంది) అని శాస్త్ర వచనం.ఇక ఆంజనేయుడికి ఆసేతుశీతాచల పర్యంతం ఆయన ఆలయాలకు కొదువలేదు. తన ప్రభువు రామ చంద్రుడు ఊరిమధ్యలో కొలువుదీరితే హనుమన్న ఆలయాలు గ్రామ శివారుల్లో రక్షగా అన్నట్లు అత్యధికంగా కనిపిస్తుంటాయి.

ప్రాంతీయ అచారాలను బట్టి వివిధ తిథులలో హనుమజ్జయంతిని జరుపుకుంటారు. తెలుగువారు పరాశర సంహితను అనుసరిస్తూ వైశాఖ బహుళ దశమి నాడు నిర్వహించుకుంటారు. ద్వైత సంప్రదాయపరులకు హనుమజ్జయంతి ప్రధాన పండుగ. వారు ఆయనను 'ముఖ్య ప్రాణదేవుడు' సంభావిస్తారు. హనుమదుపాసకులు ఈ పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారు. హనుమజ్జయంతి నాడు సూర్యోదయం నుంచి ప్రత్యేక పూజాదికాలతో మందిరాలు పరిమళిస్తుంటాయి. తెల్లజిల్లేడు వేరుతో చేసిన హనుమ విగ్రహం ప్రశస్థమైనదని, దానిని ఆర్చించడం వల్ల శస్త్రశత్రుభయాలు ఉండవని చెబుతారు. జిల్లేడు పూలు, పారిజాతాలు, తమల పాకుల మాలను ఆయనకు అలంకరిస్తారు. హనుమత్ పూజతో సర్వదేవతా పూజఫలం కలుగుతుందని మైత్రేయునితో పరాశర మహర్షి చెప్పినట్లు ('సప్తకోటి మహామంత్రాః సిధ్యంత్యేవ, నసంశయం/ ఆరాధితే కపిశ్రేష్ఠే సమస్తా ఆదిదేవతాః') అని పరాశర సంహిత తెలుపుతోంది.

'వైశాఖ మాసి కృష్ణాయాం దశమ్యాం మందవాసరే పూర్వాభాద్ర ప్రభూతాయ మంగళమ్ శ్రీహనూమతే!!'



ఆఖరి ఎన్నికలు.. దే

కాంగ్రెస్ పార్టీ కథ కంచికి చేరిందా? హస్తం పార్టీకి ఇవే ఆఖరి ఎన్నికలు కానున్నాయా? అంటే, కాదని చెప్పడానికి అవసరమైన వాతావరణం కనిపించడం లేదు. నిజానికి, కాంగ్రెస్ ఇప్పటికే ఒకటికి రెండుసార్లు ఓటమిని చవి చూసింది. వరసగా 2014, 2019 ఎన్నికల్లో రెండు అంకెల సంఖ్యకే పార్టీ 'బలం' పరిమితమయింది. ఒకసారి సోనియా గాంధీ నాయకత్వంలో, మరోమారు రాహుల్ గాంధీ సారథ్యంలో శతాధిక సంవత్సరాల పార్టీ చారిత్రక ఓటమిని ఎదుర్కొంది. ఇప్పుడు, ముచ్చటగా మూడవసారి మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో అదే పునరావృతమైతే, కాంగ్రెస్ తిరిగి కోలుకోవడం కొంచెం కాదు, చాలా చాలా కష్టం. ఖర్గే పేరుకు అధ్యక్షుడు అయినా వాస్తవంలో హస్తం పార్టీ కర్త, కర్మ, క్రియ అన్నీ రాహుల్ గాంధీయేనన్నది తెలిసిన విషయమే.

బాధ్యతలు లేని అధికారాన్ని చెలాయించేందుకు అలవాటు పడిన రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ బతికి బట్ట కట్టడం కాదు కదా, ఐసీయూ నుంచి బయటకు రావడం కూడా జరిగే పని కాదని ఆ పార్టీ నాయకులే అంగీకరిస్తున్నారు. నిజం, ఈ ఎన్నికల్లో పాత ఫలితాలే పునరావృతం అయితే, మళ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్ కనుమరుగు కావడం ఖాయంగా కనిపిస్తోందని, ఇందులో రెండవ అభిప్రాయం లేదని కాంగ్రెస్ నేతలే వ్యక్తిగత సంభాషణల్లో అంగీకరిస్తున్నారు.

అసమర్ధ నాయకత్వం

కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత దయనీయ స్థితికి రాహుల్ గాంధీ అసమర్ధ నాయకత్వమే ప్రధాన కారణం. పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా దీనిని కాంగ్రెస్ నేతలు సహా అందరూ అంగీకరిస్తున్న నిజం. అందుకే

రాజనాల బాలకృష్ణ
సీనియర్ జర్నలిస్ట్

రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్‌లో పునరుజ్జీవనం కల్ల అనే అభిప్రాయం అంతటా నాటుకు పోయింది. తనను తాను నిరూపించుకునేందుకు రాహుల్ జోడో యాత్రలు చేసినా, ఇంకో యాత్ర చేసినా కనీసం కాంగ్రెస్ నాయకుల్లో అయినా ఆయన నాయకత్వం పట్ల విశ్వాసం కలగడం లేదు. అందుకే కాంగ్రెస్ నాయకులు ఎక్కడికక్కడ కొత్తదారులు వెతుక్కుంటున్నారు. ఏ దారి లేని వారు మాత్రమే కాంగ్రెస్‌లో మిగులుతున్నారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

రాహుల్ గాంధీలో నాయకత్వ లక్షణాలు లేవనే విషయం ఇప్పుడు కాదు, ఎప్పటినుంచో వినిపిస్తున్నదే. దేశ విదేశీ జర్నలిస్టులు మొదలు, రాజకీయ పండితులు, విశ్లేషకులు, ఆఖరికి జ్యోతిష్కులు సైతం రాహుల్‌కి ప్రధానమంత్రి అయ్యే అర్హత, యోగ్యతా రెండూ లేవని ఎప్పటినుంచో చెపుతూనే ఉన్నారు. అంతేకాదు, అసలు రాహుల్‌కే అలాంటి ఆశ, ఆకాంక్ష లేవని అయన సన్నిహితులు చెపుతుంటారు. రాజకీయ నాయకులు అందివచ్చిన అవకాశాలను సహజంగా వదులు కోరు. కానీ, రాజకీయాల్లో ఎదిగేందుకు అందివచ్చిన అవకాశాలను అనేకసార్లు రాహుల్ వదులుకున్నారు.

చారిత్రక తప్పిదం

రాజకీయ భవిష్యత్ నిర్మించుకునేందుకు 2004లో రాహుల్‌కు చక్కని అవకాశం వచ్చింది. ఆ సంవత్సరంలో ఏర్పడింది సంకీర్ణమే అయినా, ఇప్పటి ఇండీ కూటమి భాగస్వామ్య పక్షాల్లా కాకుండా కాంగ్రెస్ నాయకత్వాన్ని, యూపీఏ భాగస్వాములు చాలావరకు ఆమోదించారు. బయటి నుంచి మద్దతు ఇచ్చిన కమ్యూనిస్టులు కూడా కాంగ్రెస్ నాయకత్వంలోని సంకీర్ణానికి దన్నుగా నిలిచారు. అలాంటి సమయంలో, ప్రధాని కాకున్నా, మన్మోహన్ సింగ్ మంత్రి వర్గంలో రాహుల్ మంత్రి పదవిని తీసుకున్నా ఆయన రాజకీయ భవిష్యత్‌కు పునాదులు పడేవి. కారణాలు ఏవైనా ఆ చక్కటి అవకాశాన్ని ఆయన వదులుకున్నారు. ఒక విధంగా కమ్యూనిస్టులు చేసిన చారిత్రక తప్పిదం వంటిదే రాహుల్ చేశారు. కమ్యూనిస్టుల్లానే, 'ఇలా మిగిలేం' అనే స్థితికి చేరారు.

తాను గాంధీ-నెహ్రూ వారసుడిని కాబట్టి అధికారం దానంతట అదే నడుచుకుంటూ వస్తుందనే అతివిశ్వాసం లేదా అహంకారంతోనో, కాదంటే, అమాయకత్వంతోనో, ఆ అవకాశాన్ని చేజార్చుకున్నారు. అందుకు ఆయనకు ఉండే కారణాలు ఆయనకు ఉండవచ్చు. కానీ, మన్మోహన్ సింగ్ మంత్రి వర్గంలో మంత్రి పదవిని స్వీకరించక పోవడం రాహుల్ చేసిన తప్పిదమనే అభిప్రాయం బలంగానే వినిపించింది. ఎర్ర తివాచీ పరిచి ఆహ్వానించిన మన్మోహన్ సింగ్ మంత్రివర్గంలో చేరి ఉంటే, పార్టీలో, ఇంకా చెప్పాలంటే దేశ రాజకీయాలలో ప్రత్యామ్నాయ నేతగా నిలిచేందుకు కొంత అవకాశం ఉండేది. మంత్రివర్గంలో చేరకుండా సూపర్ ప్రైమ్ మినిస్టర్‌గా బాధ్యతలు లేని అపరిమిత అధికారాన్ని చెలాయించారు. మంత్రి మండలి ఆమోదించి, రాష్ట్రపతి సంతకం చేసిన ఆర్డినెన్స్‌ను విలేకరుల సమావేశంలో చించి పోగులు పెట్టారు.

అయినా ప్రధాని సహా ఏ ఒక్కరూ పెదవి విప్పలేదు. చిత్రం ఏమిటంటే ఇన్ని పరిణామాలు జరిగిపోయినా ఇప్పటికీ రాహుల్ అదే భ్రమల్లో ఉన్నారు. తనను పాలకుడిగా ఎన్నుకోవడం భారతీయుల విధ్యుక్తధర్మమని ఆయన నమ్మకం.

శానికా? హస్తానికా?

ఇవన్నీ రాహుల్ మీద హస్తం పార్టీ అంటే గిట్టని వారు చేస్తున్న విమర్శలు కావు. పార్టీలో కొనసాగుతున్న పాతతరం నాయకుల అంతరంగం కూడా అదే. ఈ ఎన్నికలలో హస్తం పార్టీ మళ్లీ ఐదు పదుల సీట్లకే పరిమితం అయితే, ఆపై పార్టీలో అగ్రనేతలయినా మిగులుతారా అన్నది అనుమానమేనని విశ్లేషకులు అంటున్నారు.

నిజానికి, ఇప్పటికే కాంగ్రెస్ చాలావరకు ఖాళీ అయింది. ముఖ్య నేతలనుకున్న వారిలో మూడొంతుల మందికి పైగా వెళ్లిపోయారు. ఇంకా వెళ్లిపోతూనే ఉన్నారు. ఇంచుమించు ప్రతిరోజు కాంగ్రెస్ నాయకుల ఫిరాయింపులు కొనసాగుతూనే ఉన్నాయి. చివరకు లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇచ్చిన అభ్యర్థులు కూడా టికెట్ వద్దని పక్కకు తప్పుకుంటున్నారు. మూడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ముందుగానే చేతులు ఎత్తేశారు. ఒక్కొక్కరిదీ ఒక్కొక్క కారణం అయినా మూడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పోటీలోనే లేదు.

ఒక లెక్క ప్రకారం 2014 నుంచి ఇప్పటి వరకు ఇంచుమించుగా 400 మందికి పైగా పార్టీ ముఖ్యనేతలు 'చేయి' వదలి వెళ్లిపోయారు. అందులో ఎక్కువ మంది బీజేపీలో చేరారు. వీరి సంఖ్య తక్కువేమీ కాదు. 11 మంది మాజీ ముఖ్యమంత్రులు, 177 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రజాప్రతినిధులు వారిలో ఉన్నారు. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు ఉన్నారు. తాజాగా చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన సీనియర్ నాయకురాలు రాధిక ఖేరా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అలాగే, కొద్ది రోజుల క్రితం ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన, అరవింద్ సింగ్ లౌవ్లీ, మరో నలుగురు సీనియర్ నాయకులు చేయి వదిలి కమలం గూటికి చేరారు. ఖేరా వంటి వారి ఆరోపణలు, పార్టీ వీడిన కారణాలు కాంగ్రెస్‌లో ఏర్పడిన ప్రమాదకర పరిస్థితికి అద్దం పడతాయి. తాను అయోధ్య వెళ్లినందుకు హింసించారని ఖేరా ఆరోపించారు.

కంచి యాత్ర

2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ సారథ్యంలో పార్టీ వరసగా రెండవ సారి ఘోర ఓటమి చెందిననాటి నుంచి కాంగ్రెస్ కథ కంచి యాత్ర మొదలైంది. ఓటమిని సవాలుగా తీసుకునేందుకు బదులుగా రాహుల్ గాంధీ కాడి వదిలేసారు. మరొకరు ముందుకు రాలేదు. రెండు సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఖాళీగా ఉండిపోయింది. సోనియా గాంధీ తాత్కాలిక అధ్యక్షురాలిగా కొనసాగినా, ఆమె వయసు, ఆరోగ్యం దృష్ట్యా క్రియాశీల పాత్రను పోషించలేక పోయారు. అదే సమయంలో జీ23 పేరున గులాం నబీ ఆజాద్, కపిల్ సిబాల్, ఆనంద శర్మ వంటి సీనియర్ నాయకులు తిరుగుబాటు బావుటా ఎగరేశారు. చాలా వరకు పార్టీని వీడి వెళ్లిపోయారు. మరోవంక రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి కాడి వదిలేయడంతో జ్యోతిరాదిత్య సింధియా, జితిన్ ప్రసాద, ఆర్పీఎన్ సింగ్, అనిల్ అంటోనీ, హార్దిక్ పటేల్, మిలింద్ దేవ్‌రా వంటి రాహుల్ బ్రిగేడ్‌గా ముద్ర వేసుకున్న యువ నాయకులు ఎవరి దారి వారు చూసుకున్నారు. ఈ చిట్టా చాలా పెద్దది. ఒకప్పుడు, కమ్యూనిస్టుల కంటే, మాజీ కమ్యూనిస్టులు ఎక్కువ అనే వ్యాఖ్య ఉండేది. ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి కూడా ఇంచుమించుగా అదే. కాంగ్రెస్ చేయి వదిలిన నాయకుల చిట్టాలో చెప్పిన పేర్లకంటే చెప్పవలసిన పేర్లు వందల్లో ఉంటాయి. తరతరాలుగా కాంగ్రెస్‌లో ఉన్న కుటుంబాలకు చెందిన నాయకులు సైతం పేగు బంధాన్ని తెంచుకుని మరీ వదిలిపోయారు. పోతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో అవే ఫలితాలు వస్తే, ప్రస్తుతం మిగిలిన ఆ సీనియర్ నాయకులు ఎవరి దారి వారు చూసుకోవడం ఖాయం.

ఎందుకు ఇలా జరిగింది?

ఇలా ఎందుకు జరిగింది? రాజకీయాల్లో, ముఖ్యంగా మన రాజకీయాల్లో పార్టీలు మారడం కొత్త కాదు. ముఖ్యంగా, ఎన్నికల సమయంలో, (అది అభిలషణీయం అయినా కాకున్నా) పార్టీ ఫిరాయింపులు సర్వసాధారణం. ప్రజలు కూడా అందుకు అలవాటు పడిపోయారు. అలాంటి వారిని గెలిపించడం ద్వారా ప్రజలు ఆమోదం తెలుపుతున్నారు. అయితే, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో సంభవిస్తున్న పరిణామాలు, సాధారణ ఫిరాయింపులుగా భావించలేము. కురువృద్ధ కాంగ్రెస్ పార్టీ కథ కంచికి చేరింది. అందుకు కర్ణుడి చావుకు ఉన్నన్ని కారణాలు ఉన్నా, అసలు కారణం మాత్రం, బాధ్యతలు లేని అధికారం కోసం అర్రులు చాస్తున్న పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రధాన కారణంగా కనిపిస్తారు. అలాగే, నాయకత్వ అసమర్థతతో పాటుగా, సైద్ధాంతిక భావదారిద్ర్యం (Ideological banktuptcy) కూడా కాంగ్రెస్ పార్టీ చరిత్రను ఆఖరి అంకం వైపునకే శరవేగంగా నడిపిస్తున్నది.

ప్రజాస్వామ్యం గురించి, రాజ్యాంగ పరిరక్షణ గురించి, రాజ్యాంగ నిర్మాతల స్ఫూర్తి గురించి పదే పదే నరేంద్ర మోదీకి పాఠాలు చెప్పడానికి సాహసం చేసే రాహుల్ ఇప్పటికీ కుటుంబ రాజకీయాలనే నమ్ముకున్న మాట నిజం. వారసత్వమే తన బలమని ఆయన విశ్వాసం. ఇదిగో నా కుమారుడిని మీకు అప్పగిస్తున్నాను అంటూ సోనియా రాయబరేలీ ఓటర్లను ఎమోషనల్ బ్లాక్‌మెయిల్‌కు గురి చేయడమే ఇందుకు తాజా ఉదాహరణ. వయనాడ్ ఓటమిని ఊహించి రాహుల్ రాయబరేలీ వచ్చారు. మరి ఆ తల్లి కోరినట్టు ఈ నాయకుడిని ఉత్తరాది ఓటర్లు అక్కున చేర్చుకుంటారా?

నరేంద్ర మోదీ మరొకసారి ఎన్నికైతే దేశానికి ఇవే చివరి ఎన్నికలంటూ ప్రచారంలో ఊదరగొడుతున్నది కాంగ్రెస్. దానికి ఒక్క రుజువు కూడా లేదు. కానీ రాహుల్ నాయకత్వంలో మరొకసారి ఎన్నికలకు వెళుతున్న కాంగ్రెస్‌కు నిజంగానే ఇవి చివరి ఎన్నికలయ్యే ప్రమాదం మాత్రం చాలా ఉంది. ★



370 అధికరణం రద్దు తర్వాత కశ్మీర్‌లో శాంతియుత వాతావరణంలో జరిగిన పోలింగ్ గత కొన్ని దశాబ్దాలుగా అక్కడ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తపిస్తూ ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన ఎంతోమందికి నివాళి వంటిది. దశాబ్దాల తర్వాత మొట్టమొదటిసారి ఎన్నికలు బహిష్కరించాలన్న పిలుపులు వినపడలేదు. ప్రజలు తాము ఓటు వేశామంటూ వేళ్లు ఆనందంగా చూపించడం వెనుక ఈ బహిష్కరణ పిలుపుల 'భయం' లేకపోవడమే కారణం! ఏ స్టేషన్‌లోను 'జీరో' పోలింగ్ నమోదు కాకపోవడం స్పష్టమైన మార్పునకు సంకేతం. శ్రీనగర్ పరిధిలోని 2135 పోలింగ్ స్టేషన్లలో గతంలో మాదిరిగా కాకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

2019, ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జమ్ము-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఇచ్చే 370 అధికరణాన్ని రద్దుచేసిన తర్వాత జరిగిన ఎన్నికలు కావడంతో సహజంగానే ప్రాధాన్యం ఏర్పడింది. ఉగ్ర బెడద లేకపోవడంతో అభివృద్ధి, స్థానిక సమస్యలు ప్రచారంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. స్వయం పాలన, స్వేచ్ఛ, చర్చలు వంటి అంశాలు అసలు ప్రస్తావనకే రాకపోవడం జమ్ము-కశ్మీర్‌లో వచ్చిన మార్పును స్పష్టం చేస్తున్నది.

కమలం లేని కశ్మీర్

జమ్ము-కశ్మీర్‌లో మొత్తం ఐదు లోక్‌సభ స్థానాలుండగా, రెండు జమ్ములో (ఉధంపూర్, జమ్ము) మిగిలిన మూడు కశ్మీర్‌లో ఉన్నాయి. జమ్ములోని స్థానాలకు తొలి రెండు దశల్లో పోలింగ్ జరిగింది. బీజేపీ అభ్యర్థులుగా కేంద్రమంత్రి జితేంద్రసింగ్ (ఉధంపూర్), ప్రస్తుత ఎంపీ జుగల్ కిషోర్‌శర్మ (జమ్ము) రంగంలో నిలిచారు. ఉధంపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా లాల్‌సింగ్ చౌదరి, జమ్ము నుంచి ఇదే పార్టీ తరపున రామన్‌భల్లా నిలిచారు. ఈ స్థానాల్లో ఎప్పుడూ పోలింగ్ ప్రశాంతమే. కశ్మీర్‌లోయ మాత్రమే సమస్యాత్మకం! ఏప్రిల్ 19న ఉధంపూర్ (68.27%), ఏప్రిల్ 26న జమ్ము (72.22%), మే 13న శ్రీనగర్ (38.49%) ఎన్నికలు జరగ్గా బారాముల్లాలో మే 20న, అనంత్‌నాగ్ రాజౌరీలో మే 25న పోలింగ్ జరిగింది.

శ్రీనగర్‌లో స్పష్టమైన మార్పు

శ్రీనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 17.48 లక్షలు. మొత్తం ఏడుదశల ఎన్నికల్లో నాల్గవ దశలో మే 13న జరిగిన పోలింగ్‌లో 1996లో నమోదైన అత్యధిక పోలింగ్ 40.94% తర్వాత అధిక పోలింగ్ అంటే 38% నమోదైంది! ఒకప్పుడు మిలిటెన్సీతో నలిగిపోయిన ఈ నియోజక వర్గంలో, ఉగ్రవాదుల భయంతో ఓటేసేందుకు ఎవ్వరూ ముందుకు వచ్చేవారు కాదు. కానీ ఈసారి నిర్భయంగా ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనడంతో శ్రీనగర్‌లో శాంతి సుస్థిరతలు నెలకొన్నాయన్న సత్యం ప్రపంచానికి వెల్లడైంది. ఇదిలావుండగా ఈ స్థానం నుంచి నేషనల్ కాన్ఫరెన్స్ తరపున అగా సయ్యద్ రుహనుల్లా మెహదీ, పీడీపీ తరపున వహీద్ పర్రా, అప్నీ పార్టీకి చెందిన అష్రాఫ్ మీర్ పోటీపడ్డారు. విచిత్రమేమంటే నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీలు 370, 35ఎ అధికరణాల రద్దును వ్యతిరేకిస్తున్నాయి. ఇక అల్తాఫ్ బుఖారీ నేతృత్వంలోని జేకే అప్నీ పార్టీ (ఏపీ) తరపున పోటీ పడిన మాజీ మంత్రి మహమ్మద్ అష్రాఫ్ మీర్‌కు సజ్జద్ లోనీ నేతృత్వంలోని జేకే పీపుల్స్ కాన్ఫరెన్స్ మద్దతు పలికింది. అప్నీ పార్టీకి బీజేపీ మద్దతిస్తోంది. ఈ పార్లమెంట్ నియోజక వర్గంలో శ్రీనగర్, గందేర్బల్, పుల్వామా, బుద్గామ్, సోఫియాన్ జిల్లాల్లోని కొన్ని భాగాలు ఉన్నాయి. పుల్వామా, షోఫియాన్, గందేర్బల్ ప్రాంతాల్లో ఎప్పుడూ ఉగ్రవాదుల బెడద ఉండేది. ఓటుహక్కు వినియోగించుకోవాలంటే ప్రాణాన్ని పణంగా పెట్టి రావడమేనన్న పరిస్థితులు నెలకొనేవి. కానీ నేడు ఆ పరిస్థితి మారిపోయింది. ఉగ్రవాదుల పదఘట్టనల మధ్య అల్లాడిన పుల్వామాలో 39.25%, షోపియాన్ జిల్లాలో 40.25% మార్కును పోలింగ్ దాటడం ఈసారి విశేషం. శ్రీనగర్ పాతబస్తీతో పాటు జిల్లాలోని బుద్గామ్, గందేర్బల్, పుల్వామా, షోపియాన్ ప్రాంతాలు గత కొన్ని దశాబ్దాలుగా తీవ్ర ఉద్రిక్తపరిస్థితలకు నెలవుగా ఉండేవి. ఫలితంగా అతి తక్కువ ఓటింగ్ నమోదవుతూ వచ్చింది. అయితే 1996 ఎన్నికలు మాత్రం ఇందుకు మినహాయింపు. ఇక 1991లో కశ్మీర్ లోయలో అల్లర్ల కారణంగా ఎన్నికలు జరగలేదు. మిగిలిన ఎన్నికల విషయానికి వస్తే 2019లో 14.43%, 2014లో 25.86%, 2009లో 25.55%, 2004లో 18.57%, 1999లో 11.93%, 1998లో 30.06% ఓటింగ్ నమోదైంది.

బరిలో ప్రాంతీయపార్టీలు

ప్రాంతీయ పార్టీలైన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ), ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ), మాజీ సీనియర్ కాంగ్రెస్ నేత గులాంనబీ ఆజాద్ నేతృత్వంలోని డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ (డీపీఏపీ), అల్తాఫ్ బుఖారీ నాయకత్వంలోని జేకే అప్నీ పార్టీ కశ్మీర్‌లోని మూడు స్థానాల్లో తలపడ్డాయి. మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా బారాముల్లా నుంచి రంగంలో ఉండగా పీడీపీ అభ్యర్థి ఫయాజ్ మీర్ ప్రత్యర్థిగా పోటీలో ఉన్నారు. అదేవిధంగా అనంతనాగ్-రాజౌరీ లోక్‌సభ స్థానానికి పీడీపీ తరపున మాజీ ముఖ్య మంత్రి మెహబూబా ముఫ్తీ, ఎన్‌సీ తరపున మియాల్ అల్తాఫ్, అప్నీ పార్టీ నుంచి జాఫర్ ఇక్బాల్ మన్హాస్ పోటీ పడుతున్నారు. ఇక్కడ అప్నీ పార్టీకి బీజేపీ

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్



ఎన్నికల దృశ్యం

మద్దతిస్తున్నది. ఎన్‌సీ, పీడీపీ, ఇండియా కూటమి మధ్య కుదిరిన అంగీకారం మేరకు జమ్ములోని రెండు స్థానాల్లో కూటమి అభ్యర్థులకు ఎన్‌సీ, పీడీపీ మద్దతునిచ్చాయి. అయితే కశ్మీర్‌లోని మూడు స్థానాలకు ఎవరికి వారు పోటీలో నిలవాలని నిర్ణయించడంతో ఎన్‌సీ, పీడీపీ అభ్యర్థులను రంగంలో నిలిపాయి.

రంగంలోకి దిగని బీజేపీ

విశేషమేమంటే భారతీయ జనతా పార్టీ లోయలోని మూడు లోక్‌సభ స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. గడచిన మూడు దశాబ్దాల్లో ప్రతిసారీ బీజేపీ శ్రీనగర్, బారాముల్లా, అనంతనాగ్ స్థానాల్లో అభ్యర్థులను నిలబెడుతూ వచ్చింది. ఈ ఏడాది చివరల్లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలకు తగిన రీతిలో బలోపేతమయ్యే లక్ష్యంతో కశ్మీర్‌లో ప్రస్తుతం బీజేపీ పోటీ చేయడం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవారు లేకపోలేదు. 2018 నుంచి జమ్ము-కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ పాలనలో కొనసాగుతోంది. గత మార్చిలో ప్రధాని శ్రీనగర్‌లో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించడంతో బీజేపీ ఎన్నికలకు సిద్ధమవుతున్నదని అంతా భావించారు. కానీ అటువంటిదేమీ లేదని కొద్ది వారాల తర్వాత స్పష్టమైంది. ఏప్రిల్ 16న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శ్రీనగర్‌లో ర్యాలీ నిర్వహించినప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో కశ్మీర్ నుంచి తమ పార్టీ పోటీచేయబోవడంలేదని రాష్ట్రంలో 'కమలవికాసానికి' ఇప్పుడే తొందరలేదని వెల్లడించారు. జమ్ము-కశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా, విస్తృత వ్యూహాత్మక లక్ష్యం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పడం గమనార్హం. 2019 సాధారణ ఎన్నికల్లో బీజేపీ జమ్ము-కశ్మీర్‌లోని అన్ని స్థానాలకు పోటీచేయగా, జమ్ము, లద్దాఖ్ స్థానాలను గెలుచుకుంది. కశ్మీర్ లోయలో మూడు స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. బారాముల్లా, అనంతనాగ్‌లు ముస్లిం మెజారిటీ స్థానాలైనప్పటికీ, అనంత్ నాగ్-రాజౌరీ స్థానంలో బీజేపీకి కొంతమేర అవకాశాలున్నాయి. అయితే ఇక్కడ బీజేపీ అప్నీ పార్టీకి మద్దతిస్తోంది. పూర్వ అనంతనాగ్ స్థానంగా ఉన్న ఇందులో పూంచ్, రాజౌరీలనుంచి కొన్ని ప్రాంతాలను కలవడంతో ఇప్పుడు దీన్ని అనంతనాగ్-రాజౌరీ స్థానంగా పిలుస్తున్నారు. ఇదే ప్రాంతంలోని పహారీ తెగలకు బీజేపీ రిజర్వేషన్లు ప్రకటించింది. ఈ లోక్‌సభ స్థానంలో వీరి సంఖ్య గణనీయంగా ఉంది. అయితే తగినంత మద్దతు పొందటం ఇప్పుడే సాధ్యం కాదన్న ఉద్దేశంతో బీజేపీ ఇక్కడ రంగంలోకి దిగడంలేదని భావించాలి.

మిలిటెన్సీకి ముందు ముమ్మర పోలింగ్

1984లో జమ్ము-కశ్మీర్‌లో ఉగ్రవాద బెడద ప్రారంభం కాకముందు అనంతనాగ్, బారాముల్లా, శ్రీనగర్‌లలో వరుసగా 70%, 61%, 73% పోలింగ్ నమోదయింది. 1989 నుంచి రాష్ట్రంలో ఉగ్రవాద బెడద మొదలైంది. తర్వాత మిలిటెంట్ల హెచ్చరికలతో క్రమంగా పోలయిన ఓట్ల శాతం తగ్గుతూ రావడం చరిత్ర. అయితే జమ్ము, కశ్మీర్‌లతో పోల్చినప్పుడు లద్దాఖ్‌లోనే ఎక్కువ పోలింగ్ నమోదయ్యేది. మిగిలిన రెండు ప్రాంతాలతో పోలిస్తే లద్దాఖ్‌లో శాంతి సుస్థిరతలు అధికం కావడం కూడా ఈ పోలింగ్ వ్యత్యాసానికి ప్రధాన కారణం.

లద్దాక్ కూటమిలో కుంపటి!

దేశంలోనే భౌగోళికంగా అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గమిది. లద్దాక్‌లో రెండు జిల్లాలున్నాయి. ఒకటి లెహ్, రెండవది కార్గిల్. లెహ్‌లో బౌద్ధుల జనాభా అధికం. కార్గిల్ జిల్లాలో ముస్లింలు మెజారిటీ. లద్దాఖ్ నియోజవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 1,84,000 కాగా, ముస్లిం మెజారిటీ కార్గిల్ జిల్లాలో 95,925, లెహ్ జిల్లాలో 88,877 మంది ఓటర్లున్నారు. ఈ రెండు జిల్లాల ప్రజల సంస్కృతీ సంప్రదాయాలు భిన్నం కనుక, వీటిని వేర్వేరు లోక్‌సభ స్థానాలుగా విడగొట్టాలన్న డిమాండ్ ప్రస్తుతం బలంగా ఉంది. జమ్ము- కశ్మీర్‌నుంచి విడగొట్టిన తర్వాత కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న ఇక్కడ జరిగే తొలి ఎన్నికలివి! గత రెండు ఎన్నికల్లో ఈ సీటును కైవసం చేసుకున్న బీజేపీ ఈసారి అడ్వకేట్ తాషి గ్యాల్సన్ (57)ను రంగంలో నిలిపింది. ఈయన లద్దాక్ ఆటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్/ చైర్మన్‌గా ఉన్నారు. ఇక కాంగ్రెస్ జామ్యాంగ్ సెరింగ్ నంగ్యాల్‌ను బరిలోకి దింపింది. ప్రస్తుతం బీజేపీ ఎం.పి.గా ఉన్న జామ్యాంగ్ సెరింగ్ నంగ్యాల్ తనకు పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడం సహజంగానే తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. లెహ్ బౌద్ధుల్లో జామ్యాంగ్ సెరింగ్ నంగ్యాల్ పట్ల ఉన్న వ్యతిరేకత కూడా బీజేపీ తాషి గ్యాల్సన్‌ను నిలబెట్టడానికి కారణం. ఒక లాయర్‌గా ఈయన బౌద్ధులను మాత్రమే కాదు, కార్గిల్ జిల్లాలోని ముస్లింలను కలుపుకొని పోగలడన్న నమ్మకంతో పార్టీ ఈయనకు టిక్కెట్ ఇచ్చింది.

కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్ (కేడీఏ-ఇది నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన కార్గిల్ శాఖ)కు చెందిన హాజీ అనీఫా జాన్ ఇండిపెండెంట్‌గా రంగంలో ఉన్నారు. ఈయన నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన కార్గిల్ జిల్లా అధ్యక్షుడు కూడా! ప్రస్తుతం ఐ.ఎన్.డి.ఐ.ఎ. కూటమితో కుదిరిన ఒప్పందం మేరకు లద్దాక్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి జామ్యాంగ్ సెరింగ్ నంగ్యాల్‌కు మద్దతిస్తోంది. ఇందుకు నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన కార్గిల్

విభాగంలో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. సెరింగ్‌కు మద్దతివ్వాలని వత్తిడి చేస్తున్నారని ఆరోపిస్తూ మే6న ఈ కౌన్సిల్‌కు చెందిన అగ్రనాయకులు రాజీనామాలు సమర్పించారు. పార్టీ నాయకుడు ఖొమర్ అలీ అఖూన్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లాకు ఒక లేఖ రాస్తూ కౌన్సిల్ చీఫ్‌గా ఉన్న హాజీ అనీఫా జాన్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారని స్పష్టం చేసిన మేరకు ఆయన ప్రస్తుతం ఇండిపెండెంట్‌గా రంగంలో ఉన్నారు. లద్దాక్ స్థానాన్ని ఆరుసార్లు కైవసం చేసుకున్న చరిత్ర కాంగ్రెస్‌ది! కానీ ఇప్పుడు నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన హాజీ అనీఫా జాన్ పోటీలో ఉండటం గ్రాండ్ ఓల్డ్‌పార్టీకి మింగుడు పడటంలేదు.

లద్దాక్ వాసుల డిమాండ్లు

2019 ఆగస్టు నెలలో జమ్ము-కశ్మీర్ రాష్ట్రాన్ని విడగొట్టినప్పుడు జమ్ము, కశ్మీర్, లద్దాఖ్‌లను కేంద్ర పాలిత ప్రాంతాలుగా కేంద్రం ప్రకటించిన తర్వాతి కాలంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో లద్దాక్ వాసులు తమకు ప్రత్యేక రాష్ట్ర గుర్తింపు కావాలని, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలును అమలు పరచాలని, ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేయాలని, రెండు లోక్‌సభ స్థానాలుగా విడగొట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక ప్రాంతంలోని ప్రజల సాంస్కృతిక, స్థానిక గుర్తింపునకు భద్రత కల్పించే రీతిలో అటానమస్ కౌన్సిల్స్ ఏర్పాటు చేయవచ్చునని రాజ్యాంగంలోని 244వ అధికరణకు చెందిన ఆరవ షెడ్యూలు పేర్కొంటున్నది.

ప్రస్తుతం లద్దాక్‌లో రెండు స్వతంత్ర పాలక మండళ్లు పనిచేస్తున్నాయి. మొదటిది లెహ్‌లో 1995 నుంచి, రెండవది 2003 నుంచి కార్గిల్‌లో పని చేస్తున్నాయి. అయితే ఇవి 1995లో రూపొందించిన చట్టం ద్వారా ఏర్పాటయ్యాయి తప్ప రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలు కింద కాదు! ఇదిలావుండగా 2019లో లద్దాక్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత కేంద్రం ఇక్కడ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించింది. వీటిని వేగంగా అమలు చేయడానికి సంకల్పించింది కూడా. అయితే ఈ ప్రాంతంలో పేరెన్నిక గన్న విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, ఇక్కడి అభివృద్ధి పనులను వ్యతిరేకిస్తూ 21రోజుల పాటు నిరాహారదీక్ష చేశారు.

ఈ అభివృద్ధి పనుల వల్ల పర్యావరణం దెబ్బ తింటుందన్నది ఆయన వాదన! ఈయనకు సామాజిక-రాజకీయ సంస్థలైన ఎపెక్స్ బాడీ (లెహ్), కార్గిల్ డెమోక్రటిక్ అసోసియేషన్ (కేడీఏ)లు మద్దతిచ్చాయి. సంస్కృతీ సంప్రదాయాల్లో పూర్తి భిన్నంగా ఉన్న రెండు జిల్లాల(కార్గిల్, లెహ్)కు చెందిన ఓటర్లు ఈసారి ఎవరికి పట్టం కడతారన్నది జూన్ 4న తేలుతుంది.



మరో కీలక పరిణామం

పాక్ అనుకూల మత సంస్థ జమాత్-ఎ-ఇస్లామీ నాయకుడు గులాం ఖాదిర్ వని మే 15న ఒక ప్రకటన చేస్తూ తమపై నిషేధం ఎత్తేస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీచేస్తుందని ప్రకటించడం తాజా పరిణామం. 'మజ్లిస్-ఎ-సౌరా' (అత్యున్నత నిర్ణాయక మండలి)తో చర్చలు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. ఈ దిశగా కేంద్రంతో చర్చలు జరుపుతున్నట్టు కూడా పేర్కొన్నాడు. పుల్వామా దాడి జరిగిన రెండు వారాల తర్వాత ఫిబ్రవరి 28, 2019న కేంద్రం ఈ సంస్థపై నిషేధం విధించింది. ఐక్యరాజ్య సమితి తీర్మానానికి అనుగుణంగా కశ్మీర్ సమస్యను పరిష్కరించాలని ఈ సంస్థ వాదించేది.

విచిత్రమే మంటే 1987 వరకు ఈ సంస్థ జమ్ము- కశ్మీర్‌లో ఎన్నికల్లో పాల్గొన్నది. 1972లో అత్యధికంగా 5 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. 1987లో ఈ సంస్థతో పాటు మరికొన్ని సంస్థలు కలిసి ముస్లిం ముత్తహిదా మహాస్ (ముస్లిం యునైటెడ్ ఫ్రంట్)గా ఏర్పడి పోటీ చేశాయి. అయితే అప్పటి నేషనల్ కాన్ఫరెన్స్, కేంద్రంలో కాంగ్రెస్ ఉమ్మడిగా రిగ్గింగ్‌కు పాల్పడి తమ విజయావకాశాలు దెబ్బతీశాయని అప్పట్లో ఫ్రంట్ ఆరోపించింది. తర్వాతి కాలంలో ఈ ఫ్రంట్‌కు చెందిన యువకులు ఉగ్రవాదులుగా మారారు.

ప్రస్తుతం బీజేపీ మద్దతున్న జమ్ము-కశ్మీర్ అప్నీ పార్టీ అధ్యక్షుడు అల్తాఫ్ బుఖారీ జమాత్ నాయకులతో జరిపిన చర్చల ఫలితమే ఈ ప్రకటన అన్న వార్తలు వస్తున్నాయి. సరిగ్గా ఇదే తరుణంలో అమిత్ షా అంత బిజీ షెడ్యూల్‌లో కూడా శ్రీనగర్‌లో రెండురోజుల పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది! అయితే జమాతే-ఎ- ఇస్లామీ కోరుతున్నట్టు నిషేధం ఎత్తివేత అంత తొందరగా సాధ్యపడకపోవచ్చు! ★

కొంచెం నీరు.. కొంచెం నిప్పులా మణిపూర్

మణిపూర్‌లో ఇప్పుడిప్పుడే ఏర్పడుతున్న ప్రశాంత పరిస్థితులను భగ్నం చేసేందుకు పదే పదే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా, స్థానికేతరులను గుర్తించి తిరిగి పంపించే ప్రయత్నాలు తీవ్రతరం కావడం నిన్నటివరకూ ఆడింది ఆట, పాడింది పాటగా సాగించుకున్న చట్ట వ్యతిరేక శక్తులకు చెక్ పడింది. అయినప్పటికీ వారు తమ ప్రయత్నాలు ఆపలేదని మే 18వ తేదీ అర్ధరాత్రి జరిగిన సంఘటనతో అవగతమవుతుంది.

మీరా పైబీలుగా పిలిచే మెయితీ గ్రామాలలోని నిరాయుధులైన మహిళా వాలెంటీర్లను కూకీ తీవ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నట్టు అస్సాం రైఫిల్స్‌కు సమాచారం అందడంతో వారు అప్రమత్తం అయ్యారు. ఘటన దిగువ కొండ ప్రాంతమైన బిష్ణుపూర్ జిల్లాలోని ఉయోక్ గ్రామానికి సంబంధించింది. కొండ ప్రాంతంలో మే 18వ తేదీ రాత్రి తీవ్రవాదుల కదలికలను అస్సాం రైఫిల్స్ బృందం పసిగట్టింది. మెయితీ మహిళా వాలెంటీర్లను లక్ష్యంగా చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో బఫర్ జోన్ సమీపానికి తీవ్రవాదులు రావడంతో పరిస్థితి తీవ్రమైంది.. రాత్రి సుమారు 10.30 గంటల ప్రాంతంలో భారీగా ఆయుధాలతో వచ్చిన తీవ్రవాదులు మహిళా బృందంపై దాడి ప్రారంభించారు.

దీనికి తక్షణమే అస్సాం రైఫిల్స్ తమ దళాలను, 81 ఎంఎం మోర్టార్లు సహా అత్యాధునిక ఆయుధాలను మోహరించి ప్రతిస్పందించింది. తీవ్ర వాదులు, అస్సాం రైఫిల్స్ మధ్య తుపాకులతో పోరు అర్ధరాత్రి ఒంటిగంట వరకూ సాగింది. భద్రతా దళాల నుంచి తీవ్ర ప్రతిదాడిని ఎదుర్కోవడంతో తీవ్రవాదులు అక్కడి నుంచి పారిపోయారు. ఫలితంగా, అస్సాం రైఫిల్స్ ఆ ప్రమాదకర ప్రాంతం నుంచి 75మంది మహిళా వాలెంటీర్లను సురక్షితంగా కాపాడారు. మణిపూర్‌లో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించి, శాంతి భద్రతలను కాపాడడానికి తాము కట్టుబడి ఉన్నామని అస్సాం రైఫిల్స్ పునరుద్ఘాటించింది. 'భారతీయ సైన్యం– అస్సాం రైఫిల్స్ మణిపూర్‌లో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించి, శాంతి భద్రతలను కాపాడడానికి కట్టుబడి ఉన్నామని' అధికార ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

మూతపడ్డ ఇంఫాల్ మార్కెట్టు

సమాంతరంగా చోటు చేసుకున్న ఒక పరిణామంలో, ఖ్వైరంబంద్ బజార్‌లో బజార్ షాప్ యజమానుల సమాజం 24 గంటల బంద్‌ను ప్రకటించడంతో ఇంఫాల్ స్తంభించింది. ఈ చర్య క్షీణిస్తున్న శాంతి భద్రతల పట్ల ఆందోళనలను పట్టి చూపడమే కాకుండా, కూకీ–జో, మెయితీ తెగల మధ్య కొనసాగుతున్న సంఘర్షణను మరింత సంక్లిష్టం చేస్తోంది. మే 13 అర్ధరాత్రి నుంచి మరునాడు అర్ధరాత్రి వరకూ జరిగిన బంద్ వ్యాపార కార్యకలాపాలను నిర్వీర్యం చేయడమే కాకుండా, ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. రాష్ట్రం మొత్తానికీ సరఫరా కేంద్రం కావడంతో రద్దీగా ఉండే కొన్ని ప్రాంతాలలో నిశ్శబ్దం ఆవరించింది. ఉదయంపూట కళకళలాడే పౌనా బజార్ మసీద్ రోడ్డు కూడా నిర్మానుష్యమైంది. వీటితో పాటు పలు మార్కెట్లు మూతపడ్డాయి.

ఈ ప్రాంతంలో పెరుగుతున్న సమస్యల కారణంగానే బంద్ జరిగినట్టు తెలుస్తోంది. చిన్న, భారీ దుకాణాల యాజమాన్యాలతో కూడిన బజార్ దుకాణాల యాజమాన్య సమాజం ఇటీవల జరిగిన హింసాత్మక ఘటనలకు స్పందనగా ఈ చర్యను చేపట్టాలని నిర్ణయించారు. ముఖ్యంగా, తంగల్ బజార్‌కు చెందిన వారిని రాత్రిపూట దాడి చేయడంతో, ఆ ప్రాంత ప్రజలలో అశాంతి, భయం నెలకొన్నాయి. ఈ దాడులకు ప్రతిస్పందనగా, మే 13వ తేదీన మణిపూర్ పోలీసులు చెప్పుకోదగిన సంఖ్యలో అరెస్టులు చేశారు. ఐదుగురు మైనర్లు సహా ఏడుగురు వ్యక్తులను ఈ రాత్రి దాడులలో జోక్యం కారణంగా అదుపులోకి తీసుకున్నారు. సిసిటివి ఫుటేజ్ ద్వారా వీరిని గుర్తించారు.

పోలీసులు తక్షణమే స్పందించినప్పటికీ, ఉద్రిక్తతలు తీవ్రంగానే ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఖుముఖ్చమ్ జాయ్ కిషన్ ఇటువంటి ఘటనలకు పాల్పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆ ప్రాంతంలో నెలకొన్న అశాంతిని తొలగించి, వ్యాపార వర్గంలో భద్రతా భావాన్ని పునరుద్ధరించాలన్నది ఆయన లక్ష్యం. కొనసాగుతున్న తెగల మధ్య ఘర్షణ నేపథ్యంలో జరిగిన ఈ బంద్, ప్రజలలో నెలకొన్న భయాన్ని పట్టి చూపుతోంది. వ్యాపార లావాదేవీలు నిర్వీర్యం కావడం అన్నది స్థానిక ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయడమే కాదు, మణిపూర్‌లో క్షీణిస్తున్న శాంతిభద్రతలకు అద్దం పడుతుంది. ఇటీవల జరిగిన ఘటనలు రాష్ట్ర స్థిరత్వం, విధించిన భద్రతాచర్యల సామర్థ్యాన్ని గురించి ఆందోళనను కలిగిస్తున్నాయి.

పెరుగుతున్న హింస, ఉద్రిక్తతలతో మణిపూర్ తలపడుతుండగా, అస్సాం రైఫిల్స్ మీరా పెయిబీలను కాపాడడం అన్నది ఆశాకిరణంలా కనిపిస్తుంది. ఈ అస్థిర పరిస్థితులను దాటుకొని, గత ఏడాదిగా తమ జీవితాలను స్తంభింప చేస్తున్న సంఘర్షణను ప్రజా నాయకులు అంతం చేయాలని మణిపూర్ ప్రజలు కోరుకుంటున్నారు.

– ఆర్గనైజర్ నుంచి

ప్రముఖ రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ సహస్ర చంద్రోదయ దర్శనాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని సాంస్కృతిక సంస్థ కిన్నెర ఆర్ట్స్ థియేటర్ జూన్ 6వ తేదీన డాక్టర్ వాసా ప్రభావతి స్మారక జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేస్తుంది. ఆ సందర్భంగా ఆయన జీవితం, సాహితీ ప్రస్థానంపై 'జాగృతి' ప్రత్యేక వ్యాసం.

విశిష్ట రచయిత జాతీయవాద ప్రవక్త

ప్రకాశం జిల్లాలోని సముద్రతీర గ్రామం ఆకులు అల్లూరు గ్రామంలో డిసెంబర్ 23, 1940లో మాతామహుల ఇంట ముదిగొండ శివప్రసాద్ జన్మించారు. వారి పితామహుల స్వస్థలం గుంటూరు జిల్లా తాడికొండ. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం అక్కడే జరిగింది. ఒంగోలు, విశాఖ, హైదరాబాదులలో ఉన్నత విద్య అభ్యసించాను. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి 'ఆధునికాంధ్ర కవిత్వంపై వివిధ ఉద్యమాల ప్రభావం' అనే అంశంపై పీహెచ్‌డీ పట్టభద్రులై అక్కడి తెలుగు శాఖలో మూడు దశాబ్దాలకు పైగా సేవలు అందించారు. ఆ తర్వాత సీనియర్ ఫెలోషిప్ సిద్ధాంత గ్రంథం "కాకతీయ కళాదర్శనం" ప్రచురించారు. ఆయన పర్యవేక్షణలో 30 మంది పరిశోధకులు డాక్టరేట్ పట్టాలు పొందారు. ఆయన రచనలపై వివిధ విశ్వవిద్యాలయాలల్లో డాక్టరేట్లు పొందారు.

అధ్యాపకత్వంతో పాటు రచన ఆయన ప్రధాన వ్యాసంగం.రచనా వ్యాసంగానికి 1960లో శ్రీకారం చుట్టిన తనపై సనాతన ధర్మ సభ నాయకుడు. నవలారచయిత, పత్రికా సంపాదకుడైన తండ్రిగారు ముదిగొండ మల్లికార్జునరావు ,కె.ఎం.మున్షీ ('జై సోమనాథ్' చారిత్రక నవల రచయిత) విశ్వనాథ, నోరి నరసింహ శాస్త్రి, బాపిరాజు ప్రభావం ఉందని, వారి రచనలు చదివి రచనా శిల్పం నేర్చుకున్నానని చెబుతారు. 'పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రభావం నాపై ప్రత్యక్షంగా ఉంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సర్ సంఘచాలక్, పరమపూజనీయ గురూజీ ప్రవచనంగాలు నన్ను ఉత్తేజితం చేశాయి. వివేకానంద రచనలు విరివిగా చదివాను. కర్ణాటక ధర్మగురువు బసవన్నను బాగా అధ్యయనం చేశాను' అని వివరించారు. తెలుగుతో పాటు సంస్కృతం, హిందీ, ఇంగ్లీషు, గ్రీకు భాషల్లో మంచి ప్రవేశం గల ఆయన రచనలు వివిధ పత్రికలలో సుమారు పాతిక వేల పుటల వ్యాసాలు ప్రచురితమయ్యాయి. 150కి పైగా గ్రంథాలు అచ్చయ్యాయి. శాతవాహనులు, కాకతీయులు, విజయనగర రాజులు మునునూరి నాయక రాజులు... ఇలా వరుసగా చారిత్రక నవలలు రాయడం వల్ల 'చారిత్రక నవలా చక్రవర్తి'గా పేరు పొందారు.14వ శతాబ్దానికి చెందిన కావయ, ప్రోలయ నాయకులు ఢిల్లీ సుల్తాన్‌ను జయించి నేటి తెలంగాణ సీమాంధ్రులను విముక్తులను చేయడంపై ఇటీవల వెలువరించిన వీరగాథ 'మహోదయం' విశేష ఆదరణ పొందింది.

చరిత్ర తెలియనివాడు చరిత్రహీనుడవుతాడని ఆచార్య ముదిగొండ అభిప్రాయం. ఆంగ్లేయులు, సూడో సెక్యులరిస్టుల కారణంగా భారతదేశ చరిత్ర వక్రీకృతమైందని అంటారు. విద్యార్థులకు, గృహిణులకు చరిత్రపై ఆసక్తి కలిగించి, ప్రాచీన భారతీయ వైభవం తెలియజేయడానికి చారిత్రక నవల, చారిత్రక కథ మంచి ప్రక్రియలంటారు. అయితే ఈ తరహా రచనలకు చదివించే గుణం ఉండాలని, అందుకు మల్లంపల్లి సోమశేఖర శర్మ, నేలటూరి వెంకట రమణయ్య, కోట వెంకటాచలం వంటి ప్రామాణిక పరిశోధకులను, వారి రచనలను ఆదర్శంగా తీసుకోవాలని చెబుతారు. తెలుగు వారికి ఐతరేయ బ్రాహ్మణ కాలం నుంచి గల సుసంపన్నమైన చరిత్రపై గొప్ప నవలలు రాయవచ్చంటారు. యద్ధనపూడి సులోచనారాణి రచనలు విశేష జనాదరణ పొందుతున్న కాలంలో ఆయన సామాన్య పాఠకులతో కూడా చారిత్రక నవలలు చదివించారు.

ఆచార్య ముదిగొండ, ఏకాత్మమానవ దర్శన్‌పై ప్రత్యేక పరిశోధన చేశారు. హిందీలోని దత్తోపంత్ ఠెంగ్డే గ్రంథాన్ని, కన్నడం నుంచి బసవన్న వచన సాహిత్యం, ప్రాకృతంలోని 'గాథాసప్తశతి' తెలుగులోకి అనువదించాను. 350 కథలు కలిగిన సంస్కృతంలోని సోమదేవ సూరి రచన 'కథాసరిత్సాగరం' అనువదించారు. భారతీయ సంస్కృతిని ప్రచారం చేస్తూ వివిధ దేశాల్లో పర్యటించారు. 'భువన విజయం' సాహిత్య రూపకాన్ని 1100 సార్లు ప్రదర్శించారు. స్వర్ణ కంకణాలు, గండ పెండేరాలు, కనకాభిషేకాలు, సత్కారాలు అందుకున్నారు. అయినా పాఠకుల అభిమానమే ఏ రచయితకైనా, కవికైనా నిజమైన సత్కారమని ఆయన భావన. తన రచనలు చదివిన వారి పిల్లలకు పేర్లు పెట్టుకున్న వారెందరో ఉన్నారని చెబుతారు. మాంచెస్టర్ (బ్రిటన్)లోని ఒక తల్లి తన (ముదిగొండ) 'శ్రీలేఖ'

నవల చదివి తన బిడ్డకు ఆ పేరు పెట్టుకొందని, అదే గొప్ప సత్కారమని అంటారు.

రచయితకు సామాజిక, రసస్పృహ అవసరమన్నది ఆయన నిశ్చితాభిప్రాయం. మన కవులు 'జగద్ధితం' అనే పదాన్ని ఏనాడో వాడారంటారు. దేశంలో రానురాను మతమార్పిడులు పెచ్చు మీరతున్నాయన్న ఆందోళనతో మార్పిడులకు వ్యతిరేకంగా రచనలు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కోనసీమలో 0.5 శాతం ఉన్న క్రైస్తవం, నేటికి 22 శాతానికి ఎలా చేరిందో విశ్లేషిస్తూ రచన చేశారు.లేని క్రీస్తు ఉన్నాడని అబద్ధం చెప్పి మతం మార్పిడులు చేస్తున్నారని. తాను శాస్త్రీయ ప్రమాణాలు చూపుతూ దానిని ప్రతిఘటించానని, అందుకే తనపై విమర్శలకు దిగారని స్పష్టం చేశారు. వారే కాదు, కమ్యూనిష్టు రచయితలూ బహిరంగంగా యుద్ధం ప్రకటించారని, అయినా ఏటికెదురీదుతూనే ధైర్యంగా ముందుకు సాగానని చెప్పారు ఆచార్యముదిగొండ.

భారతీయతను నిర్మూలించే సాహిత్యోద్యమాలు పుట్టుకొస్తున్న తరుణంలో (1952)లో మన్నవ గిరిధరరావు వంటివారు భారతీయ రచయితల సమితిని స్థాపించారు. దానికి కొనసాగింపుగా ఇరవై రెండేళ్ల తరువాత (1974లో) ఆచార్య బిరుదురాజు రామరాజు, భండారు సదాశివరావు, కొత్తపల్లి ఘనశ్యామల, ప్రసాదరాయ కులపతి వంటి వారితో కలసి భారతీయ సాహిత్య పరిషత్ స్థాపించారు.

తెలుగు భాషాభిమానిగా దాని ఉనికిపై ఆందోళన వ్యక్తం చేశారు. 'అకర్షమాల నుంచి చాలా అక్షరాలు జారిపోయాయి. ఇది స్వయంకృతాపరాధం. పాశ్చాంశాల నుండి తెలుగు, సంస్కృతాలను తొలగించారు. విదేశాలకు పోయిన లక్షలాది తెలుగు వారి పిల్లలకు తెలుగు మాట్లాడటం రాదు. తమిళం, హిందీలకు ఈ దుర్గతి పట్టలేదు. తెలుగుపై ఇంత నిర్లక్ష్యం ఎందుకు?' అన్నది ఆయన ప్రశ్న. భారతజాతి పతనానికి అనేక కారణాలని, అందులో స్వయం కృతపరాధాల ఎక్కువన్నది ఆచార్య శివప్రసాద్ వాదన. 'వేదం పేరుతో అవైదిక వామాచారాలు వ్యాపించాయి. ప్రజలకు మోక్ష పురుషార్థం మీద వ్యామోహం పెరిగింది. ధర్మ గురువులు పర్యటనలు మానివేశారు. వేదరక్షణ కోసం పుట్టిన ఆర్యసమాజం సంస్థాగతంగా బలహీనపడింది. ప్రాచ్య కళాశాలలు, వేద పాఠశాలలు మూతపడ్డాయి. కొద్ది మంది వేదపండితులున్నా వారు కూడా వేదార్థం చెప్పడం లేదు.విద్య అంటే కంప్యూటర్, మెడిసిన్ మాత్రమేఅనేలా తయారైంది. ప్రస్తుత విద్యావ్యవస్థలో వ్యక్తి నిర్మాణానికి స్థానం లేదు. కనీసం దేశ చరిత్ర తెలుసుకొనే అవకాశం కూడా ఉండంలేదు'అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏడేళ్ల క్రితం కాలం చేసిన అర్థాంగి శ్రీమతి ఉమాదేవి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ పేరిట ఆచార్య ముదిగొండ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుమారుడు ఇందుశేఖర్ రచయిత, సామాజిక క్రియాశీల కార్యకర్త. భాగ్యనగర్ ఇతిహాస సంకలన సమితి బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. పెద్ద కుమార్తె సుష్మ రాష్ట్రీయ సేవికాసమితిలో పనిచేస్తున్నారు. చిన్న కుమార్తె శ్రీలేఖ నాట్యశాస్త్ర గ్రంథాలు రాశారు.

తన నిరంతర సాహితీ ప్రస్థానంలో 'జాగృతి' జాతీయ వార పత్రికతో గల సంబంధం అనిర్వచనీయమంటారు ముదిగొండ. పత్రిక వ్యవస్థాపక సంపాదకులు బుద్ధవరపు వెంకటరత్నం నుంచి ప్రస్తుత సంపాదకులు డాక్టర్ గోపరాజు నారాయణరావు వరకు సంపాదకులందరితో పనిచేసే అవకాశం కలిగిందని చెబుతారు.

-'జాగృతి' డెస్క్

అయోధ్య నుంచి శ్రీలంక వరకూ
అంతా 'సుందర'కాండమే!

రామాయణంలో కీలక ఘట్టాలకు వేదికగా ఉన్న శ్రీలంక తదనంతర కాలంలో బౌద్ధాన్ని స్వీకరించినప్పటికీ, తన హైందవ వారసత్వాన్ని వదిలిపెట్టలేదు. అందుకే మనకు అక్కడ రామాయణానికి సంబంధించి అనేక ప్రదేశాలు, ఆలయాలు కనిపిస్తాయి. తాజాగా, శ్రీలంకలోని సీతా ఎలియలో గ్రామంలో సీతమ్మ ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. వేలాదిమంది భక్తులు ఎంతో శ్రద్ధతో ఈ పవిత్రకార్యాన్ని తిలకించి, పులకించారు. అయోధ్యలోని సరయు నది, గంగానది నుంచి నేరుగా విమానంలో తెచ్చిన జలాలను ఈ పవిత్ర కార్యక్రమంలో ఉపయోగించడంతో ఈ ఇరు ప్రదేశాల మధ్య గల అనుబంధాన్ని, అనుసంధానాన్ని పటిష్ఠం చేసినట్టయింది.

దాదాపు 25 లీటర్ల పవిత్ర సరయు జలాలను తీసుకుని మే 17 ఉదయం కొలంబో నుంచి ప్రారంభమైన ఉత్సవ రథం, 21వ తేదీ ఉదయం సీతమ్మ ఆలయాన్ని చేరుకున్నది. ఈ జలాలను ఆలయ గోపురాల కుంభాభిషేకంలో ఉపయోగించారు. ఇందుకు తోడుగా, తిరుమల తిరుపతి దేవస్థానం పంపిన 5000 లడ్డూలను భక్తులకు పంచడం విశేషం. ఈ కార్యక్రమంలో కేవలం శ్రీలంకవాసులే కాక భారత్, నేపాల్‌లోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొనడం రామాయణంలో ఆ ప్రాంతానికి గల ప్రాముఖ్యతను నొక్కి చెప్తుంది. 'అశోక వాటిక'గా మనకు తెలిసిన సీతా ఎలియాలోనే రావణుడు సీతమ్మను నిర్బంధించాడు. ఈ సందర్భంగా నేపాల్‌లోని జనక్‌పూర్ సహా భారత ఆలయాల నుంచి పవిత్ర ఉత్సవ విగ్రహాలను సీతా ఎలియాకు తీసుకురావడం విశేషం. ఈ ప్రాణప్రతిష్ఠ, కుంభాభిషేక కార్యక్రమాలలో పాల్గొనేందుకు, వీక్షించేందుకు భక్తులు బారులు తీరారు.

రామాయణంతో లోతైన చారిత్రిక లంకె కలిగిన సీతమ్మ ఆలయం గతంలో అయోధ్యలో రామ్‌లల్లా ఆలయ నిర్మాణానికి ఒక 'పవిత్ర శిల'ను అందించింది. ఈ అనుబంధం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సరయు జలాలను ఉపయోగించడంతో మరింత బలపడింది. ఉమ్మడి సాంస్కృతిక వారసత్వాన్ని పట్టి చూపుతూ ఈ ఆలయానికి శ్రీరాముని జన్మ స్థలమైన అయోధ్య నుంచి, సీతా మాత జన్మస్థలంగా భావించే నేపాల్ నుంచి పవిత్ర ప్రసాదాలు అందాయి. మే 15వ తేదీన సీతమ్మ వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కోసం ఉత్తర్‌ప్రదేశ్ నుంచి ఒక బృందం అనేక పవిత్ర నైవేద్యాలను తీసుకు రావడం ఈ కార్యక్రమ మత, సాంస్కృతిక ప్రాముఖ్యతను పట్టి చూపుతుంది. బహుమతులలో రామ కథకు ప్రతీకగా శ్రీరాముని విగ్రహాన్ని చెక్కడానికి ఉపయోగించిన గ్రానైట్ ముక్క కూడా ఉంది. సీతమ్మ వారికోసం ప్రత్యేకంగా చేతితో నేసిన పట్టు చీరతో పాటుగా, శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణుడు, హనుమంతుల కళాత్మక చిత్రాలను కూడా ప్రతినిధి బృందం తీసుకువచ్చింది. ఈ కార్యక్రమంలో భారత హైకమిషనర్ సంతోష్ ఝా, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవి శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన తమిళనాడు బీజేపీ ప్రధాన కార్యదర్శి, మధురై అభ్యర్థి ప్రొ. రమా శ్రీనివాసన్‌కు విహెచ్‌పి, ఆలయ కమిటీ సభ్యులతో పాటు, శ్రీశ్రీ రవి శంకర్ కూడా స్వాగతం పలకడం విశేషం. ★

కథ

అనుకోకు

కె.వి. సుమలత

"అమ్మా! డ్రైవర్‌కి అన్నయ్య అడ్రస్ ఇచ్చాను. నీకు కూడా పేపర్ మీద ప్రింట్ తీసి ఇస్తున్నాను. నాలుగు గంటల ప్రయాణం ఉంటుంది. ఎక్కువగా ఆలోచించకుండా కళ్లు మూసుకొని పడుకో. అక్కడ ఎక్కువగా మాట్లాడకుండా వెళ్లిన పని చూసుకుని వచ్చేయి" అంది దివ్య.

"నాలుగు సంవత్సరాల తరువాత వాడిని చూడబోతున్నాను. చదువు నిమిత్తం హాస్టల్‌లో ఉన్నా రోజూ ఫోన్లో మాట్లాడేదాన్ని. కానీ వాడి గొంతు విని కూడా నాలుగు సంవత్సరాలయింది" బాధగా అంది కరుణ.

"డాడీ పడుకున్నారు... అన్నయ్య దగ్గరకు వెళ్తున్నానని ఇందాక చెప్పావు కదా! మళ్లీ ఇప్పుడు లేపకు. ఆయన లేచాక నేను చెప్తాను" అంది దివ్య.

అలాగే అంటూ తలూపి చిన్న బ్యాగ్ తీసుకుని, కూతురికి జాగ్రత్తలు చెప్పి కారు ఎక్కింది కరుణ. సీటులో కూర్చొని కళ్లు మూసుకొని నాలుగేళ్ల క్రితం జరిగిన సంఘటనల వెనక్కు వెళ్లింది.

* * *

"కరుణ! తేజ! దివ్య! ఒక శుభవార్త... నా చిన్ననాటి స్నేహితుడు తన కూతురుతో కలిసాడు. అమ్మాయి కుందనపు బొమ్మలాగా ఉంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుంది. వాడి ఆస్తిపాస్థులకు ఏకైక వారసురాలు. పెద్దల పట్ల మర్యాద, సంప్రదాయం అన్నీ వాళ్ల నాన్నను పోలి ఉన్నాయి. అందుకే వాడికి నా కోడలిని చేసుకుంటానని మాట ఇచ్చేసాను" సంతోషంగా అన్నాడు రాఘవ.

"మీరు మీ స్నేహితుడి కూతురు పెళ్లికి వెళ్లి కొడుక్కి సంబంధం ఖాయం చేసుకుని వచ్చారా? ఈ ఏడాదితో దివ్య చదువు పూర్తవుతుంది. ఆడపిల్ల పెళ్లవ కుండా మగపిల్ల వాడికి ఎలా చేస్తాం?" అంది కరుణ.

"తేజ ఉద్యోగం చేస్తున్నాడు. జీవితంలో స్థిరపడ్డాడు. వాడి పెళ్లయ్యాక దివ్య పెళ్లి చేద్దాం. అప్పుడు కొడుకు,కోడలు మనకు అండగా ఉంటారు" అన్నాడు రాఘవ.

"డాడీ! మీ మాట కాదంటున్నందుకు మన్నించండి. నేను నాతో పాటు చదువుకున్న సహజను ప్రేమించాను. తనకు ఇంట్లో సంబంధాలు చూస్తున్నారు. సహజ నా మీద ఒత్తిడి తెస్తోంది. నేనే మీతో ఈ విషయం చెప్పాలనుకుంటు న్నాను. నేను తననే పెళ్లి చేసుకుంటాను" అన్నాడు తేజ.

రాఘవకి తేజ అంటే పంచప్రాణాలు. తన మాటకు ఎదురు చెప్పని కొడుకు ఉన్నట్లుండి తిరస్కారంగా మాట్లాడేసరికి షాకయ్యాడు.

"అమ్మాయి వివరాలు ఏంటి తేజ?" తేరుకున్నాక అడిగాడు.

"వైజాగ్‌లో ఎంటెక్ నాతో పాటు చదువుకుంది. వాళ్లు క్రిస్టియన్స్... మన మతస్థులు కాదు" అన్నాడు తేజ.

"నీ కసలు బుద్ధుందా? కులం మారితేనే ఆచార వ్యవహారాలు మారిపోతాయి. అలాంటిది మతం మారితే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ఈ ప్రేమ, దోమ అన్నీ కట్టిపెట్టు" అన్నాడు రాఘవ.

"నో డాడీ! నేను సహజకి మాట ఇచ్చాను. మీరు ఇంకా పాత చింతకాయ పచ్చడి మాటలు చెప్పొద్దు." కోపంగా అన్నాడు తేజ.

"తేజా! మీనాన్నను ఎదిరించి మాట్లాడు తున్నావా?" కొడుక్కి నచ్చచెప్పే ప్రయత్నం చేసింది కరుణ.

"ఈ విషయంలో నేను ఎవరి మాట వినను" మొండిగా అన్నాడు తేజ.

"నువ్వు వేరే మతం అమ్మాయిని పెళ్లి చేసుకుంటే నీ చెల్లెలిని ఎవరూ పెళ్లి చేసుకోడానికి ముందుకు రారు. అందుకు నేనొప్పుకోను " అన్నాడు రాఘవ.

"మీరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా నేను సహజనే చేసుకుంటాను. సహజకి పెళ్లి వయసు దాటిందని వాళ్లింట్లో గొడవ చేస్తున్నారు కాబట్టి నేను తొందరలో పెళ్లి చేసుకోక తప్పదు" మొండిగా అన్నాడు తేజ.

"అలా నా మాట కాదంటే నువ్వు నా కళ్ల ముందు ఉండటానికి వీల్లేదు" కోపంగా అరిచాడు రాఘవ.

"పాత కాలం బెదిరింపులు బెదిరిస్తే నేను నిజంగానే వెళ్లిపోతాను డాడీ" అన్నాడు తేజ.

"బెదిరింపులు కాదు నేను నిజమే చెప్తున్నాను" అన్నాడు రాఘవ.

"తేజా! ఆవేశంలో నీకు పెద్దా చిన్నా తెలియడం లేదు. నిదానంగా డాడీని ఒప్పించవచ్చు తొందర పడకు" అని నచ్చచెప్పింది కరుణ.

తేజ ససేమిరా వినకుండా ఇంట్లో నుండి బట్టలు సర్దుకుని వెళ్లిపోయాడు. తల్లి, చెల్లి కన్నీళ్లతో ప్రాధేయపడినా అతడి నిర్ణయాన్ని మార్చుకోలేదు. అలా గడప దాటిన తేజ మళ్లీ ఎప్పుడు కన్నవారిని చూడటానికి రాలేదు. కనీసం ఫోన్ ద్వారా కూడా మాట్లాడలేదు.

రాఘవ రైల్వే డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. పరువు, ప్రతిష్టలకు ప్రాణమిస్తాడు. స్నేహితుడికి ఇచ్చిన మాట నిలబడకపోవడం, చెట్టంత ఎదిగిన కొడుకు తన మాటకు విలువివ్వ కుండా ఎదిరించి ఇల్లు వదిలి వెళ్లిపోవడాన్ని తట్టుకో లేకపోయాడు. అతడి మెదడు ఒత్తిడికి లోనయి మాటపోయింది. అపస్మారక దశలోనికి వెళ్లాడు. వాళ్ల దగ్గర ఉన్న డబ్బంతా అస్పత్రులు తిరగడానికే అయి పోయింది.

"ఆయన ఏ విషయం వల్ల ఇలా ఒత్తిడికి గురయ్యారో ఆ విషయాలు ఆయన దృష్టికి రానివ్వకండి. ఆయనే గుర్తు చేస్తే మాట్లాడండి" కరుణతో చెప్పారు డాక్టర్ గారు.

తేజ పెళ్లి చేసుకున్నాడని, బాబు పుట్టాడని,

వైజాగ్‌లో ఉంటున్నాడని విషయాలు మాత్రం కరుణకి తెలిసాయి.

రాఘవ ఉద్యోగం చేయలేకపోవడం వల్ల ప్రభుత్వానికి వివరించి అప్లికేషన్ పెట్టింది దివ్య. అందుకు రైల్వే డిపార్ట్‌మెంట్ వాళ్లు సహకరించారు. దివ్యకి క్లర్క్ ఉద్యోగం ఇచ్చారు. వారి కుటుంబానికి ఆమె ఉద్యోగమే ఆసరా అయింది.

రెండు నెలల క్రితం దివ్య ఆఫీస్‌లో పనిచేసే మనోజ్ పెళ్లి ప్రపోజల్ చేసాడు.

"మా కుటుంబానికి నా జీతమే ఆధారం. పెళ్లి చేసుకుంటే పుట్టింటి బరువు మోయడానికి ఎవరూ ముందుకు రారు కాబట్టి నేను పెళ్లి చేసుకోను" అంది దివ్య.

"కానీ కట్నం నాకు వద్దు. పెళ్లయ్యాక కూడా మీ వేతనం మీద నేను పెత్తనం చేయను. మీరు నా ఇంటికి ఇల్లాలయితే చాలు" అన్నాడు మనోజ్.

ఇపుడిపుడే కోలుకుంటున్న రాఘవ కూతురు పెళ్లికి అభ్యంతరం చెప్పలేదు.

తేజ ఫోటోలు ఆల్బమ్‌లో రాఘవ చూస్తుండటం కరుణ, దివ్య గమనించారు.

"అమ్మా! డాడీ అన్నయ్య మీద బెంగగా ఉన్నారు. పెళ్లి శుభలేఖలు అచ్చయ్యాక వాటిని అన్నయ్యకి ఇచ్చిరా. అన్నయ్య వస్తే సరేసరి. రాకపోతే డాడీ బాధ పడతారు. ముందుగా ఈ విషయం ఆయనకు చెప్పొద్దు" అంది దివ్య. కరుణ అలా కాకినాడ నుండి బయలుదేరింది.

* * *

"అమ్మా! మీరు చెప్పిన అడ్రసుకి వచ్చేసాం" అన్న డ్రైవర్ మాటలకు గతం నుండి బయటకు వచ్చి కారు దిగింది కరుణ. ఫస్ట్ ఫ్లోర్లో మూడవ నంబర్ ఫ్లాట్ ముందుకి వచ్చి కాలింగ్ బెల్ నొక్కింది.

"కాలింగ్ బెల్ మోగుతోంది... ఎవరో చూడు సహజ" అన్నాడు తేజ.

"ఇప్పుడెవరు వచ్చుంటారు?" అంటూ ఏడుస్తున్న మూడేళ్ల బుజ్జితో హాల్లోకి వచ్చింది సహజ.

తలుపు తీసిన సహజకు ఎదురుగా నిలబడిన నడి వయసు స్త్రీని చూస్తే ఎక్కడో చూసినట్లని పించింది.

"మీరు... మీరు..." ఆశ్చర్యంగా అంది సహజ.

"నేనే...నువ్వు ఎవరనుకుంటున్నావో అది

నిజమే" అంటూ సహజ చేతిలో నుంచి బాబును తీసుకుంది కరుణ.

"లోపలకు రండి అత్తయ్యగారు!" అంటూ ఆవిడ కింద పెట్టిన బ్యాగ్ తీసుకుని లోపలకు ఆహ్వానించింది సహజ.

"తేజా! ఎవరొచ్చారో చూడు!" ఆనందంగా అంది సహజ.

"ఎవరూ?" లాప్‌టాప్లో నుండి తలెత్తకుండానే అన్నాడు తేజ.

"నేను చెప్పను... నువ్వే వచ్చి చూడు" అంది సహజ.

"ఎవరూ?... నువ్వంత ఆనందపడుతున్నావంటే వచ్చి చూడాల్సిందే'' అంటూ గదిలో నుండి బయటకు వచ్చాడు తేజ.

అప్పటికే హాల్లో కూర్చుని మనవడిని ముద్దులాడుతున్న కరుణ అలికిడికి తలెత్తింది.

"అమ్మా!... అమ్మా!... నువ్వేనా? నేను నమ్మ లేకపోతున్నాను " అంటూ తల్లి దగ్గరకు వచ్చాడు తేజ.

మూడేళ్ల తరువాత కొడుకును చూసిన కరుణ కళ్లు చెమర్చాయి.

తేజ తప్పు చేసిన అపరాధభావంతో తల వంచుకున్నాడు. ముఖంలోకి చూడలేక తల్లి ఒళ్లో ఉన్న బుజ్జి పక్కన తలపెట్టుకుని నేల మీద కూర్చున్నాడు. కరుణ అది గ్రహించి ఓదార్పుగా తేజ తల నిమిరింది. అతని ముఖం మీద ఆవిడ రాల్చిన కన్నీటి చుక్కలు పడ్డాయి.

"అమ్మా! ఏడుస్తున్నావా? ఇన్నాళ్లు నేను గుర్తు రాలేదా?" జీరవోయిన గొంతుతో అడిగాడు తేజ.

''ఇన్నాళ్లకయినా నేనే నిన్ను వెతుక్కుంటూ వచ్చాను. నీకు ఇప్పటికీ మేము గుర్తు రాలేదు" అంది కరుణ.

"నేను రాకపోవడానికి కారణం డాడీ నా ముఖం చూపించవద్దన్నారు. లోకంలో ఎవరూ చేయని తప్పేదో నేనే చేసినట్లు అవమానించారు. నేనెలా వస్తాను?" అన్నాడు తేజ.

"తేజా! కోపంలో అంటే వెళ్లిపోతావా? ఆయన్ని ప్రసన్నుడిని చేసుకోవలసిన ధర్మం నీకు లేదా?" అన్నది కరుణ.

"అమ్మా! చిన్నప్పటి నుండి ఆయన క్రమశిక్షణ పేరుతో కట్టుదిట్టాల బందిఖానాలో పెంచారు. ఉద్యోగం చేస్తున్నప్పుడు కూడా స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవద్దంటే ఎలా? ఆయన చెప్పిన అమ్మాయినే పెళ్లి చేసుకోవాలంటే నా మటుకు ఆయన నియంతలాగా అనిపించారు. పిల్లల ఇష్టాలను గౌరవించడం ఆయన మరచిపోయారు. అందుకే నేను మళ్లీ అక్కడకు రాలేదు." అన్నాడు తేజ.

కరుణ రెప్ప వాల్చకుండా కొడుకుని చూస్తోంది.

"ఇంతకీ నువ్వు నాన్నకి తెలిసి వచ్చావా? తెలియకుండా వచ్చుంటావు కదూ? ఆయన ఇంకా అలాగే పరువు, ప్రతిష్ట అంటూ వేలాడుతున్నారా? దివ్య ఎలా ఉందమ్మా?" అన్నాడు తేజ.

కరుణ సమాధానం చెప్పలేదు.

"అత్తయ్య గారు! కాఫీ తీసుకోండి. ఎప్పుడు బయలుదేరారో ఏమో!" చేతిలో కాఫీ కప్పుతో వస్తూ అంది సహజ.

కరుణ కోడలి చేతిలో కాఫీ కప్పు అందుకుంది. బాబును తేజ తీసుకున్నాడు.

"ఈ...ఈ ..." అంటూ తేజ జుట్టు పీకుతున్నాడు బుజ్జి.

"బుజ్జి!... వద్దురా, జుట్టు పీకొద్దు" అరుస్తూ అన్నాడు తేజ.

"నీపేరు బుజ్జినా? నువ్వు అల్లరి బాగా చేస్తావా బుజ్జి?" అంది కరుణ.

"అల్లరి అంటావేంటమ్మా? విపరీతంగా అల్లరి చేస్తాడు" ఉత్సాహంగా అన్నాడు తేజ.

"అయితే ముమ్ముర్తులా మీనాన్న నోట్లో నుండి ఊడి పడ్డావనమాట." అంది కరుణ.

"మొండి వెధవ! చెప్పిన మాట అసలు వినడు. తను అనుకున్నదే చేస్తాడు" మురిపెంగా బుజ్జిని చూస్తూ అన్నాడు తేజ.

"అవునండీ అంతా ఆయన లాగానే చేస్తాడు. అనుకున్నది సాధిస్తాడు" వంటగదిలో నుండి వస్తూ అంది సహజ.

"అత్తయ్య గారు! భోజనం చేసి వెళ్లండి" అంది సహజ.

"వద్దమ్మా! నేను తొందరగా వెళ్లాలి" అంది కరుణ.

నానమ్మ చెయ్యి పట్టుకుని "దా.. దా... అము తిను" అన్నాడు బుజ్జి.

"నా బంగారుకొండ" అంటూ ఎత్తుకుని ముద్దు పెట్టుకుంది కరుణ.

''బాబుకి అన్నం పెట్టుకుని రామ్మా. నా మనవడికి అన్నం తినిపిస్తాను"

కోడలి వైపు తిరిగి అంది కరుణ.

సహజ బాబుకి చిన్న గిన్నెలో అన్నం పెట్టుకుని వచ్చింది.

"నీపేరు బుజ్జినా? నువ్వు అల్లరి బాగా చేస్తావా బుజ్జి?" అంది కరుణ.

"అల్లరి అంటావేంటమ్మా? విపరీతంగా అల్లరి చేస్తాడు" ఉత్సాహంగా అన్నాడు తేజ.

"అయితే ముమ్ముర్తులా మీనాన్న నోట్లో నుండి ఊడి పడ్డావనమాట." అంది కరుణ.

"మొండి వెధవ! చెప్పిన మాట అసలు వినడు. తను అనుకున్నదే చేస్తాడు" మురిపెంగా బుజ్జిని చూస్తూ అన్నాడు తేజ.

కరుణ వాడిని ఎత్తుకుని తిప్పుతూ కబుర్లు చెప్తూ తినిపించింది. వాడు నానమ్మ దగ్గర పేచీ పెట్టకుండా అన్నం తిన్నాడు.

"రోజూ అన్నం తినడానికి విసిగిస్తాడు అత్తయ్యగారు. ఈరోజు మీరు పెడుతుంటే అసలేం పేచీ పెట్టడం లేదు" అంది సహజ.

''మాఅమ్మ చేతితో అన్నం చాలా రుచిగా ఉంటుంది. నేను రోజూ అమ్మతోనే అన్నం కలిపించుకునే వాడిని" అన్నాడు తేజ.

బుజ్జికి అన్నం పెట్టాక కరుణ ఒళ్లు తుడిచి బట్టలు మార్చి "ఇక ఆడుకో నాన్న!" అంటూ కిందకు వదిలింది. వాడు నానమ్మను వదలకుండా ఎత్తుకోమన్నాడు. వాడు వెళ్లనని పేచీ పెట్టాడు.

"సరే నాదగ్గరే ఉండు" అని బుజ్జిని వొళ్లో కూర్చోబెట్టుకుని మనవడితో ఊసులు చెప్తూ చాలా మురిసిపోయింది కరుణ.

'ఎప్పుడు సహజ తరపు వారే కానీ తన తరపు వారెవరూ ఇంటికి రాలేదు. అదెప్పుడు తేజకు వెలితిగా అనిపిస్తుంది. ఈరోజు మొదటి సారి అమ్మ వచ్చింది... బుజ్జిని ముద్దు చేస్తుంది. అది చూస్తుంటే మనసుకు హాయిగా ఉంది.' అనుకున్నాడు తేజ.

"ఇక నేను వెళ్తాను కన్నా" అంటూ వదలలేక వదలలేక లేచింది కరుణ.

ఆవిడ చీర కొంగు పట్టుకుని బుజ్జి ఏడుపు మొదలు పెట్టాడు.

"అమ్మా! నిన్ను వెళ్లొద్దంటున్నాడు" నవ్వుతూ అన్నాడు తేజ.

"నేను ఇక్కడ ఉండటం కుదరదు కానీ నిన్ను నాతో తీసుకు వెళ్లనా?" అంటూ మళ్లీ ఎత్తుకుంది కరుణ.

బుజ్జికి ఏమర్థమయిందో తల ఊపాడు.

"సరే వెళ్లిపోదాం... వీడిని నాతో తీసుకు వెళ్లనా తేజా" అంది కరుణ.

"అమ్మో! వాడిని వదిలి మేమెప్పుడూ ఉండలేదు. వద్దమ్మా" వెంటనే అన్నాడు తేజ.

"నిజమండి... వాడు లేకుండా క్షణం కూడా ఉండలేను" అంది సహజ.

"తేజా! నాలుగేళ్లు పెంచుకున్న మీబిడ్డ మీద

మీకు అంత బంధం ఉంటే ఇరవై నాలుగేళ్లు పెంచుకున్న బిడ్డ మీద మాకెంత మమకారం ఉంటుందో ఆలోచించు. తల్లితండ్రులు ఎన్ని త్యాగాలు చేస్తే పిల్లలు పెరుగుతారో ఇక ముందే మీకు అర్థమవుతుంది. ప్రేమ, పెళ్లి అంటూ మా గుండెల మీద తన్ని మా అనుమతి కోసం ఎదురు చూడటం కూడా అవమానంగా భావించావు. ఒక్కసారి కూడా నీ తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేయలేదు." రుద్దమైన స్వరంతో అంది కరుణ.

తేజ, సహజ షాక్ కొట్టినట్లు నిలబడి పోయారు.

తరువాత కళ్లు తుడుచుకుని తను తెచ్చిన బ్యాగులో నుండి శుభలేఖ తీసి తేజ చేతికి ఇచ్చింది.

"ఏమిటమ్మా పెళ్లెవరిది?" ఆశ్చర్యంగా అడిగాడు తేజ.

"చూడు! నీకే తెలుస్తుంది" అంది కరుణ.

అప్పటికే శుభలేఖ పైన పేర్లు చదివిన తేజ ఆనందం, ఆశ్చర్యం కలగలిపి "దివ్య పెళ్లా?..." అన్నాడు.

"అవును... నీ కన్నా ముందు దివ్య పెళ్లి చేయాల్సిందని కూడా నువ్వు మరచి పోయావు. చెల్లి శుభలేఖలు పంచాల్సిన సమయంలో నువ్వు పెళ్లి చేసుకొని వెళ్లిపోయావు" అంది కరుణ.

"అమ్మా! నాన్న ఆ రోజు నేను వర్ణాంతర వివాహం చేసుకుంటే దివ్యకి పెళ్లి జరగదన్నారు కదా? ఇప్పుడు ఈ అబ్బాయి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడంటే మంచి సంబంధమే దొరికింది. తొందరపడి నన్ను అన్నందుకు ఆయన మాటలు వెనక్కు తీసుకుంటారా?" అన్నాడు తేజ.

"మీ నాన్న చూసావా ఎలా మాట్లాడుతున్నాడో! తన తప్పు వదిలేసి వాళ్ల నాన్న తప్పులు వెతుకుతున్నాడు" మనవడితో అంది కరుణ.

"ఇక నేను బయలు దేరుతాను తేజ. పెళ్లికి నువ్వు, వాడు ముందుగా రావాలమ్మా!" కోడలితో అంది కరుణ.

"అమ్మా! నువ్వు నాన్నకు తెలియకుండా మమ్మల్ని పిలవడానికి వచ్చావా? తెలిసే వచ్చావా?'' సీరియస్‌గా అన్నాడు తేజ.

"తేజా! నీ మాటల్లో ఆ రోజు ఇంట్లో నుండి వెళ్లిపోయినప్పుడు నీ ప్రవర్తన ఎలా ఉందో ఇప్పుడూ అదే ఆవేశం కనిపిస్తుంది. నువ్వు తప్పు చేశావని ఇన్నాళ్లలో నీకు ఒక్కసారి కూడా అనిపించలేదని కూడా అర్థమవుతోంది. నువ్వు మా ప్రాణ సమానం కాబట్టి నువ్వు మమ్మల్ని వదిలేసినా మేము నీ చెల్లెలి పెళ్లి నువ్వు దగ్గరుండి జరిపించమని చెప్పడానికి వచ్చాను." అంది కరుణ.

''అంటే నాన్న నన్ను పిలవలేదనమాట!'' అన్నాడు తేజ.

"తేజా! నా జవాబుతో నువ్వు మారడం కాదు నాకు కావలసింది. నీలో నిజమైన పరివర్తన రావాలి. ఇంకా పంతం పట్టుకుని అలాగే ఉంటావో లేక కొడుకుగా బాధ్యత నెరవేర్చుకోవడానికి వస్తావో నీ ఇష్టం. ఇక నేను బయలు దేరుతాను" అంది కరుణ.

"అప్పుడేనా? " అన్నాడు తేజ. అతని గొంతులో తల్లి వెళ్లడం ఇష్టం లేదని చెప్పకనే తెలుస్తోంది.

"అవును నేను వెళ్లాలి" అని లేచింది కరుణ.

ఇంటి బయట ఉన్న కారులో డ్రైవర్, కరుణ కోసం ఎదురు చూస్తున్నాడు. మనవడిని ఒకసారి ముద్దు పెట్టుకుని కళ్లు తుడుచుకుంటూ కారు ఎక్కింది కరుణ. బుజ్జి నానమ్మ కోసం ఏడుస్తున్నాడు. కారు కదిలి వెళ్లిపోయింది వాళ్లను వేరు చేస్తూ...

లోపలకు రాగానే సహజ శుభ లేఖ చేతిలోకి తీసుకుంది.

"పెళ్లి ఎవరిది తేజ?" అంది సహజ శుభలేఖ తెరిచి చూస్తూ.

"తేజా! పెళ్లికొడుకు ఎవరనుకున్నావు? మా బాబాయిగారి అబ్బాయి. ఎంగేజ్మెంట్‌కి పిలిస్తే మీకు ఆఫీసులో వర్క్ ఉందని మనం వెళ్లలేక పోయాము. శుభలేఖ తీసుకొని ఈ ఆదివారం వస్తామని బాబాయి నిన్నే ఫోన్ చేసారు" ఆనందంగా అంది సహజ.

"ఆ అమ్మాయి ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. అన్న ప్రేమ వివాహం చేసుకుని ఇంటి నుండి వెళ్లిపోయాడట. తండ్రికి ఆ అబ్బాయంటే ప్రాణం కావడంతో షాక్ కి లోనయి బ్రెయిన్లో ప్రాబ్లమ్ వచ్చి మంచం పట్టారట. ఆయన ఉద్యోగం ఆ అమ్మాయికి ఇచ్చారని చెప్పారు. కుటుంబం మంచిది, కట్నం తీసుకోవడం లేదు, పెళ్లయ్యాక కూడా ఆ అమ్మాయి జీతం పుట్టింటికే ఇస్తుందని కూడా చెప్పారు" అంది సహజ.

''ఏమంటున్నావు సహజ? అబ్బాయి మీ తమ్ముడా? మా చెల్లి చాలా బాగుం టుంది. అందుకే చేసుకుంటున్నాడు. నాన్న చెల్లి కోసం ఒక ఫ్లాట్, బంగారం కూడా ఎప్పుడో సమకూర్చారు" అన్నాడు తేజ.

"అదేంటి తేజ? నువ్వు చెప్పేది, బాబాయి చెప్పింది ఒకటి తప్ప మిగిలినవన్నీ వేరుగా ఉన్నాయి." అంది సహజ.

ఏం చెప్పారు? అన్నాడు తేజ.

"ఆ అమ్మాయి ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. అన్న ప్రేమ వివాహం చేసుకుని ఇంటి నుండి వెళ్లిపోయాడట. తండ్రికి ఆ అబ్బాయంటే ప్రాణం కావడంతో షాక్ కి లోనయి బ్రెయిన్లో ప్రాబ్లమ్ వచ్చి మంచం పట్టారట. ఆయన ఉద్యోగం ఆ అమ్మాయికి ఇచ్చారని చెప్పారు. కుటుంబం మంచిది, కట్నం తీసుకోవడం లేదు, పెళ్లయ్యాక కూడా ఆ అమ్మాయి జీతం పుట్టింటికే ఇస్తుందని కూడా చెప్పారు" అంది సహజ.

"నాన్నకి బ్రెయిన్లో ప్రాబ్లమ్ వచ్చిందా? మాట పలుకు లేకుండా మంచం పట్టారా? ఇదంతా నావల్లే! నా తొందర పాటు వల్లే ఇలా జరిగింది... వాళ్లు నా మాట కాదన్నారని కోపం పెంచుకున్నాను. కనీసం ఒక్కసారి కూడా వెళ్లి చూడలేదు. ఎంత తప్పు చేసాను?" అంటూ ఏడుస్తున్నాడు తేజ.

"తేజా! అలా బాధపడకు. దివ్య కుటుంబ బాధ్యత తీసుకుంది. మీ అమ్మ గారు ఇంటికి వచ్చినప్పుడు కూడా ఆయనకు అలా జరిగిందని చెప్పలేదు. ఎంత మంచి మనసు!" అంది సహజ.

అప్పటికే తేజ ఫోన్ తీసుకుని తల్లికి చేసాడు.

''అమ్మా! నాన్న మంచంలో ఉన్నారా? ఎందుకమ్మా నాకు ఏమీ చెప్పలేదు?" అంటూ ఆపకుండా ఏడుస్తున్నాడు తేజ.

''తేజా! ఇవన్నీ నీకెలా తెలిసాయి? నాన్న ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. ఆయన శరీరం మందులకు స్పందిస్తుందని డాక్టర్ చెప్పారు. ఏడవకు నాన్న! నేను తట్టుకోలేను" అంది కరుణ.

"అమ్మా! నేను మిమ్మల్ని ఎంత బాధ పెట్టినా మీరు నన్ను ప్రేమిస్తున్నారు. నేను వస్తే నాన్న నన్ను క్షమిస్తారంటావా?" అన్నాడు తేజ.

"ఈ ప్రపంచంలో తల్లితండ్రులను కాదనుకునే సంతానంఉంది కానీ సంతానాన్ని కాదనుకునే తల్లితండ్రులుండరు తేజా!" అంది కరుణ.

"అమ్మా! నేను ఇప్పుడే బయలు దేరుతున్నాను" అని ఫోన్ పెట్టేసాడు తేజ.

"బుజ్జి! మనం తాతయ్య దగ్గరకు వెళ్తున్నాం" అంటూ ఆనందంగా బుజ్జిని గిరగిరా తిప్పేసాడు తేజ.

"వాడు పడిపోతాడు తేజా! జాగ్రత్త..." నవ్వుతూ అంది సహజ.

తేజ మనసంతా ఎపుడెపుడు నాన్నను చూస్తానా అనే ఆతృతతో నిండిపోయింది.

వచ్చేవారం కథ..
తరాల స్నేహం
స్వాతీ శ్రీపాద

సీఏఏ అమలు మొదలయింది

కాందిశీకుల చిరకాల భారత పౌరసత్వ స్వప్నాన్ని బీజేపీ ప్రభుత్వం మాట తప్పకుండా నెరవేర్చింది. సీఏఏ (సిటిజన్ షిప్ అమెండ్‌మెంట్ యాక్ట్) లేదా పౌరసత్వ సవరణ చట్టం–2019 ద్వారా 300 మంది ఇప్పుడు భారత పౌరులుగా అధికార పత్రాలు అందుకున్నారు. ఈ చట్టం అమలును కేంద్ర ప్రభుత్వం ఇటీవల వేగవంతం చేసింది. ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా దరఖాస్తు చేసుకున్నవారిలో 14 మందికి మాత్రం ఏప్రిల్ 15వ తేదీన ఢిల్లీలో కేంద్ర హోంశాఖ కార్యదర్శి భట్లా అధికారిక పత్రాలు స్వయంగా అందించారు. అంటే తొలి విడతలో భారత పౌరసత్వం పొందినవారు. అలాగే ఇంకొందరికి డిజిటల్ సంతకంతో ధ్రువీకరణ పత్రాలు అందనున్నాయి. వీరు దాదాపు మూడు వందల మంది. సీఏఏ అమలవుతుందని ఈ సంవత్సరం మార్చిలోనే కేంద్రం ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌లలో మత వివక్షకు, పీడనకు గురై భారతదేశానికి శరణార్థులుగా వచ్చిన అక్కడి మైనారిటీలకు ఈ సౌకర్యం కల్పించారు. హిందువులు, క్రైస్తవులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు ఇందులో ఉన్నారు. వీరు తమ వద్ద ఎలాంటి పత్రాలు లేకపోయినా సీఏఏ ఇస్తున్న సౌకర్యం మేరకు భారత పౌరసత్వం అందుకోవచ్చు. వీరంతా 2014 డిసెంబర్ ముందు భారతదేశానికి వచ్చినవారు. మొదటి విడతలో పౌరసత్వం ఇచ్చిన వారు ఏఏ దేశాల నుంచి ఇక్కడికి వచ్చారో మాత్రం ప్రభుత్వం వెల్లడించలేదు. అయితే ఎక్కువ మంది పాకిస్తాన్ నుంచి వచ్చినవారేనని తెలుస్తున్నది.

పాకిస్తాన్ నుంచి కాందిశీకులుగా వచ్చినవారు ప్రధానంగా గుజరాత్, చత్తీస్‌గఢ్, రాజస్తాన్, హరియాణా, పంజాబ్, ఢిల్లీలలో ఉన్నారు. వీరిలో ధ్రువీకరణ పత్రాలు అందుకున్న ఢిల్లీ శరణార్థులు 2013లో వచ్చినట్టు చెప్పారు. సీఏఏ చట్టం ద్వారా పౌరసత్వం అందుకోదలిచినవారు వారు నివసిస్తున్న

ఆ అమెరికా బడి ఉగ్రవాదులను ఉత్పత్తి చేస్తోంది

ఫ్లోరిడాలో రివైవర్ అకాడమీ నడుపుతున్న ముస్లిం పాఠశాల 'భావి ఉగ్రవాదుల'కు తర్ఫీదు ఇస్తోందని అక్కడి ప్రజాప్రతినిధి రాండీ ఫైన్ ఫిర్యాదు చేశారు. ఫ్లోరిడా విద్యాశాఖ కమిషనర్ మ్యానీ దియాజ్‌కు ఈ మేరకు ఆయన లిఖిత పూర్వక ఫిర్యాదు అందచేశారు. రివైవర్ అకాడమీని వెంటనే రద్దుచేయాలని కూడా ఆయన కోరారు. రిపబ్లికన్ పార్టీ సభ్యుడు ఫైన్ ఆరోగ్య, మానవసేవల కమిటీ అధ్యక్షుడు కూడా. ఆ పాఠశాల కార్యకలాపాల మీద దర్యాప్తు చేయించి, పన్ను చెల్లింపుదారుల విలువైన ధనాన్ని అందకుండా చర్యలు తీసుకోవాలని కూడా ఫైన్ కోరారు. ఫైన్ యూదు మతస్థుడు. ఫ్లోరిడా రాష్ట్ర చట్టసభలో ఆయన ఒక్కడే యూదు సభ్యుడు. రివైవర్ అకాడమీని మస్జీద్ అస్ సున్నా నబావియ్యా నడిపిస్తున్నది. ఈ మసీదు ఉత్తర మియామీలో ఉంది. ఈ మసీదుకు డాక్టర్ ఫాది కబ్లవి (పళ్ల డాక్టర్) మౌల్వీగా పనిచేస్తున్నారు. ఇతడు ఇటీవల ఒక మసీదులో మాట్లాడుతూ యూదుల మీద తీవ్ర వ్యాఖ్యలు చేశాడని ఫైన్ ఆరోపణ. విద్యాశాఖకి ఫైన్ అందించిన ఫిర్యాదులో అంశాలు ఇలా ఉన్నాయి:

'ఇమామ్ కబ్లవీ ఉపయోగిస్తున్న జనహనన భాష ఒక విషయం స్పష్టం చేస్తుంది. అల్లా కోసం యూదులను చంపడం మీ (ముస్లింల) బాధ్యత. అంటే మనం అక్షరాలా భావి ఉగ్రవాదులను తయారు చేయడానికి నిధులు ఇస్తున్నాం. అది కూడా ఇరాన్‌లో కాదు, ఇక్కడే. ఇది వెంటనే ఆగిపోవాలి. అందుకే తక్షణం రివైవర్ అకాడమీని రద్దు చేయాలని కోరుతున్నాను' అని ఫైన్ పేర్కొన్నారు. ఇంతకీ ఈ సంస్థ వెబ్‌సైట్ ఏం చెబుతోంది? సున్నా, ఖురాన్ పునాదిగా సరైన విలువలు, నైతికత, దృష్టితో కూడిన కొత్త తరాన్ని తయారు చేయడమే రివైవర్ అకాడమీ ఉద్దేశంగా ప్రకటించుకుంది. ఇస్లాం నైతిక ప్రమాణాలతో ఉన్న విశ్వ నాయకులను తయారు చేయడం కూడా తన ఆశయంగా అకాడమీ చెప్పుకుంది. సృష్టికర్తకు జవాబుదారీగా ఉంటూ సమాజం పట్ల తన బాధ్యతను నిర్వర్తింప చేయడమే తమ విధి అని కూడా చెబుతోంది. డాక్టర్ కబ్లవీ వివరణ కూడా ఉంది. ఆయన కేవలం ప్రార్థన చేశాడట. యూదులు చేస్తున్న అరాచకాల మీద ఆగ్రహం వ్యక్తం చేశాడట కానీ, యూదుల మీద కాదట. నేను కేవలం ప్రార్థన చేశాను. అందులో హింసను ప్రేరేపించే ఎలాంటి అంశం, ప్రజలను

ఇండీ కూటమి ప్రపంచ రాజకీయ చరిత్రలోనే పెద్ద ప్రహసనం. అది కొన్ని వంశ పారంపర్య వ్యాధులతోనే పుట్టింది. భాగస్వాముల మధ్య విభేదాలు అనే వ్యాధి అందులో మొదటిది. ఇప్పుడు ఆ వ్యాధి కాస్తా భాగస్వాముల మధ్య నుంచి ఆ పార్టీల నాయకుల మధ్య కూడా వ్యాపించింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అను దీదీ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానంలో ఇప్పుడు కనిపిస్తున్నది ఆ వ్యాధే. పశ్చిమ బెంగాల్ చీఫ్ అధీర్ రంజన్ చౌధురి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి, లేదా అవతలికి పోవాలి అని జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మే 18న ముంబైలో హెచ్చరించారు. మమతా బెనర్జీ 24 గంటలలోనే రెండు పిల్లిమొగ్గలు వేసినా ఆమెను గౌరవించాల్సిందేనన్నది ఖర్గే నిశ్చితాభిప్రాయంలా కనిపిస్తున్నది. నేను కూటమికి బయట నుంచి మద్దతు ఇస్తానని (అధికారంలోకి వస్తే) ఒకసారి, కొన్ని గంటలలోనే కాదు కూటమి భాగస్వామినే సుమ అని మమత ప్రకటించారు. అసలు ఇండీ కూటమి అని పేరు పెట్టినదే నేను కదా అని కూడా చెప్పారామె.

ప్రదేశంలోని ఒక సమూహం చేత ధ్రువీకరణ పత్రం తెచ్చుకోవాలి. ఉత్తర ఢిల్లీలోని మంజూ కా తిలాకు చెందిన ఝూలారామ్‌కు అక్కడి ఒక గుడి పూజారి ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. తనకు ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ వ్యక్తులు నడుపుతున్న ఒక ప్రభుత్వేతర సంస్థ ద్వారా ధ్రువీకరణ పత్రం లభించిందని శీతల్‌దాస్ అనే కాందిశీకుడు చెప్పారు. వీరంతా ఒకటే చెబుతున్నారు. వారికి ధ్రువీకరణ పత్రాలు లేవు. ఎందుకంటే ప్రాణాలరచేత పట్టుకుని భారత్‌కు వచ్చిన హిందువులు వారు. ఇంతకాలం నుంచి మురికివాడలలో ఉంటున్నామని, తమ పిల్లలు చదువులకు దూరంగా ఉండిపోయారని, ఎలాంటి అధికారిక పత్రాలు లేకపోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని వాటన్నింటినీ ఇప్పుడు అధిగమిస్తామని వారు చెబుతున్నారు. కొందరు టూరిస్ట్ వీసాల మీద వచ్చి బంధువుల దగ్గర ఉంటున్నారు. సీఏఏ అమలు ఒక చారిత్రక ఘట్టమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ★

చంపమన్న సందేశం ఏవీ లేవు అన్నాడు. అయితే ప్రజానీకం మాత్రం డాక్టర్ కబ్లవీ డెంటిస్ట్ లైసెన్స్‌ను కూడా రద్దు చేయాలని కోరుతోంది. లేకపోతే కొందరికి ప్రమాదమని హెచ్చరించింది. ★

క్రైస్తవ జనాభా కూడా తగ్గింది, ముస్లిం జనాభా పెరిగింది

క్రైస్తవ దేశాల జనాభా1950 నాటికీ, 2015 నాటికీ చాలా మారిపోయింది. 1950లో 93 దేశాలలో క్రైస్తవులు అధిక సంఖ్యాకులుగా ఉంటే, ఇప్పుడు ఆ 93 దేశాలలోని 77 దేశాలలో వారి సంఖ్య 65 ఏళ్ల తరువాత చూస్తే తిరోగమనంలో ఉంది. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (ఈఏసీ-పీఎం) ఇటీవల నివేదికను విడుదల చేసిన సంగతి తెలిసిందే కదా! దాని ప్రకారం భారత్‌లో హిందూ జనాభా 65 ఏళ్లలో దాదాపు 8 శాతం పతనమైంది. ముస్లిం జనాభాలో 14 శాతం పెరిగింది. అంటే ఆ వర్గం జనాభాలో పెరుగుదల 43 శాతం. అదేం చిత్రమో, భారత్‌లో మాదిరిగానే చాలా ముస్లిమేతర దేశాలలో మెజారిటీ మతాల వారి వాటాయే తగ్గిపోతోందని ఆ నివేదిక తేల్చింది. అక్కడ కూడా 1950-2015 మధ్య పెరిగిన ఆయా వర్గాల జనాభా గురించే నివేదిక వెల్లడించింది. ఈ నివేదికను లేదా పత్రాన్ని షామిక్ రవి, అపూర్వ కుమార్ మిశ్రా, అబ్రహాం జోస్ రూపొందించారు. మొత్తం 167 దేశాల వివరాలు ఈ పత్రంలో నమోదు చేశారు. లెక్కలోకి తీసుకున్న 94 క్రైస్తవ దేశాలలో 1950-2025 మధ్య మెజారిటీ జనాభా వాటా తగ్గింది. 77 దేశాలలో ఈ తగ్గుదల కనిపించింది. అదే కాలానికి 38 ముస్లిం దేశాలను చూస్తే 25 దేశాలలో ముస్లింల వాటా పెరిగిన సంగతి తెలుస్తున్నది. కాబట్టి భారత్‌లో హిందువులు, క్రైస్తవ దేశాలలో వారి వాటా తగ్గిపోతున్నదనే చెప్పాలి. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఇందుకు కొన్ని రుజువులు కూడా ఇచ్చింది. 1950లో లెబనాన్‌లో క్రైస్తవులు 51.65 శాతంతో మెజారిటీగా ఉన్నారు. 2015లో ఇది ముస్లిం మెజారిటీ దేశంగా మారింది. ఇప్పుడు లెబనాన్‌లో ముస్లిం జనాభా వాటా 61 శాతం. భారతదేశ జనాభాలో కూడా మెజారిటీ మతస్థులైన హిందువుల వాటా 7.81 శాతం తగ్గింది. తరువాత పేర్కొనదగినది మైన్మార్. అక్కడ మెజారిటీ మతస్థుల వాటా 10 శాతం తగ్గింది.

సార్క్ సభ్య దేశాల జనాభా సమీకరణాలలో వచ్చిన మార్పులను కూడా ఆ పత్రంలో విశ్లేషించారు. భారత్, పాక్, బంగ్లా, నేపాల్, అఫ్ఘనిస్తాన్, శ్రీలంక, మైన్మార్, భూటాన్‌లలో చూస్తే వీటిలో అన్ని ముస్లిం దేశాలలోను మెజారిటీ జనాభాయే పెరిగింది. అయితే మాల్దీవుల పరిస్థితి మాత్రం మినహాయింపు. ఇక్కడ మెజారిటీగా ఉన్న షఫీ ఇ సున్నీ తెగ జనాభా వాటా మొత్తం జనాభాలో 1.47 శాతం తగ్గింది.

బంగ్లాదేశ్‌లో పరిస్థితి అసాధారణంగా ఉంది. 1950 నాటి బంగ్లా జనాభాలో హిందువులు వాటా 66 శాతానికి పడిపోయింది. ఇప్పుడు అక్కడ ఉన్న జనాభాలో హిందువుల వాటా 8 శాతం. 1950లో బంగ్లా జనాభాలో ముస్లిం వాటా 76 శాతం. హిందువులు రెండో అత్యధిక సంఖ్యాకులుగా ఉండేవారు. అంటే 23 శాతం. వారి వాటాయే ఇప్పుడు 8 శాతానికి దిగిపోయింది. 1950లో బంగ్లా జనాభాలో 0.66 శాతం ఉన్న బౌద్ధులు, క్రైస్తవుల వాటా .17 శాతానికి దిగజారింది. ★

కాంగ్రెస్‌లో దీదీ లడాయి

అయితే మమతను అధీర్ రంజన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 'మమత కూటమిలో ఉండాలా లేదా అన్నది నిర్ణయించేది అధీర్ కాదు. ఆ సంగతి నిర్ణయించడానికి ఇక్కడ మేం ఉన్నాం. అంటే కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తుంది. అదే అసలు నిర్ణయం. మేం ఏ నిర్ణయం తీసుకున్నామో దానినే అంతా ఆచరించాలి. దానిని గౌరవించకపోయిన వారు బయటికి వెళ్లిపోవాలి' అని తేల్చారు ఖర్గే. అయితే అధీర్ ఖర్గే మాటను లెక్క చేయబోనన్నట్టే చెప్పారు.'క్రమ శిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా నేను ఈ పోరాటాన్ని ఆపలేను. నా పోరాటం సైద్ధాంతికమైనది. వ్యక్తిగత పోరు కాదు. బెంగాల్‌లో మేం పార్టీని రక్షించదలుచుకున్నాం. బెంగాల్‌లో బీజేపీ, టీఎంపీ రెండూ కుమ్మక్కయిపోయాయి.' అన్నారు అధీర్. ఇక్కడ మమత చాలా స్పష్టంగానే ఉన్నారు. మేం ఢిల్లీలో ఇండియా కూటమి వాళ్లమే. బెంగాల్‌లో మాత్రం కాదు అంటున్నారు. బెంగాల్‌లో మేం కూటమిని ఎందుకు వ్యతిరేకిస్తామంటే అంటే ఒక తర్కం కూడా వినిపించారు. కాంగ్రెస్‌కో, సీపీఎంకో ఓటేస్తే అది బీజేపీకి లాభిస్తుంది కదా అంటున్నారామె. అంటే పరోక్షంగా టీఎంసీకి వేయమనే.

మమతా బెనర్జీ గురించి అధీర్, ఖర్గే వాదోపవాదాలు జరిగిన మరునాడే, అంటే మే 18వ తేదీ అర్ధరాత్రి కోల్‌కతాలోని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం వద్ద ఎవరో ఖర్గే వాల్‌పోస్టర్లను సిరాతో రుద్దేశారు. అంతేకాదు, 'తృణమూల్ కాంగ్రెస్ ఏజెంట్' అంటూ పోస్టర్ మీద తీరికగా వ్యాఖ్య కూడా రాశారు. అయితే తన స్వస్థలం బహరాంపూర్‌లో ఉన్న అధీర్ ఇదంతా విని తీవ్రవిచారం వ్యక్తంచేశారు. దీనిమీద పోలీసులకూ ఫిర్యాదు చేశారు. ★

ఆగ్రాలో మరొక పాలరాతి అద్భుతం

ఆగ్రా అంటే తాజ్‌మహల్ మాత్రమే గుర్తుకు వచ్చేలా చేశారు. అది గొప్ప కట్టడమే. భారతీయ శ్రామికుల కష్టమే. కానీ ఇప్పుడు ఆగ్రాకు సమీపంలో, తాజ్‌మహల్‌కు 12 కిలోమీటర్ల దూరంలో మరొక అద్భుతమైన పాలరాతి కట్టడం తయారైంది. ఇది రాధాస్వామి ఆరాధనా విధాన మూల పురుషుడు పరమ పురుష పూర్ణ ధాని స్వామీజీ మహరాజ్ స్మారక చిహ్నం. తాజ్‌మహల్ కట్టడానికి 22 సంవత్సరాలు పట్టిందని చరిత్ర చెబుతుంది. రాధాస్వామి స్మారక మందిరం కట్టడానికి వందేళ్లు పట్టింది. తాజ్ వలెనే ఇది కూడా పూర్తిగా రాజస్తాన్ నుంచి తెచ్చిన తెల్ల పాలరాతితోనే నిర్మించారు. ఆగ్రాలోనే దయాల్‌బాగ్ అనే చోట స్వామి బాగ్‌లో ఇది కట్టారు. ఇక్కడ ప్రవేశం ఉచితం, కానీ ఫోటోలు తీయడం నిషిద్ధం. ఇదే స్థలంలో మొదట తెల్ల పాలరాతితోనే పూర్ణధాని మహరాజ్ స్మారక చిహ్నం చిన్నదిగా నిర్మించారు. ఆయనకు లక్షలాది మంది భక్తులు ఉన్నారు. అలహాబాద్‌కు చెందిన ఒక వాస్తు శిల్పి 1904లో ఈ నిర్మాణానికి పథక రచన చేశారు. మొదట కొంత నత్తనడక నడిచినా 1922 నుంచి నిర్మాణం వేగంగానే జరిగింది. అంటే కొందరు శిల్పులు, కళాకారుల జీవితం దీని నిర్మాణంలోనే గడిచి పోయింది. మొదట అంతా హస్తకళా నైపుణ్యంతోనే పనులు జరిపినప్పటికీ తరువాత యంత్రాల సాయం కూడా తీసుకున్నారు. ★

కాంగ్రెస్‌కి ఈ సీట్ల ముష్టి ఇంకా ఎంతకాలం?

57 ఏళ్ల నుంచి చూస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ తన భాగస్వాముల నుంచి పోటీ చేసే స్థానాలు ఇలా అడుక్కుంటూ ఉండడమేనా? అని ప్రశ్నించారు తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కె. సెల్వ పెరుంతగయ్. రాష్ట్ర శాసనసభకు 2026లో జరిగే ఎన్నికల నాటికైనా కాంగ్రెస్ బలాన్ని పెంచుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తమిళనాడులో ప్రస్తుతం కాంగ్రెస్‌ను మిత్రపక్షంగా చూసుకుంటున్న డీఎంకే ఈ ప్రకటనతో కన్నెర్ర చేయక తప్పలేదు. మే 15వ తేదీన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు. రెండు ప్రధాన ద్రవిడ పార్టీలు డీఎంకే, అన్నా డీఎంకే పేర్లు ప్రస్తావించకుండానే సెల్వపెరుంతగయ్, 1967 నుంచి ఇప్పటి దాకా, అంటే 57 ఏళ్ల నుంచి పోటీ చేసేందుకు స్థానాలు అడుగుతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలని కూడా ఆయన పిలుపు నిచ్చారు.

అయితే ఆయన ఆశ గొప్పదనే అనుకోవాలి. తమిళనాడులో భాగస్వాముల నుంచి పోటీ కోసం సీట్లు అడిగే స్థితి నుంచి కాంగ్రెస్ తానే వారికి ఇచ్చే స్థితికి చేరుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో కామరాజ్ నాడార్ పాలన తేవడానికి కార్యకర్తలంతా శ్రమించాలని కూడా పిలుపునిచ్చారు. తమిళనాడులో అధికారంలో లేకుండా కాంగ్రెస్ ఆ 57 ఏళ్లు వ్యర్థం చేసిందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. ఆయనకు తమిళనాడులో కాంగ్రెస్ అధికారంలో ఉన్నదన్న సంగతి తెలుసు. బహుశా ఈ తరం వారికి తెలియకపోవచ్చు. 1947 నుంచి 20 ఏళ్ల పాటు మన పార్టీయే తమిళనాడును ఏలిందన్న సంగతిని గుర్తు చేసుకోవాలని కూడా ఆయన కార్యకర్తలను కోరారు. 1967 తరువాత డీఎంకే, అన్నా డీఎంకేల వెంట ఉంటూ వాళ్లు ఇచ్చిన సీట్లలో కాంగ్రెస్ పోటీ చేస్తోంది. అయితే 2004 నుంచి డీఎంకేతో స్థిరంగా కాపురం చేస్తోంది. అయితే ద్రవిడ పార్టీలతో తెగతెంపులు చేసుకోవాలని 1989లో జీకే మూపనార్ గట్టిగా అభిప్రాయపడ్డారు. కానీ సాధ్యపడలేదు.

1996లో ఇదే అంశం మీద కాబోలు మూపనార్ విభేదించి తమిళ మానిల కాంగ్రెస్ ఏర్పాటు చేశారు. తరువాత ఆయనే డీఎంకే అధినేత కరుణానిధితో నాడు పొత్తు పెట్టుకున్నారు. సెల్వపెరుంతగయి ప్రకటన గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎంకే నాయకుడు ఎంకే స్టాలిన్ కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలియచేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ★

భారత చదరంగ పతకాన్ని ప్రపంచస్థాయిలో గత 23 సంవత్సరాలుగా రెపరెప లాడిస్తున్న తెలుగుతేజం కోనేరు హంపి. 37 సంవత్సరాల వయసులోనూ అత్యుత్తమంగా రాణిస్తూ అరుదైన విజయాలతో తన ప్రత్యేకతను నిలుపుకొంటూ వస్తోంది.

తెలుగింటి చదరంగ 'రాణి'!

మేధో క్రీడ చదరంగంలో విశ్వఖ్యాతి సాధించిన భారత మహిళా గ్రాండ్‌మాస్టర్లు అతికొద్దిమంది మాత్రమే కనిపిస్తారు. భాగ్యశ్రీ థిప్సే, విజయలక్ష్మిలాంటి ఒకరిద్దరు ఉన్నా ప్రపంచస్థాయిలో రాణించలేకపోయారు. అయితే 23 సంవత్సరాలుగా భారత్‌కు ఆ లోటును పూడ్చుతూ వచ్చిన గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి గురించి ఎంత చెప్పుకొన్నా అది తక్కువే అవుతుంది.

ఇటీవలే కెనడా వేదికగా ముగిసిన 2024- ఫిడే క్యాండిడేట్స్ ప్రపంచ చదరంగ మహిళల పోటీలలో కోనేరు హంపి రెండోస్థానంలో నిలవడం ద్వారా తెలుగు రాష్ట్రాలకే కాదు... దేశానికే గర్వకారణంగా నిలిచింది.

విజయవాడ నుంచి అంతర్జాతీయస్థాయికి....

1987 మార్చి 31న కృష్ణా జిల్లా గుడివాడలో జన్మించిన కోనేరు హంపి తన తండ్రి అశోక్ తొలిగురువుగా చదరంగ క్రీడలో ప్రవేశించింది. విజయవాడ నగరంలో తన చదరంగ ప్రస్థానం ప్రారంభించి, పదేళ్ల వయసు నుంచి చదరంగ టైటిల్స్ నెగ్గుతూ వచ్చింది. కేవలం 15 సంవత్సరాల చిరుప్రాయంలోనే గ్రాండ్ మాస్టర్ హోదా సంపాదించింది.

క్రీడా కృష్ణి, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

1997లో ఫ్రాన్స్ వేదికగా జరిగిన ప్రపంచ అండర్ – 10 బాలికల టోర్నీలో బంగారు పతకం సాధించడం ద్వారా జైత్రయాత్ర మొదలు పెట్టి, ఆ తరువాత 1998లో అండర్ -12, 1999లో అండర్-12, 2000 సంవత్సరంలో అండర్ -14 విభాగాలలో విశ్వవిజేతగా నిలిచింది. ఏథెన్స్ వేదికగా 2001లో జరిగిన ప్రపంచ జూనియర్ బాలికల విభాగంలో బంగారు పతకం, 2002లో గోవా వేదికగా జరిగిన ప్రపంచ జూనియర్ బాలికల టోర్నీలో రజత పతకం సాధించింది. హైదరాబాద్ వేదికగా 2002లో జరిగిన ప్రపంచకప్ చెస్‌లో సెమీస్ చేరడంతో పాటు రష్యా వేదికగా 2004, 2008 సంవత్సరాలలో జరిగిన ప్రపంచ మహిళల చెస్ పోటీలలో కాంస్య పతకాలు గెలుచుకొంది. 2010 ప్రపంచ మహిళల టోర్నీలో కాంస్య, 2011 ప్రపంచ పోటీలలో రజత పతకాలు గెలుచుకోడం ద్వారా ప్రపంచ అత్యుత్తమ మహిళా గ్రాండ్‌మాస్టర్లలో ఒకరిగా గుర్తింపు సంపాదించింది.

బిడ్డ తల్లిగా ప్రపంచ ర్యాపిడ్ టైటిల్...

2001లో ప్రపంచ జూనియర్ బాలికల టైటిల్ సాధించిన హంపి మరో ప్రపంచ టైటిల్ కోసం 18 సంవత్సరాలపాటు వేచిచూడాల్సి వచ్చింది. 2019 ప్రపంచ మహిళల ర్యాపిడ్ టైటిల్ గెలుచుకోడం ద్వారా చరిత్ర సృష్టించింది. ఓ బిడ్డకు తల్లిగా 32 సంవత్సరాల వయసులో హంపి ఈ ఘనత సాధించింది.

తాను ఓ బిడ్డకు తల్లిగా, కుటుంబసభ్యుల సహకారంతోనే ప్రపంచ టైటిల్ నెగ్గగలిగానని, ఇదో మధురానుభూతి అని, ఈ ఘనత తన కుటుంబ సభ్యులకే దక్కుతుందని కోనేరు హంపి ప్రకటించింది.

2024 ప్రపంచ క్యాండిడేట్స్ చెస్ లో రన్నరప్ గా...

కెనడాలోని టొరొంటో వేదికగా జరిగిన 2024- ప్రపంచ క్యాండిడేట్స్ మహిళల టోర్నీలో మరో ఏడుగురు ప్రపంచ మేటి మహిళా గ్రాండ్ మాస్టర్లతో పోటీ పడి హంపి రెండోస్థానం దక్కించుకొంది. చైనా జోడీ టింగ్ జీ లీ, జోంగ్ ఈ టాన్, ఉక్రెయిన్ గ్రాండ్ మాస్టర్ అన్నా ముజిచుక్, అలెగ్జాండ్రా గోర్యచికినా, కత్రినా లాగ్నో, నూర్గుల్ సాలిమోవ్, వైశాలీ ప్రత్యర్థులుగా సాగిన ఈ 14 రౌండ్ల సమరంలో హంపి 9 పాయింట్లు సాధించింది. లీ, వైశాలీ సైతం 9 పాయింట్ల చొప్పున సాధించినా.. మెరుగైన టై బ్రేక్ పాయింట్లతో రెండోస్థానం దక్కించుకొంది. మొదటి 7 రౌండ్లు ముగిసే సమయానికి 2.5 పాయింట్లతో వెనుకబడిన హంపి.. ఆ తర్వాతి ఏడురౌండ్లలో తన అనుభవాన్నంతా ఉపయోగించి ఆడి మరో 6.5 పాయింట్లు సాధించడం ద్వారా పుంజుకోగలిగింది. ప్రపంచ క్యాండిడేట్స్ చెస్ టోర్నీలలో రజత పతకం సాధించడం గ్రాండ్ మాస్టర్ హంపికి ఇది రెండోసారి. ఆసియా క్రీడలు, చెస్ ఒలింపియాడ్ టోర్నీలలో సైతం దేశానికి పతకాలు అందించిన ఘనత హంపికి మాత్రమే ఉంది.

2006 దోహా ఆసియా క్రీడల చెస్‌లో హంపి జంట స్వర్ణాలు గెలుచుకొంది. మహిళల వ్యక్తిగత విభాగంలో బంగారు పతకంతో పాటు మిక్స్‌డ్ టీమ్ గోల్డ్ ను సైతం అందుకొంది. 13 ఏళ్ల విరామం తరువాత హాంగ్జు వేదికగా జరిగిన గత ఆసియా క్రీడల టీమ్ విభాగంలో ఓ పతకం గెలుచుకోగలిగింది. ఆసియాక్రీడల్లో దేశానికి మూడు పతకాలు సాధించిన రికార్డు హంపికి మాత్రమే ఉంది. గత 27 సంవత్సరాలుగా చదరంగమే ఊపిరిగా భావించిన హంపిని భారత ప్రభుత్వం పద్మశ్రీ, అర్జున పురస్కారాలతో సత్కరించింది.

నాటి రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలామ్ నుంచి పద్మశ్రీ అందుకోవడం క్రీడాజీవితంలో ఓ తీపిజ్ఞాపకంగా మిగులుతుందని హంపి అంటారు. ఓ బిడ్డకు తల్లిగా, గృహిణిగా కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రపంచ చదరంగంలో తన ఉనికిని కాపాడుకొంటూ రావటమే కాదు..పతకాలు సైతం సాధిస్తున్న తెలుగుతేజం హంపి దేశంలోని నవతరం అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలుస్తారు. ★

జైనూరు ఉదంతం: కో

హైదరాబాద్ శివార్లలోని చెంగిచర్ల వద్ద ముస్లిం మూకలు రెచ్చిపోయిన ఘటన రాష్ట్ర ప్రజలు మరచిపోక ముందే, పార్లమెంట్ పోలింగ్ రోజు, పట్టపగలు కొమురం భీం-ఆసిఫాబాదు జిల్లా, జైనూరు మండలంలోని వడ్డెర బస్తీ మీద ముస్లిం మూకలు మళ్లీ రెచ్చిపోయాయి. ఈ మూక దాడి, హింస సంచలనం రేపాయి. యథాప్రకారం పైకి వేరే కారణాలు చెబుతున్నా, బస్తీవాసులు బీజేపీ మద్దతుదారులు కావడమే ముస్లిం మూకలకు కన్నెర్ర అయిన మాట వాస్తవం. బడుగువర్గాల హిందువులు కూడా తమ అస్థిత్వాన్ని ప్రకటించడం ముస్లిం మతోన్మాదులకు కంటగింపుగా ఉందనీ, దానితోనే ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మతోన్మాదులు చిన్న చిన్న కారణాలు చూపి వారిపై హింసకు తెగబడుతున్నారనీ హిందూ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

గొడవ ఎలా మొదలయింది?

మే 13, 2024న వడ్డెర బస్తీవాసులంతా ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో రోడ్డుపై నడుస్తున్న ఓ యువకుడిని ఒక ద్విచక్ర వాహనదారు గుద్ది గాయపరిచాడు. వారిద్దరి మధ్య ఘర్షణ జరిగి, కొట్టుకున్నారు.స్థానికులు సర్దిచెప్పడంతో ఘటనా స్థలం నుంచి ఆ ఇద్దరూ వెనుదిరిగారు. వడ్డెర బస్తీ రోడ్డు ఆ రోజు బాగా రద్దీగా ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఇది జరిగిన గంటకే 500 నుంచి 600 మంది ముస్లింలు ఇనపకడ్డీలు, కర్రలు, కత్తులు, గొడ్డళ్లతో బస్తీ మీద దాడికి దిగారు. కొన్ని వార్తల ప్రకారం దాడికొచ్చిన వారిలో ఒక వ్యక్తి బస్తీకి చెందిన ఆరుమాసాల చిన్నారిని విసిరేశాడు. అయితే ఆ చిన్నారికి ఏమీ కాలేదు. ఆఖరికి అటుగా వెళుతున్న వారినీ, గొడవేమిటో అని పరిశీలిస్తున్న ఒక ఎస్‌టీ వర్గీయుడినీ కూడా ముస్లిం మూకలు విడిచిపెట్టలేదు. స్థానికి మీడియా సమాచారం ప్రకారం వడ్డెర బస్తీకి చెందిన బైలమేతుల గంగారామ్, ఎన్. పరశురామ్, మర్సికోలు లక్ష్మణ్ (గోండు గిరిజనుడు) బాగా గాయపడ్డారు. వీరిలో లక్ష్మణ్ పరిస్థితి విషమంగా ఉండడంతో జైనూరు ఆసుపత్రికి ఆపై ఆదిలాబాద్, చివరికి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. సంగతి తెలిసిన వెంటనే ఆదిలాబాద్ ఎమ్మెల్యే (బీజేపీ) పాయల్ శంకర్ సంఘటనా స్థలానికి వెళ్లారు. దాడి చేసిన వారి మీద 24 గంటలలోగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇంతవరకు 13 మంది ముస్లింలను, బస్తీకి చెందిన ఏడుగురు హిందువులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పలువురు పరారీలో ఉన్నారు.

బీజేపీ మద్దతుదారులు కావడం వల్లే

సంఘటన జరిగిన కొద్దిసేపటికి అక్కడికి వెళ్లిన ప్రత్యక్ష సాక్షి విజయ ఆర్గనైజర్‌కు చెప్పిన వివరాల ప్రకారం దారుణమైన విధ్వంసం జరిగింది. బస్తీ వాసులంతా బీజేపీ సభ్యులు కావడమే దాడి వెనుక అసలు కారణమని కూడా విజయ అభిప్రాయపడ్డారు. ఇటీవలి కాలంలో ముస్లిం మూకలు చిన్న చిన్న కారణాలతో దిగువ తరగతి హిందువుల మీద దాడులకు దిగడం సర్వసాధారణంగా మారిందని విశ్వహిందూ పరిషత్ నాయకుడు డాక్టర్ రావినూతల శశిధర్ ఆరోపించారు. ఈ సంవత్సరం మార్చి 24న మేడ్చెల్- మల్కాజ్‌గిరి జిల్లాలోని చెంగిచర్లలో దాడి కూడా పథకం ప్రకారం చేసినదేనని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

వీహెచ్‌పీ ఫిర్యాదు

జైనూరులో హిందువులపై జరిగిన మూక దాడి గురించి తెలంగాణ విశ్వహిందూ పరిషత్ జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలోని వడ్డెర బస్తీ మీద పోలింగ్ రోజు, మే 13న ఈ దాడి జరిగింది. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వీహెచ్‌పీ తెలంగాణ సంయుక్త కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మే 17న కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు.

హక్కుల కమిషన్ స్పందన

కొమురం భీం-ఆసిఫాబాద్ జిల్లాలో వడ్డెరబస్తీ మీద ముస్లిం మతోన్మాదులు చేసిన దాడి ఘటన మీద జాతీయ మానవ హక్కుల సంఘం వెంటనే చర్యలకు ఉపక్రమించింది. దాడితో సంబంధం ఉన్నవారిపై వెంటనే చర్యలు తీసుకుని తమకు నివేదిక సమర్పించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్‌ను కమిషన్ ఆదేశించింది. బాధితులకు తగిన వసతులు కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్‌కు సూచించింది. డాక్టర్ రావినూతల శశిధర్ ఫిర్యాదు మేరకు ఈ ఆదేశాలు వచ్చాయి. పోలింగ్ రోజు మే 13న ఒక పథకం ప్రకారమే కొందరు ముస్లింలు వడ్డెర బస్తీపై కర్రలు, కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసి పిల్లలు వృద్ధులు అన్న విచక్షణ లేకుండా దాడి చేశారని శశిధర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. పట్టపగలు 12 గంటలకే ముస్లిం దుండగులు ఈ దురాగతానికి పాల్పడ్డారు.

హద్దు మీరుతున్న ముస్లిం ముష్కరులు

నిన్నటిదాకా బీఆర్ఎస్ తెలంగాణలో అధికారంలో ఉంది. దీనికి మజ్లిస్ తైనాతీగా పనిచేసింది. రౌహింగ్యాలు, అక్రమవలసదారులు తెలంగాణలో ఎక్కువగా ఉనికిని చాటుకుంటున్నారన్న ఆరోపణ కూడా ఇటీవల గట్టిగా వినిపిస్తున్నది. అస్సాంలో బంగ్లా నుంచి వలస వచ్చిన ముస్లింలు స్థానికులైన గిరిజనుల మీద, బడుగవర్గాల హిందువుల మీద హింసకు పాల్పడి, అడవులను ఆక్రమించుకుంటున్నట్టు వింటున్నాం. ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్నదీ అదే అంటే అతిశయోక్తి కాదు. ఆదివాసీలు చేసిన తీర్మానాలు, చేస్తున్న డిమాండ్లు అందుకు అద్దం పడుతున్నాయి. ఆదివాసి

త్త పాఠాలు

యువకుడు మర్సుకోల లక్ష్మణ్‌పై గిరిజనేతర వర్గం దాడి చేయడం ఆదివాసీ అస్థిత్వంపై జరిగిన దాడేనని వారు విమర్శిస్తున్నారు. ఆదివాసీ సమాజంపై దాడిచేసినవారు, దాడి చేయించిన వారు ఎంతటివారైనా వారిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం, హత్యానేరం కింద వెంటనే కేసు పెట్టాలని వారు పోలీస్ శాఖను కోరారు.

రాయి సెంటర్ కమిటీ తీర్మానం

జైనూర్ దాడికి నిరసనగా ఇటీవల కొమరం భీం జిల్లా సిర్పూర్-యు మండలంలో మహగావ్

శ్రీగోండ్వానా పంచాయితీ రాయి సెంటర్ కమిటీ సమావేశమైంది. దోషులను పట్టుకోవాలని కోరుతూ తీర్మానాలు చేసి పోలీసు ఉన్నతాధికారులకు అందించింది. ఇలాంటి ఘటనలు ఏజెన్సీలో పునరావృతం కాకుండా చూడాలని కోరింది.

ఆదివాసీ న్యాయవ్యవస్థ వంటి రాయి కమిటీ చర్చించిన అంశాలను, డిమాండ్లను తీర్మానాల రూపంలో పోలీసువారికి ఇచ్చామని, కానీ పోలీసుల వైఖరి తమకు నిరాశను మిగిల్చిందని వారు వాపోయారు. విన్నపాలను నిశితంగా పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాల్సి ఉండగా అదేమీ జరగలేదని ఆదివాసీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ప్రశాంత వాతావరణం ఏర్పడే వరకు జైనూర్ మార్కెట్‌ను కొన్ని రోజులు మూసివేయాలని తీర్మానంలో ప్రధానంగా కోరినా పోలీసుశాఖ ప్రక్కన పెట్టింది. అంతేకాదు, మార్కెట్ మూసివేయాలని ఎవరైనా అలజడి చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పడంలో అంతర్యం ఏమిటని ఆదివాసీలు ప్రశ్నిస్తున్నారు. ఇది దాడి చేసిన వర్గాన్ని వెనుకేసుకు రావడమే. బాధితులైన ఆదివాసీల పక్షాన అధికారులు నిలబడటం లేదనేది స్పష్టంగా కనిపిస్తోందని ఆదివాసులు తేల్చి చెబుతున్నారు.

రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ ఏరియాలో భాగంగా ఆదివాసులకు అనేక హక్కులు ఉన్నప్పటికీ అందుకు సంబంధించిన చట్టాలను సైతం అధికారులు, ప్రభుత్వం గౌరవించడం లేదని ఆదివాసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఏకపక్షంగా, మరో వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని గూడెం గ్రామాలలో చర్చ జరుగుతోంది. పోలీసు వ్యవస్థకు 1/70, పెసా చట్టాల పట్ల అవగాహన ఉన్నప్పటికీ, కావాలని చేస్తున్నారా? తెలియక చేస్తున్నారా? అనే సందేహం ఉందన్నారు ఆదివాసీలు. తమ హక్కులు, చట్టాలకు లోబడి చట్టాలను గౌరవిస్తూ ఈ ప్రాంతంలో పోలీసు వ్యవస్థ పనిచేయాలి కానీ, ఇలా జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులే చట్టాన్ని నిర్వీర్యం చేయడమేమిటని నిలదీస్తున్నారు.

ఆదివాసులు తీర్మానాలలోని అంశాలు

మే 18, 2024న సిర్పూర్, లింగాపూర్, జైనూర్‌లోని గోండ్వానా పంచాయితీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో ఆదివాసులు చేసిన తీర్మానంలోని అంశాలు.

1. ఏజెన్సీ మండలాలు సిర్పూర్, జైనూర్, లింగపూర్ మండలాలలో 1/70 పెసా చట్టాలను ప్రభుత్వ అధికారులు పకడ్బందీగా అమలు చేయాలి.
2. మర్సుకోల లక్ష్మణ్‌పై దాడి చేసిన ముస్లిం, గిరిజనేతరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం అతని కుటుంబానికి రూ. 10 లక్షలు, నాణ్యమైన వైద్యం అందించాలి.
3. మసీదుల పరిమితిని తగ్గించాలి.
4. అక్రమంగా వలన వచ్చిన గిరిజనేతర ముస్లింలను మైదాన ప్రాంతానికి పంపాలి.
5. ఐస్‌క్రీం, ఇతర వ్యాపారాల కోసం వచ్చే ముస్లింలను గ్రామాలలో ప్రవేశించనివ్వరాదు. వారు అక్కడ ఎలాంటి వ్యాపారం చేయకూడదు.
6. వలస వచ్చినవారు ఆక్రమించిన భూములను ఐటీడీఏ కోర్టు ద్వారా తిరిగి ఆదివాసీలకు అప్పగించాలి.
7. కత్తులతో, కర్రలతో ఏజెన్సీ ప్రాంతం జైనూర్‌లో భయానక వాతావరణం సృష్టించి ఆదివాసీ యువకుడు మర్సుకోల లక్ష్మణ్‌పైన దాడి చేసిన ముస్లింలపై అట్రాసిటీ, హత్యానేరం కింద కేసులు నమోదు చేయాలి.
8. జైనూరులో ఉన్న ఆదివాసీలపై దాడి చేసి, బీభత్సం సృష్టించిన ముస్లింలకు ఈ ప్రాంతంలో జీవించే హక్కు లేదు. వారిని మైదాన ప్రాంతానికి పంపే బాధ్యత ప్రభుత్వాలే వహించాలి.

ఏజెన్సీలోకి వారికి ప్రవేశం లేదు

ఏజెన్సీ ప్రాంత హక్కులు, చట్టాలకు భంగం కలిగించడమే కాకుండా ఏజెన్సీలో అక్రమ వ్యాపారాలు చేస్తూ, ఆదివాసి జాతి అస్థిత్వంపై దాడి చేయడం రాజ్యాంగం విరుద్ధమని ఆదివాసీ నేతలు స్పష్టం చేశారు. అల్లరిమూకలపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆదివాసులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. తాము నిరసన తెలుపకూడదా? భావ ప్రకటనా స్వేచ్ఛ ద్వారా సమాజానికి జరిగిన అన్యాయంపై మాట్లాడవద్దా? చట్టం ఏం చెబుతుందో పోలీసువారే చెప్పాలని అడిగారు. ధర్నాలు చేస్తే అరెస్టు చేస్తామంటున్న పోలీసులు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఓ వర్గం దాడి చేస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన, పోలీసుశాఖ పైన లేదా? అని ప్రశ్నించారు. నేరం చేసిన ఎంతో మంది తప్పించుకు తిరుగుతున్నారని, కొందరు కళ్లెదురుగానే ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆదివాసుల గొంతు కట్టడి చేయమని ఏ రాజ్యాంగ సూత్రం చెబుతుందని అడిగారు.

దాడి స్వరూప స్వభావాలను బట్టి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ / కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్లపైన, కొమురం భీం జిల్లా పోలీసు ఉన్నతాధికారులపైన కూడా విచారణ జరిపించాలని ఆదివాసీ నేతలు డిమాండ్ చేశారు. జైనూర్ ఘటన నేపథ్యంలో ఆదివాసిల డిమాండ్లను, సమస్యలను ప్రభుత్వానికి తెలపకుండా, ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఏకపక్షంగా అవతలి వర్గం చెప్పినట్లు నడుచు కోవడంపై ఆదివాసులందరం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ పరిణామాలపై రాష్ట్ర గవర్నర్, కేంద్ర, రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ-కమీషన్లు, మానవ హక్కుల కమీషన్లు స్పందించాలని, అవసరం అయితే కోర్టు సైతం సుమోటోగా కేసు తీసుకోని ఆదివాసీల హక్కులను పరిరక్షించి చట్టాలను అమలు చేయాలని, గోండ్వాన రాయి సెంటర్‌లో ఆదివాసీలు చేసిన తీర్మానాలను తక్షణమే అమలు చేసేలా జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వాలని ఆదివాసీలు కోరుతున్నారు. ఏ విధంగా చూసినా జైనూరు వడ్డెర బస్తీ ఉదంతం హిందూ సమాజానికి కొత్త పాఠాలు నేర్పుతుంది. ఆదివాసీలను హిందువులుగా పరిగణించడానికే కాదు, గొంతెత్తడానికి కూడా ముస్లిం మతోన్మాదులు అంగీకరించలేకపోతున్నారు. ఇదీ విభజించే కుట్ర. ★

తెలుసుకుందాం

చాముండేశ్వరి దేవాలయం

కర్ణాటకలోని మైసూరు జిల్లా కేంద్రంలో ఈ ఆలయం కొలువుదీరింది. దుష్టులకు భయాన్ని కలిగించే రూపంలో చాముండేశ్వరీ దేవీ ఈ ఆలయంలో పూజలందుకుంటున్నది. ఈ దేవతను పార్వతి అని, శక్తి అని, దుర్గ అని అనేక రకాల పేర్లతో పిలుస్తుంటారు. ఈ క్షేత్రాన్ని 12వ శతాబ్దంలో హోయసల పాలకులు నిర్మించారని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడి గోపురాన్ని 17వ శతాబ్దంలో విజయనగర పాలకులు నిర్మించారు.

కథ

ఒక్క తప్పునకు మూడు శిక్షలు!

ఒక అబ్బాయి ఉల్లిపాయలు దొంగతనం చేస్తుంటే ఊళ్లో వాళ్లు ఆ అబ్బాయిని పట్టుకొని న్యాయమూర్తి దగ్గరకు తీసుకెళ్లారు.

దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి..ఆ అబ్బాయికి తెలివిగా శిక్షను విధించి, బుద్ధి చెప్పాలనుకున్నాడు.

ఆ అబ్బాయికి మూడు శిక్షలు విధించి, వాటిలో ఒకదానిని మాత్రమే ఎంపిక చేసుకోవాలని సూచించాడు.

వాటిలో మొదటిది– దొంగిలించిన ఉల్లిపాయలన్నీ ఒకేసారి తినడం, రెండోది– వంద కొరడా దెబ్బలు భరించడం, మూడోది– జరిమానా చెల్లించడం.

ఆ అబ్బాయి ఏ మాత్రం ఆలోచించ కుండా వెంటనే 'ఉల్లిపాయలు తినేస్తాను' అన్నాడు.

ఉల్లిపాయలు తినడం మొదలుపెట్టాడు. కాని ఒక్కటి కూడా పూర్తిగా తినకుండానే కళ్లల్లోంచి, ముక్కులో నుంచి నీరు కారడం మొదలైంది.

అయినా మొండిగా ఇంకో రెండు తిన్నాడు. కాని ఇక వీలు కాలేదు.

పద్యం

అనఘునికైనఁజేకుఱు ననర్ఘుని గూడి చరించినంతలో
మన మెరియంగ నప్పుఁడవమానము కీడు ధరిత్రియందునే
యనువునినైనఁ దప్పవు యథార్థము తానది యెట్టులన్నచో
నినుమునుగూర్చి యగ్ని నలయింపదె సమ్మెట పెట్టు భాస్కరా!

భావం : భాస్కరా! ఇనుముతో కలిసియున్న అగ్నికి సమ్మెటపోటు పడినట్లుగా లోకము నందు తగనివానితో స్నేహము చేయుచూ సంచరించు వానికి, ఎంతటి సద్గుణ వంతునకైననూ నేదియో నొక సమయాన అవమానం, హాని, కలుగును. ఇయ్యది తప్పనిసరిగా గుర్తించుకొనును.

శ్లోకం

'ధర్మ కీర్తి ద్వయం స్థిరమ్'
'అస్థిరం జీవితం లోకే అస్థిరే ధన యౌవనే
అస్థిరాః పుత్ర దారాశ్చ ధర్మ కీర్తి ద్వయం స్థిరమ్'

భావం : లోకంలో శాశ్వతంగా నివసించలేం. ధనం, యౌవనం కలకాలం నిలవవు. భార్యాపిల్లలూ అస్థిరమే. దక్కించుకున్న ధర్మం, ఆర్జించిన పేరు ప్రతిష్ఠలే శాశ్వతం.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

అసోం	పాట్నా
బిహార్	పనాజి
ఛత్తీస్‌గఢ్	గౌహతి
గోవా	రాంచీ
జార్ఖండ్	రాయ్‌పూర్

జవాబులు : అసోం–గౌహతి, బిహార్–పాట్నా, ఛత్తీస్‌గఢ్–రాయ్‌పూర్, గోవా–పనాజి, జార్ఖండ్–రాంచీ

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

శ్రీప్రకాశ

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడు. ఆగస్ట్ 3, 1890న యూపీలోని వారణాసిలో జన్మించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమంలో పాల్గొన్నందుకు అరెస్టై, 1942 నుండి 1944 వరకు జైలు శిక్షను కూడా అనుభవించారు. స్వాతంత్ర్యా నంతరం పాకిస్తాన్‌లో భారతదేశ మొదటి హైకమిషనర్‌గా నియమితులయ్యారు. 1949 నుండి 1962 వరకు వివిధ రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేశారు. జూన్ 23, 1971న తుదిశ్వాస విడిచారు.

జనరల్ నాలెడ్జ్

1. 'ఛలో ఢిల్లీ' అనే నినాదాన్ని మొట్టమొదటి సారిగా ఇచ్చిన నేత ఎవరు?
2. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి ఎవరు?
3. అగ్ని ప్రమాదం సమయంలో ఫోన్ చేయాల్సిన హెల్ప్ లైన్ నంబర్ ఏది?

జవాబులు: 1. సుభాష్ చంద్రబోస్ 2. టంగుటూరి ప్రకాశం పంతులు 3. 101

'ఇది కాదు, కొరడా దెబ్బలే తింటాను' అని న్యాయమూర్తికి విన్నవించుకున్నాడు.

సైనికులు కొరడాలతో కొట్టడం మొదలుపెట్టారు. ఆ దెబ్బల నొప్పిని తట్టుకోలేకపోయాడు.

'బాబోయి! బాబోయి! జరిమానా కట్టేస్తాను, ఆపండి!' అని ఏడుపు మొదలెట్టాడు. ఏడుస్తూనే జరిమానా చెల్లించాడు.

దీనిని బట్టి ఆ అబ్బాయి తన తప్పు తెలుసుకున్నాడు. దొంగతనం చేస్తే ముప్పతిప్పలు తప్పవని గ్రహించాడు. ఆ తరువాత ఆ అబ్బాయి ఎప్పుడూ దొంగతనం చేయలేదు ★

మెదడుకు మేత

ఒళ్లంతా ముళ్లే..
కానీ రత్నాల్లాంటి బిడ్డలు..
ఏమిటది?

జవాబు : మొక్కజొన్న

మంచిమాట

ఆత్మాభిమానమే అన్ని సుగుణాలకు ఆధారం

వారఫలాలు

27 మే-02 జూన్ 2024

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. శుభకార్యాల నిర్వహణపై దృష్టి సారిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు గతం కంటే కొంత మెరుగైన లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. రాజకీయవేత్తలకు మనశ్శాంతి చేకూరుతుంది. కళాకారులు, రచయితలు పట్టుదలతో కొన్ని విజయాలు సాధిస్తారు. 27,28 తేదీలలో వృథా ఖర్చులు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆదాయం పెరిగి ఉత్సాహంగా గడుపుతారు. ఆప్తుల నుంచి శుభవార్తలు అందుతాయి. అత్యంత చాకచక్యంగా కొన్ని సమస్యలు పరిష్కరించుకుంటారు. వాహన, గృహయోగాలు. వివాహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. వ్యాపారులు మునుపటి కంటే ఎక్కువ లాభాలు అందుకుంటారు. కళాకారులు, రచయితలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 28,29 తేదీలలో మానసిక అశాంతి. కుటుంబంలో ఒత్తిడులు. ఆదిత్య హృదయం పఠించండి



మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. శత్రువులు స్నేహితులుగా మారి సహకరిస్తారు. రాబడి కొంత పెరిగి అవసరాలు తీరతాయి. వ్యాపారులకు వివాదాలు సర్దుకుంటాయి. పరిశోధకులు, రచయితలకు ముఖ్య సమాచారం అందుతుంది. 30,31 తేదీల్లో శారీరక రుగ్మతలు. సోదరులతో కలహాలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.



కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఆదాయం కొంత నిరాశ పర్చినా అవసరాలకు లోటు ఉండదు. కొన్ని కాంట్రాక్టులు దక్కించుకుంటారు. ఒక ప్రకటన నిరుద్యోగులకు ఊరటనిస్తుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు భాగస్వాములతో వివాదాలు సర్దుబాటు కాగలవు. కళాకారులకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. క్రీడాకారులు, వైద్యులయత్నాలు సఫలం. జూన్ 1,2 తేదీలలో బంధువులతో తగాదాలు. అనారోగ్యం. నృసింహస్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

నేర్పు, ఓర్పుగా కొన్ని వివాదాల నుంచి బయట పడతారు. పవిద్యార్థులకు విజయాలు. కుటుంబంలో శుభకార్యాల హడావిడి. మీ ఆశయాలు నెరవేరే సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు దక్కుతాయి. ఉద్యోగులకు వివాదాలు సర్దుకుంటాయి. రాజకీయవేత్తలకు మరింత ప్రోత్సాహం. క్రీడాకారులకు కొత్త ఆశలు. 27,28 తేదీల్లో శారీరక రుగ్మతలు. విష్ణు ధ్యానం చేయండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

పరిస్థితులు అనుకూలించి ముందుకు సాగుతారు. ఉద్యోగాన్వేషణలో విజయం సాధిస్తారు. భూవివాదాలు పరిష్కరించుకుంటారు. భూములు కొనుగోలు చేస్తారు. కొత్త నిర్ణయాలతో ముందుకు సాగుతారు. ఉద్యోగులు ఉన్నతపోస్టులు పొందుతారు. పారిశ్రామికవేత్తలకు శుభవార్తలు. రచయితల యత్నాలలో పురోగతి ఉంటుంది. 29,30 తేదీల్లో మానసిక ఆందోళన. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాల నుంచి శుభవార్తలు అందుతాయి. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు దక్కించుకుంటారు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు మరింత లాభాలు. రాజకీయవేత్తలు ప్రజాదరణ పొందుతారు. రచయితలు, కళాకారులకు నూతనోత్సాహం. 29, 30తేదీలలో దూర ప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆదాయం తగ్గి ఇబ్బంది పడతారు. చేపట్టిన కార్యక్రమాలలో ప్రతిబంధకాలు ఏర్పడవచ్చు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆస్తుల వ్యవహారాలలో వివాదాలు నెలకొంటాయి. వ్యాపారులకు కొత్త సమస్యలు నెలకొనే సూచనలు. ఉద్యోగులకు పని ఒత్తిడులు. కళాకారులకు కొన్ని అవ కాశాలు చేజారతాయి. పరిశోధకులు, వైద్యుల కృషి ఫలిస్తుంది. 31 జూన్ 1తేదీల్లో వాహనయోగం. దేవీస్తుతి మంచిది.



ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఉత్సాహంగా కార్యక్రమాలు పూర్తి చేస్తారు. ఆత్మీయుల అభిమానం పొందుతారు. గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు. భూవివాదాలు తీరతాయి. వ్యాపారులకు విస్తరణ కార్యక్రమాలు అనుకూలిస్తాయి. పారిశ్రామికవేత్తలకు సంతోషకర సమాచారం. విద్యార్థులు, క్రీడాకారులకు అవకాశాలు పెరుగుతాయి. జూన్ 1,2 తేదీలలో అనారోగ్యం. హనుమాన్ ఛాలీసా పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆదాయం మరింత మెరుగుపడుతుంది. ఆస్తుల విషయంలో ఒప్పందాలు చేసుకుంటారు. ఆరోగ్య సమస్యలు కొంత చికాకు పరుస్తాయి. బ ఒక వివాదం నుంచి గట్టెక్కుతారు. ఉద్యోగులకు అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. కళాకారులు ఇంతకాలం పడిన శ్రమ ఫలిస్తుంది. క్రీడాకారులు ఉత్సాహవంతంగా ఉంటుంది. 29,30తేదీల్లో కుటుంబంలో చికాకులు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆదాయం కొంత నిరుత్సాహపరుస్తుంది. అయితే అవసరాలకు ఇబ్బందులు ఉండవు. శుభకార్యాలకు ప్రణాళిక సిద్ధం చేస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు కలసివస్తాయి. వ్యాపారులకు కొత్త భాగస్వాములు జతచేరతారు. ఉద్యోగులు మార్పులకు సిద్ధంగా ఉండాలి. రచయితలు, క్రీడాకారులకు సంతోషకర సమాచారం. 28,29తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ఆంజనేయ దండకం పఠించండి.



మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

కొన్ని సమస్యలను అత్యంత నేర్పుగా పరిష్కరించుకుంటారు. విద్యార్థులు ప్రతిభను నిరూపించుకుంటారు. వాహనాలు కొనుగోలు చేస్తారు. అదనపు ఆదాయం సమకూరి ఊరట చెందుతారు. ఆరోగ్యపరంగా కొద్దిపాటి చికాకులు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారులు లాభాలబాటలో పయనిస్తారు. క్రీడాకారులు, వైద్యులకు నూతనోత్సాహం. 30,31 తేదీల్లో మానసిక ఆందోళన. సోదరుల నుంచి విమర్శలు. విష్ణుధ్యానం చేయండి.

పదరసం-465



ఆధారాలు

అడ్డం

1) అరటిపళ్ళలో ఒక ప్రియమైన రకం (5)

4) ఒకరి పక్షాన పాల్గొనేవాడు తిరగబడ్డాడు (4)

7) ఇది బయటపడటమంటే మోసాలు లోపాలు తెలియడం (3)

8) ప్రజా ప్రతినిధుల దిగువ సభ (5)

10) బాల వ్యాకరణకర్త చిన్నయ సూరి ఇంటిపేరు (4)

12) లోపించినది, దొంగ సొత్తు (2)

15) అటు నుంచి జాగ్రత్త (2)

17) చైనా ఆక్రమించిన టిబెట్‌లోని ఒక పవిత్ర సరస్సు (7)

19) దురద, తృప్తిలేని గొణుగుడు (2)

20) వరసైనవాడు (2)

21) కాటకం (3)

23) ఇష్టం వచ్చినట్లు (3)

24) అప్రమత్తంగా ఉండడం (5)

25) వేళ్ళుమూసి బిగించిన చేయి, ముష్టి (4)

నిలువు

1) వ్యర్థం (గ్రామ్యంలో) (5)

2) తలక్రిందులైన వరస (4)

3) పైకొచ్చిన మంగళసూత్రం (2)

5) పైకి ఎక్కడానికి దీనిని వాడతారు (3)

6) గొప్పతనం, జ్ఞానం (3)

8) ఆశ్చర్యం (2)

9) కడలి (3)

11) గొడవ (3)

13) పైకి ముగింపు (3)

14) నాజూకు, సుకుమారం (3)

16) శ్రీకృష్ణుడు బోధించిన జీవనమార్గం (5)

18) సక్రమం (3)

19) సొంపు, మృదుత్వం సరిగా లేదు (4)

21) సరస్వతీ అమ్మవారి వీణ (3)

22) అంద విహీనమైన వ్యక్తి (3)

24) దయ (2)

పదరసం - 464 సమాధానాలు

క్రో[1]	ధి[2]		ని[3]	క్క	చ్చి[4]			రా[5]	శి
	క్కా		మ్మ		క[6]	ర	క్కా	య	
పో[7]	రం	బో[8]	కు		క			బా	
చి		ళా		బా[9]		అ[10]	ప	రం	జి[11]
కో		శ[12]	ర	ణా	గ	తి			త్తు
లు[13]	ప్ప	క		మ		శ[14]	తా	బ్దం[15]	
		రు[16]	ము	తి		యో		శ్శ	
పు[17]	రు	డు			యు[18]	క్తి		ని[19]	ప్పు[20]
క			రం[21]		ద్ధం		కా[22]		డు
త్రి[23]	శం	కు	స్వ	ర్గం		లు[24]	కి	తి	చ

అరుణ

తెలుగు చిత్రసీమ పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా ఉంది. రకరకాల సమస్యలు, పలు వివాదాలు, సమన్వయ లోపంతో సతమతమౌతోంది. విడుదలైన సినిమాలు కొన్నైనా విజయం సాధిస్తే... ఇవన్నీ సద్దుమణిగిపోతాయని, ఓ సరికొత్త వాతావరణం చిత్రసీమలో నెలకొంటుందని సినిమా పెద్దలు భావిస్తున్నారు. దాంతో వారందరి చూపు త్వరలో విడుదల కానున్న 'కల్కి' మీదనే ఉంది.

'కల్కి' ఆగమనానికై ఎదురుచూపులు!

ఈ యేడాది మే మూడోవారం వరకూ అనువాద చిత్రాలతో కలిపి 130 సినిమాలు జనం ముందుకు వచ్చాయి. సంక్రాంతికి విడుదలైన రెండు, మూడు సినిమాలు తప్పితే... ఆ తర్వాత విజయం సాధించిన చిత్రాలు ఒకటి, రెండు మించి లేవు. అంటే... గడిచిన నాలుగు నెలల్లో 125 చిత్రాలు పరాజయం పాలయ్యాయి. ఈ నేపథ్యంలోనూ చిత్రంగా చిన్న సినిమాలు విడుదల అవుతూనే ఉన్నాయి. మే నెలలో ఇప్పటికే పదిహేను సినిమాలు విడుదల కాగా, చివరి రెండు వారాలలో పన్నెండు సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. అయితే... వీటిల్లో ఎన్ని ప్రేక్షకులను మెప్పిస్తాయి? కమర్షియల్‌గా ఏ మేరకు విజయం సాధిస్తాయనేది అనుమానమే. లో-బడ్జెట్ చిత్రాలు విడుదలైనా థియేటర్లకు ప్రేక్షకులను తీసుకొచ్చే సత్తా వాటికి లేవనే కారణంగా నైజాంలో పదిరోజుల పాటు థియేటర్లను మూసివేస్తామని ఆ మధ్య సింగిల్ థియేటర్ల యాజమాన్యం ప్రకటించింది. అయితే ఏకపక్షంగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సబబు కాదని, దానిని తాము సమర్థించమని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్, నిర్మాతల మండలి ప్రకటించాయి. అయినా వారి నిర్ణయాన్ని త్రోసిరాజని దాదాపు యాభై శాతం థియేటర్లను 17వ తేదీ నుండి తెలంగాణలో మూసివేశారు. వీరి గొడవ ఇలా ఉంటే దర్శకుల సంఘానిది మరో వివాదం.

మే 4 ప్రముఖ దర్శకులు దాసరి నారాయణరావు జయంతి. దాసరి బతికి ఉండగానే 'డైరెక్టర్స్ డే'ను నిర్వహించడం మొదలైంది. ఆయన మరణానంతరం కూడా చిత్రసీమ దానిని కొనసాగిస్తోంది. ఈ యేడాది దర్శకుల సంఘానికి దర్శకుడిగా ఎన్నికైన వీరశంకర్ 'థింక్ బిగ్' అన్నట్టుగా ఏకంగా ఎల్.బి. స్టేడియంలో 'డైరెక్టర్స్ డే'ను నిర్వహించాలని ప్లాన్ చేశారు. దర్శకుల సంఘం సభ్యుల సంక్షేమానికై నిధుల సేకరణకు ఈ కార్యక్రమం చేస్తుండటంతో తోటి దర్శకులు, నటీనటులు భారీగా విరాళాలు ఇచ్చారు. మే 13న ఎన్నికలు జరుగుతున్న కారణంగా పోలీస్ పర్మిషన్ రాలేదు. దాంతో మే 19న ఈ వేడుక నిర్వహించారు. అయితే దాసరి పేరుతో ఏర్పడిన 'డైరెక్టర్స్ డే' కార్యక్రమంలో ఆయన చిత్రపటాన్ని పెట్టి కనీసం పూలమాల కూడా వేయలేదంటూ కొందరు కినుక వహించారు. అగ్రదర్శకులు, అగ్రకథానాయకులు ఈ వేడుకకు రాకపోవడాన్ని కొందరు తప్పు పట్టారు. దర్శకులలోని ఐకమత్యం ఏ పాటిదో ఈ వేడుక ద్వారా తెలిసిందని కొందరు వ్యంగ్యాస్త్రాలు విసిరారు. జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడిగా ఎంపికైన అల్లు అర్జున్‌కు సన్మానం చేయడానికి పిలిచారు కాబట్టి ఆయన వచ్చారని, ఆయన కూడా రాకపోతే... ఈ వేడుక ఫ్లాప్ అయినట్టేనని కొందరు భాష్యం చెప్పారు. దర్శకుల సంఘం మాత్రం ముందు అనుకున్న విధంగా ఎల్.బి. స్టేడియంలో దీనిని నిర్వహించామని తనకు తాను సమాధానం చెప్పుకుంటోంది.

ఇదిలా ఉంటే... ఇటు చిన్న చిత్రాల దర్శక నిర్మాతల కష్టాలకు అంతు లేకుండా ఉంది. జాతీయవాద నాయకుడు 'జితేందర్ రెడ్డి' సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకుండా నిరాకరించారనే వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను నెల రోజుల క్రితమే విడుదల చేయాలని ప్లాన్ చేసినా... సెన్సార్ వారి నిర్లక్ష్యం కారణంగా విడుదలను వాయిదా వేసుకునే పరిస్థితి దర్శక నిర్మాతలకు వచ్చిందని అంటున్నారు. అలానే పాయల్ రాజ్ పుత్ నటించిన 'రక్షణ' సినిమా సైతం ఆమె మోకాలడ్డటంతో విడుదల కాకుండా ఆగిపోయింది. నాలుగేళ్ల క్రితం '5 డబ్ల్యూస్' పేరుతో రూపుదిద్దుకున్న ఈ సినిమాను ఇప్పుడు 'రక్షణ' పేరుతో దర్శక నిర్మాతలు విడుదల చేయాలనుకున్నారు. తనకు ఇవ్వాల్సిన బాలెన్స్ రెమ్యూనరేషన్ చెల్లించే వరకూ ప్రమోషన్స్‌లో పాల్గొనని పాయల్ రాజ్ పుత్ మొండికేసిందని తెలుస్తోంది. ఆమె విషయమై నిర్మాతల మండలికి, ఫిల్మ్ ఛాంబర్ కు సదరు నిర్మాత ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు పాయల్ దిగి వచ్చిందని అంటున్నారు. ఇలా రకరకాల సమస్యలతో ఉన్న చిత్రసీమకు ఓ వెలుగు కిరణంగా 'కల్కి' కనిపిస్తోంది.

వైజయంతి మూవీస్ బ్యానర్‌లో సీనియర్ నిర్మాత అశ్వినిదత్ నిర్మించిన 'కల్కి' సంక్రాంతికి విడుదల కావాల్సింది. రకరకాల కారణాలతో వాయిదా పడింది. చివరకు ఎన్నికలు సైతం 'కల్కి' విడుదలను ప్రభావితం చేయడంతో జూన్ 27కు వాయిదా వేశారు. భారీ అంచనాలు ఉన్న 'కల్కి' ఘన విజయం సాధిస్తే... ఈ సమస్యలన్నీ టీకప్పులో తుఫాన్ మాదిరి మారిపోతాయని, తెలుగు చిత్రసీమలో సరికొత్త ఉత్సాహం నెలకొంటుందని, ఆ రకంగా ఈ యేడాది తొలి సగభాగం ఓ విజయవంతమైన చిత్రంతో ముగిసినట్టు అవుతుం దని అంటున్నారు. 'కల్కి' సినిమాలో ప్రభాస్ సరసన దీపికా పదుకునే నాయికగా నటించింది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటాని తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. 'ఎవడే సుబ్ర హ్మణ్యం, మహానటి' చిత్రాలతో బెస్ట్ మేకర్‌గా పేరు తెచ్చుకున్న నాగ అశ్విన్ 'కల్కి'ని తప్పని సరిగా విజయపథంలో నడిపిస్తారనే ఆశతో సినీజనం ఉన్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-



వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.360/-



వెల : ₹.90/-



వెల : ₹.200/-



వెల : ₹.100/-



వెల : ₹.150/-



వెల : ₹.999/-



వెల : ₹.395/-



వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.599/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 29

పోలింగ్ తేది: 27 మే 2024, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు

పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకనవుతా!

వరంగల్ -ఖమ్మం-నల్గొండ పట్టభద్ర మహాశయుల్లారా...

హామీలిచ్చి ప్రజలను వెన్నుపోటు పొడవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే. ఈ రెండు పార్టీలకు ప్రజల ముఖ్యంగా నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, విద్యార్థుల సమస్యలు పట్టవు. ఎన్నికల వేళ ఓట్లు వేయించుకునేందుకు అది చేస్తాం, ఇది చేస్తాం అని హామీలివ్వడం తప్పిస్తే వారి అవసరాలను ఏనాడూ పట్టించుకోరు.

ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన నేను చిన్నతనంలోనే జాతీయవాదానికి ఆకర్షితుడినై, అఖిల భారత విద్యార్థి పరిషత్‌లో చేరి, విద్యార్థి ఉద్యమాలు, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నాను. భారతీయ జనతా పార్టీలో చేరి తెలంగాణ ఉద్యమంలోనూ ముందు వరసలో నిలిచాను. తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రభుత్వ వైఫల్యాలను, విధానాల లోపాలను ఎత్తి చూపుతూ ప్రజల గొంతుకగా ఉన్నాను.

2004-14 కాలంలో యూపీఏ పాలనలో వరస అవినీతి, అక్రమాలతో అప్రతిష్టపాలైన భారతదేశ ముఖచిత్రాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు సమూలంగా మార్చారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న సంకల్పంతో అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్ఫూర్తితో పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. పట్టభద్రులకు సంబంధించిన అనేక రకాల సమస్యలపై పూర్తి అవగాహన, వాటిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ఉన్న వ్యక్తిగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. శాసనమండలిలో మీ గళం వినిపిస్తాను, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకనౌవుతాను. మే 27న జరగనున్న వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మీ మొదటి ప్రాధాన్యత ఓటును సీరియల్ నెం.1లో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పేరు పక్కన '1' అంకె రాసి నన్ను ఆశీర్వదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

మీ,

గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి
B.Sc, MA (Phil), LL,B, Advocate
బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి
వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి **గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి** గారికి బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ 1లో

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి